ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100, పేజీలు : 10+6 వెల : 6.50

లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్ 13

మణిపూర్‌లో మెరుగుపడుతున్న పరిస్థితి



## కర్ణాటకలో స్వల్ప ఘటనలు మినహా
# పోలింగ్ ప్రశాంతం
### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి
### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్, ఆమ్ ఆద్మీ పార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గు చూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్‌నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు ≫2

# కాంగ్రెస్‌కే కన్నడిగుల పట్టం?

**ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు**

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్‌ముగిసన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి రెండో స్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ≫2

# ఇక 'ప్లాంట్ డాక్టర్' విధానం



### ● వ్యవసాయసాగు విధానాలు, పంట ఎంపిక,ఉత్పత్తుల సాధనలో ప్లాంట్ డాక్టర్‌ల సహకారం ● రైతులకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది ● పశువులకు అందుబాటులో ఆర్గానిక్ ఫీడ్ ● రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోనులు: సిఎం జగన్

**విజయవాడ, మే10, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను సిద్ధం చేసింది.రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో సేంద్రీయ విధానాల్లో పెట్టుబడి తక్కువతో వ్యవసాయం సాగును ప్రోత్సహిస్తుంది. నూతన పంటల సాగు, చీడపీడల నియంత్రణం, ఇతరంశాలపై మొక్కల వైద్యవిధానం సహకరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచన విధానాలకు అనుగుణంగా రైతులు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.ఈ కార్యక్రమం అమలుగురించి వ్యవసాయ ఉన్నతాధికారులతో సిఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్ గురించి ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు. వ్యవసాయ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి సిఎం జగన్ ప్లాంట్ డాక్టర్‌లు విధివిధానాల్లో భాగంగా రైతులకు పంటలసాగు,భూసారం,తెగుళ్ల నియంత్రణ అంశంపై తగిన సలహాలు,సూచనలు ఇస్తారు.ప్లాంట్ డాక్టర్లు తీసుకునే నిర్ణయాలు, జాగ్రత్తల వలన భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులు వాడాలనే అంశంతో పాటు, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.

దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు.దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు. భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రెండేళ్ల జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలు క్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహారిస్తే కఠిన చర్యలు ఉంటాయి.ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే, వారిని తొలగించడమే కాదు. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి. రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్దత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతులసంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్ధతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.పశువులకు ఆర్గానిక్ ఫీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్‌పై మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి.అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టి పెట్టండిజిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహంగా చెబుతున్నామన్నారు. అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు. పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మాదిరిగా మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్ని ≫2

# రాష్ట్రంలో వడగాడ్పులు
### మయన్మార్‌కు వాయుగుండం

**అమరావతి, మే 10, ప్రభాతవార్త :** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం దిశ మార్చుకోవడంతో పాటు రాష్ట్రంలో ప్రస్తుతం వీస్తున్న తేమ గాలులను తనవైపు పయనించేలా చేయడంతో రాష్ట్రంలో తీవ్రస్థాయిలో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం గంటకు 5 కిలోమీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా పయనిస్తోందని తెలిపింది. పోర్టుబ్లెయిర్‌కు నైరుతీ దిశగా 540 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతం అయినట్లు వాతావరణశాఖ వివరించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతల తీవ్రత గణనీయంగా పెరుగుతుంది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రవాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ తెలిపింది. క్రమంగా ఇది బంగ్లాదేశ్ - మయన్మార్ వైపు ప్రయాణిస్తూ మరింత బలపడి తుపానుగా మారనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నానికి కాక్స్ బజార్ వద్ద తుపాను తీరాన్ని దాటు తుందని తెలిపింది. తీరాన్ని ≫2



# కొత్తగా 17 మెడికల్ కాలేజీలు
### ఈ విద్యాసంవత్సరం నుంచి ఐదు వైద్య కళాశాలల్లో అడ్మిషన్లు: మంత్రి విడదల రజని

**విజయవాడ, మే10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు కానున్నాయని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు.ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కచ్చితంగా ఒక మెడికల్ కాలేజీ ఉండే విధంగా సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం కళాశాలలకు పర్మిషన్లు వచ్చాయని తెలిపారు. దీంతో 750 ఎంబిబిఎస్ సీట్లకు అడ్మిషన్లు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అన్ని వైద్య కళాశాలలకు, ప్రభుత్వాస్పత్రులు సూపరింటెండెంట్లుకు, ప్రిన్సిపాల్‌కు విజయవాడలో బుధవారం అడ్మినిస్ట్రేటివ్ ట్రైనింగ్ ప్రోగామ్ ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అతిధిగా పాల్గొన్న వైద్యశాఖామంత్రి విడదల రజిని మాట్లాడుతూ వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందని తెలిపారు. వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.

కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు.రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజలకు చాలా ఉపయోకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్య, ఆరోగ్యరంగం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు.వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు,వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం లోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ, 104,108 వాహనాలు తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత్వం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు.అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు.తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు. దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు.

గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు.తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేల కోట్లుకుపైగా ఖర్చుచేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు,108 వాహనాలనిర్వహణకు రూ.187కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు, ఇహెచ్ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందన్నారు. ఎపిలో 2,061 ఆస్పత్రుల్లో, తెలంగాణలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు.గతంలో ఎన్నడు జరుగనంతగా వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు.వైద్యానికి కావాల్సిన బడ్జెట్ పెంచామన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచ్చినా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కృష్ణా నదీ యాజమాన్యబోర్డు సమావేశానికి హాజరైన ఎపి, తెలంగాణ అధికారులు

# ఇక కేంద్రం వంతు!
### ఎపి, తెలంగాణ నీటివాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్‌ఎంబి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్స్,వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. చైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇఎన్సీ మురళీధర్, ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్‌కుమార్, ఈఎన్సీ నారాయణ రెడ్డి ఇతర సభ్యులు,ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్, ఉద్యోగులు, సిబ్బందికి భత్యాలు,ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు.

తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3నెలలలోపు పూర్తి చేసి, వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం ≫2

## సిజిఎఫ్ నిధుల వినియోగం
# ఉత్తర్వులపై హైకోర్టు స్టే

**విజయవాడ,మే10,ప్రభాతవార్త ప్రతినిధి:** కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) సొమ్మును దేవాదాయశాఖ కార్యక్రమాల నిర్మాణాలకు వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ఏపీ హైకోర్టు బుధవారం స్టేఇచ్చింది. సిజిఎఫ్ సొమ్ముతో దేవాదాయశాఖ కార్యాలయాలు ఎలా నిర్మిస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. సిజిఎఫ్ నిధులతో ప్రభుత్వాన్ని నడపలేరని స్పష్టం చేసింది. ఇప్పుడు నిర్మాణాలకు అనుమతిస్తే రేపటి రోజు ఆఫీసుల్లో స్టేషనరీ, వెహికిల్స్, పెట్రోల్‌కి కుడా ఈ సొమ్ము ఉపయోగిస్తారని వ్యాఖ్యానించింది. సిజిఎఫ్ నిధులను కార్యాలయాల నిర్మాణాలకు విడుదల చేయడంపై జర్నలిస్టు మంత్రిప్రగడ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం పిటిషన్ విచారించింది.

నిబంధనల ప్రకారమే నిధులు వాడాలని, ఆ సొమ్మును దూపదీప నైవేద్యాలకే ఉపయోగించాలని పిటిషనర్ తరపున న్యాయవాది సోమయాజి వాదనలను విన్పించారు.ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం, దేవాదాయశాఖ కార్యాలయాల నిర్మాణానికి సిజిఎఫ్ నిధుల వినియోగంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిధుల వినియోగంపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధిస్తూ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది.



అకాలవర్షాలకు పాడైన పంటను పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్

# పాలకుల నిర్లక్ష్యానికి రైతు బలి
### ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి
### అన్నదాతకు అండగా 'జనసేన': పవన్

**అంబాజీపేట.(పి.గన్నవరం),మే 10, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలకు, పాలకుల నిర్లక్ష్యానికి బలయ్యేది 'రైతే'నని, అన్నదాతకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చేందుకు జనసేనాని పవన్‌కల్యాణ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు.దీనిలో బాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం రాజులపాలెంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వరి, వాణిజ్య పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక నిర్ణయా లకు అన్నదాతలు నిట్టనిలువునా ≫2

# దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!
### భద్రత అంశాలను ఉల్లంఘించిన సిబ్బందిపై వేటుకు రంగం సిద్ధం
### ఆనందనిలయం వీడియో చిత్రీకరణ ఘటన దుమారం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల ఆనంద నిలయం పూర్తిగా వీడియో చిత్రీకరించిన ఘటనపై తిరుమల తిరుపతి దేవస్థానం నిఘాభద్రత విభాగం దర్యాప్తు నిగ్గుతేల్చుతారా?అనే సంశయం సంచలనంగా మారింది. ఘటన జరిగి మూడురోజులు కావస్తున్నా దీనిపై బుధవారం రాత్రి వరకు కూడా ఆ భక్తులు ఎవరనేది ఓ కొలిక్కితీసుకు రాలేకపోతున్నారు. అన్ని కోణాల్లో ఆలయంలోపల సిసి కెమెరాల పుటేజీలనుపరిశీలించినా సెల్‌ఫోన్‌తో వీడియో తీసిన భక్తులు ఎవరనేది మాత్రం ఆధారాలు సేకరించలేకపోతున్నారనేది విశ్వసనీయ సమాచారం. వీడియోచిత్రీకరించిన సమయంలో వైకుంఠద్వారం దాటిన తరువాత ఆనందనిలయం వెనుకవైపు, పాత పరకామణి, విమానవేంకటేశ్వరస్వామి వరకు భక్తుల సంచారం మాత్రం కనిపిస్తుంది.

అయితే ఈ భక్తులు ఎవరు, ఏప్రాంతం వారనేది కూడా తెలుసుకోలేక పోతూన్నారు. ఈ ఆధారాల కంటేమించి ఆలయ భద్రత అంశాలను ఉల్లంఘించేలా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-2,1లో నిశిత తనిఖీ కేంద్రాల వద్ద ఆదివారం రాత్రి వరకు విధులు నిర్వహించిన ఎస్‌పిఎఫ్,టిటిడి సెక్యూరిటీ, విజిలెన్స్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారనేది ఇప్పుడు టిటిడి ≫2

# బెజవాడలో బిటెక్ విద్యార్థి దారుణ హత్య

**విజయవాడ క్రైం,మే 10,ప్రభాతవార్త:** బెజవాడలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్న జీవన్ అనే విద్యార్థి మృతదేహం పెదపులిపాక ఇరుకు డొంక రోడ్డులో పూర్తిగా కాలిపోయిన స్థితిలో కనిపించడం స్థానికంగా సంచలనంకల్గించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి విచ్చేసారు. క్లూస్ టీం కూడ సంఘటనా స్థలానికి విచ్చేసింది. జీవన్ విజయవాడలోని సున్నపుబట్టీల వద్ద నివసిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జీవన్‌కు ప్రేమ వ్యవహారమేదైనా ఉందా అనే దిశలో కూడ పోలీసులు కూపీలాగుతున్నట్లు సమాచారం. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతుడు జీవన్ (ఫైల్)

11-05Pg2exHMNWJQE:Layout 1 5/11/23 12:54 AM Page 1





బుధవారం కర్ణాటక ఎన్నికల్లో ఓటువేసినట్టు చూపుతున్న సుధా నారాయణమూర్తి దంపతులు

# పోలింగ్ ప్రశాంతం

≫దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లు ఉండటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. వివరాలు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67,28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు. పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184మంది మహిళలు ఉన్నారు. మరొకరు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువఓటర్లు ఉండటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, దేవ జనదానంద గౌడ, కాంగ్రెస్ వైపు నుంచి మాజీ సిఎం సిద్దరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్ధరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంపుతుండగా వీడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చింది. చిక్కాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటువేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్చివేసారు. ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇవ్వడం వివాదాస్పదమైందని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది. కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలోనే 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు.

**ఎన్నికల అధికారులపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మసాబినాల గ్రామంలో ఎన్నికల విధులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లనుధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్‌యూనిట్లను ధ్వంసంచేసారని, మరోమూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలోనిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు.

# ఇక 'ప్లాంట్ డాక్టర్' విధానం

≫సమయాల్లోను అందుబాటులో ఉంటుందని ప్లాంట్ డాక్టర్స్ అంటే వ్యవసాయ శాఖాధికారులు రైతులకు పంటల ఉత్పత్తిలో మంచి ఫలితాల సాధనకు సహాయకారులకు అండగా నిలుస్తారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు.భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు.దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకువచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు. రైతులకు పంట సాగు ప్రణాళిక, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు.రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించిన రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సీఎం వైఎస్ జగన్ అన్నారు. "సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువులు, పురుగుమందులు స్థానే ప్రత్యామ్నాయంగా సేంద్రియ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురావాలి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిల్లో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల పాత్రను పూర్తిగా తీసివేయాలన్నారు.రైతునుగోళ్ళు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సివుందన్నారు. రైతు భరోసా కేంద్రాలన్నింటికీ డ్రోన్లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.దశల వారిగా రైతు భరోసా కేంద్రాలన్నింటి పరిధిలో కిసాన్ డ్రోనులు వస్తాయని తెలిపారు.



బుధవారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

# ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం జగన్ మంచి కబురు తెలిపారు.సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్టుగానే జిల్లా హెడ్ క్వార్టర్లలో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దెఅలవెన్సు(హెచ్ఆర్ఏ)ను పెంచారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేశారు.కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్ల పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి, భీమవరం, నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కూడా పెంచిన హెచ్ఆర్ఏవర్తింపచేయనున్నారు.పెంచిన హెచ్ఆర్ఏ జీతంపై 16శాతం ఉంటుంది.ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్ఆర్ఏ ఇస్తున్నారు.గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు.అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లసాధనకి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది.ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్తే వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుండే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి.తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించింది.

# దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!

≫అధికారులు కలవరపడుతోంది. నిశిత తనిఖీలు చేయకపోవడం వల్లే ఏకంగా భక్తుడు సెల్‌ఫోన్‌ను (పెన్‌కెమెరా అంటున్న విజిలెన్స్ వర్గాలు)తీసుకుని వైకుంఠమ్-1లో చెక్‌పాయింట్ కూడా దాటుకుని ఆలయ మహద్వారం కూడా దాటిన ఏకంగా బంగారువాకిలి నుంచి విమానవేంకటేశ్వరుని వరకు వీడియోచిత్రీకరించిన సిసికెమెరాల పనితీరుపై కమాండ్ కంట్రోల్ కేంద్రం (24 గంటలూ అనుక్షణం అప్రమత్తంగా డేగకళ్లతో ఉండాల్సి)సిబ్బంది గమనించలేని పరిస్థితి అంటే ఉదాసీనత ఏ పాటిదో కొట్టొచ్చినట్లు తెలుస్తోంది. అంతేగాక ఈ ఘటనపై తిరుమలలో ఆలయ భద్రతపై నిఘాభద్రత విభాగం (ఎస్‌పిఎఫ్,విజిలెన్స్,టిటిడి సెక్యూరిటీ)వైఫల్యం,నిర్లక్ష్యం కారణమని తేటతెల్లమవుతోంది. లక్షలాది భక్తులు వస్తున్న ఆలయంలోనికి నిశితంగా తనిఖీలు చేయడంలో భద్రత విభాగం సిబ్బంది నిర్లక్ష్యమేనది భక్తులు ,టిటిడి వర్గాలు వ్యక్తం చేస్తున్న ఆందోళన. ఈ నేపధ్యంలో ఆలయం లోపల పూర్తిగాపట్టు కలిగివుండే ఎస్‌పిఎఫ్ సిబ్బంది బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. ఆ రోజు ఆ సమయంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో విమానాశ్రయం తరహాలో తనిఖీ చేసే చెక్‌పాయింట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందిపై వేటు పడే అవకాశం ఉంది. అంతేగాక ఇది నిజంగా వీడియో చిత్రీకరించిన భక్తుడు కరడుగట్టిన నేరస్తుడు, నేరప్రవృత్తితో సంబంధం ఉన్న వ్యక్తులే అయితే పరిణామాలు ఏంటనే ఆందోళన కూడా భక్తుల్లో వ్యక్తమవుతోంది.

**దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!?:**

సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరుడు కొలువైన తిరుమల ఆలయం ప్రాంగణం, పరిసరాల్లో లోపల ఆనందనిలయం తదితర ప్రాంతాల చిత్రీకరణ టిటిడి ఆధీనంలో ఉండే ప్రజాసంబంధాలవిభాగంకు కూడా అనుమతిలేదు. ఆలయ భద్రత దృష్ట్యా తిరుమల ఆలయంలోపలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలుగానీ, ఆయుధాలు గానీ తీసుకెళ్లే అవకాశం లేదు. దేశంలోని ప్రముఖులు రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు వెంకన్న దర్శనానికి వచ్చిన సమయంలో కూడా భద్రత సిబ్బందిని ఆయుధాలతో ఆలయంలోపలకు అనుమతించడం లేదు. పైగా వ్యక్తిగత ఫోటోగ్రాఫర్లను మహద్వారం దాటి అనుమతించరు. అలాంటిది ఆలయంలోపలకు ప్రవేశించే మహద్వారం, వెండివాకిలి, బంగారువాకిలి దాటుకుని ఏకంగా భక్తుడి ముసుగులో వీడియోచిత్రీకరించిన ఘటన మాత్రం సర్వత్రా ఆందోళన, అనుమానాలను రేకెత్తిస్తోంది. ఇంతటి వాస్తవరూపం కనిపిస్తేనే పరిస్థితిలో టిటిడి నిఘాభద్రత వ్యవస్థ ఉండటం విచారకరం. మరీ మూడురోజులు కావస్తున్నా ఈ వైఫల్యానికి కారకులైన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనే అనుమానాలు భక్తుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఏకంగా నిఘాభద్రత అధికారులు సాధారణ విషయంలా దర్యాప్తుచేసి కట్టుకథలు చెప్పేస్తారా?లేక వీడియో చిత్రీకరణ వెనుక అసలైన వాస్తవాలు వెలుగుచూసేలా నిగ్గుతేల్చుతారా అనేది మాత్రం లక్షలాదిమంది భక్తుల్లో ఆసక్తికరంగా మారింది.

# వడగాడ్పులు

≫దాటే సమయంలో తుపాను గాలుల వేగం గంటకు 130 కిలోమీటర్ల మేర ఉండే అవకాశం ఉందని వివరించింది. ఇప్పటి వరకు ఉన్న సమాచారాన్ని బట్టి తుపాను ప్రభావం ప్రధాని పడే అవకాశం లేదని స్పష్టం చేసింది. అయితే కోస్తాంధ్ర, రాయలసీమలపై ఉన్న తేమ గాలులు తీవ్ర వాయుగుండం వైపు పయనించడంతో వాయవ్య భారత్ నుండి ఉష్ణగాలులు ఈ ప్రాంతాలపై వీచే అవకాశం ఉందని తెలిపింది. ఫలితంగా రాగల 4, 5 రోజుల్లో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి పెరుగుతాయని వివరించింది. ఈనెల 12 నుండి 16వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41-46 డిగ్రీల మధ్య నమోదు అయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ప్రజలు వడగాలుల నుంచి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో తిరగరాదని, అత్యవసరం అయితే తప్పనిసరిగా వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7205 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

# కాంగ్రెస్‌కే కన్నడిగుల పట్టం?

≫ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్టార్ట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్ నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

# ఇక కేంద్రం వంతు!

≫తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్‌ఎల్‌బిసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగంవాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటి కప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్‌ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు. బోర్డు తరఫున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి రైతు బలి

≫మునిగిపోయారన్నారు. ఉమ్మడి తూర్పు జిల్లాలో 4.36 లక్షల ఎకరాలలో వరి పంట నష్టపోయిందని,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ధాన్యంను కొనుగోలు చేసి భారీ నష్టం జరిగి ఉండేదికాదన్నారు.ప్రతిపక్ష పార్టీలు క్షేత్రస్థాయిలోకి వస్తేనేగాని పాలకపక్షానికి రైతులు గుర్తుకు రాకపోవడం దారుణమన్నారు.ధాన్యంను నింపేందుకు గోను సంచులు లేవని,తేమశాతం సరిగా లేదని పలు ఆంక్షలు పెట్టి ధాన్యంను కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను కళ్ళాల్లోనే ఉంచేయడంతో వర్షానికి తడిసి ముద్దయ్యి, రంగుమారి, మొలకెత్తిందన్నారు. ప్రతిపక్ష నాయకులు పర్యటన విషయాన్ని తెలుసుకున్న అధికార యంత్రాంగం హుటాహుటిన ఆంక్షలు పక్కన పెట్టి అర్ధరాత్రి వరకూ ధాన్యంను కొనుగోలు చేయడం సిగ్గుచేటన్నారు.అప్పుడులేని ఆంక్షలు ఇప్పుడు ఎలా సడలించారని పవన్‌కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇదే విధానాన్ని గత వారం అమలు చేస్తే ఎంతోమంది రైతులు ఆర్థికంగాను,మానసికంగాను నష్టపోయేవారుకాదన్నారు.ప్రభుత్వం ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో అకాల వర్షాలకు పంట నష్టం జరిగిందన్నారు.ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అన్నదాతకు అండగా జనసేన పార్టీ ముందుంటుందని పవన్‌కల్యాణ్ తెలిపారు. అంతకుముందు జనసైనికులు, వీర మహిళలు పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక

షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15

వర్జ్యం రా.07-58 ల 09-27

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన లున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాజీవ్‌నగర్ పట్టాల కుంభకోణంలో అల్లూరయ్య అరెస్టు

## భారీ ఎత్తున కుంభకోణం: సమగ్ర విచారణతోనే వాస్తవాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మల్లికార్జున

తమ ప్రాథమిక విచారణలో వెల్లడైన అంశాలను సిఐ మల్లికార్జున వివరించారు. శ్రీకాళహస్తిలో జరుగుతున్న రాజీవ్‌నగరలోని నిరుపేదల పట్టాలు, భూముల క్రయ విక్రయాలకు సంబంధించి పలువురు స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డికి పలుమార్లు ఫిర్యాదులు చేసారని వివరించారు. ఆయన ఇక్కడ నిరుపేదలకు సంబంధించి జరుగుతున్న అన్యాయాన్ని గురించి అధికారులకు సూచించి విచారణ జరపమన్నారని వివరించారు. ఈ నేపథ్యంలో అక్కడ పని చేస్తున్న విఆర్ఓ బాలమురళీకృష్ణ రాజీవ్‌నగర్ భూముల విక్రయాలకు సంబంధించి ప్రధానసూత్రధారి శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ అల్లూరయ్య అని తహశీల్దార్ రూప్‌చంద్‌కు నివేదికలివ్వటంతో ఆయన వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారని తమ సహాయంకోరారని వివరించారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ రూప్‌చంద్, తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి మున్సిపాలిటి కమిషనర్ బి.బాలాజి నాయక్, తాను ఇక్కడ విచారణ జరిపామన్నారు. అల్లూరయ్య వద్ద మొదటి రోజు 320 పట్టాలు స్వాధీనం చేసుకున్నామని ఆ తరువాత మరో ఇంటిలో మరో 1300 పట్టాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. తాము స్వాధీనం చేసుకున్న ఇంటి పట్టాలు అన్ని ఒరిజినలే అని సిఐ వివరించారు. దీంతో అల్లూరయ్యపై ఛీటింగ్‌కేసును నమోదు చేసి మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు రిమాండ్‌కు పంపుతున్నట్లు వివరించారు.

పి.మహేష్‌బాబులు బుధవారం తెలిపారు. టూ టౌన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కుంభకోణంలో పట్టణానికి చెందిన మరో పది నుంచి 12 మంది ఉన్నారని వారందరిని అదుపులో తీసుకొని విచారిస్తే తప్ప పూర్తి సమాచారం ఎన్ని పట్టాలు అమ్ముకున్నారు? అనేది బహిర్గతం అవుతుందని సిఐ మల్లికార్జున్ వివరించారు. రాజీవ్ నగర్‌లో భారీ ఎత్తున కుంభకోణం జరిగిందనేది వాస్తవమన్నారు. తమ విచారణ నివేదికలను ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతోనే వాస్తవాలు వెలుగుచూడగలవన్నారు.

**అక్రమాలు జరిగిందిలా**

శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో సాగుతున్న అక్రమ వ్యాపారాలకు సంబంధించి ఎలా జరిగాయన్నది

**అల్లూరయ్యవద్ద పట్టాలు ఎలా వచ్చాయంటే**

అల్లూరయ్య వద్ద ఒరిజినల్ పట్టాలు ఎలా వచ్చాయనే ప్రశ్నకు సిఐ సమాధానం చెబుతూ గతంలో అల్లూరయ్య హౌసింగ్‌శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేసేవాడని అయితే అక్కడ అధికారికి ఎంతో నమ్మిన బంటుగా ఉండేవాడని వివరించారు. హౌసింగ్ కార్యాలయం పలుమార్లు మార్చారన్నారు. ఈ మార్పు సందర్భంగా లబ్దిదారులు హౌసింగ్ రుణాల కోసం అందించిన ఒరిజినల్ పట్టాలను తమ వద్ద భద్రపరచుకున్నారని వివరించారు ఇప్పటి వరకు తాము అల్లూరయ్యను విచారించగా ఓ వందలోపు పట్టాలను స్థలాలను విక్రయించినట్లు వివరించారన్నారు. అయితే గతంలో కొందరు రాజకీయ నాయకులు తమ పలుకుబడితో పట్టాల జారి సమయంలో తమ బంధువుల పేరుతో బినామి పేర్లతో వందల పట్టాలు తీసుకున్నట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. వాటిని కొందరు విచ్చల విడిగా విక్రయించుకుంటుండగా ఇటీవల మరి కొందరు అక్రమార్కులు తయారయ్యారన్నారు. పట్టణంలో సుమారు 10నుంచి 20 మంది వరకు 'రాజీవ్‌నగర్'లో తిష్టవేసి ఖాళీ జాగా కనబడితే చాలు క్రయ విక్రయాలు జరుపుతున్నారని సిఐ ఓప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తాము అల్లూరయ్యను విచారిస్తున్న సమయంలో పలువురి పేర్లు తమ దృష్టికి వచ్చాయన్నారు. అయితే విచారణ జరపాలంటే ఒక్క తమశాఖతో సాధ్యం కాదని రెవెన్యూ,హౌసింగ్,మున్సిపల్ అధికారులు కలసి టీంగా ఏర్పడాలన్నారు. ఇందుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకుంటామని సిఐ మల్లికార్జున్ వివరించారు.

**ఇంటింటికి సర్వే చేస్తే తప్ప వాస్తవాలు వెలుగు చూడవు:**

రాజీవ్‌నగర్‌లోని ఇంటి పట్టాలు,స్థలాలకు సంబందించి రాజీవ్‌నగర్‌లో జారిచేసిన పట్టాలు, ప్రస్తుతం లబ్దిదారులు, అక్కడ నివాసముంటున్న వారు. ఇతరుల వద్ద కొనుగోలు చేసిన వారిని గుర్తించుటకు ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి విచారిస్తేనే వాస్తవాలు బహిర్గతం అవుతుందని సిఐ వివరించారు. ఈ మేరకు అధికారులతో చర్చించనున్నట్లు సిఐ మల్లికార్జున్ వివరించారు. సమావేశంలో ఎస్ఐ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మతల్లికి భక్తునిగా తిరుపతి ఎమ్మెల్యే సారె

**తిరుపతి,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో కొలువైన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మొదలైన గంగజారత వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం భక్తుడిగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబం అమ్మవారికి సారెను తీసుకువచ్చి సమర్పించారు. భక్తునిగా భక్తిశ్రద్ధలతో తన కుటుంబ సభ్యులతో కలసి సారె తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. ఉదయం తిరుపతి పద్మావతిపురంలోని తన ఇంటివద్దనుంచి సాంప్రదాయంగా గంగమ్మకు పసుపు,కుంకుమ, పూలు,పళ్ళు, రవికె, పట్టుచీరల సారెను తలపై పెట్టుకుని భక్తితో తీసుకొచ్చి గంగమ్మతల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేతో బాటు నగరవాసులు, అధికార, అనధికారులు గంధం బొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధ వేషధారణలతో శోభాయాత్రగా సారెను సమర్పించారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఈ పూజా కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక కమిషనర్ హరిత, శ్రీకాళహస్తి 1టౌన్ సిఐ అంజూయాదవ్ తదితరులు భక్తితో అమ్మవారికి వేపాకులతో మొక్కులు తీర్చుకున్నారు.



## నేటి నుంచి లక్ష్మీనరసింహా స్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతిలోని కపిలతీర్థంలోఉన్న లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం నుంచి మొదలవుతున్నాయి. గురువారం నుండి నాలుగురోజులు పాటు 14వతేదీ వరకు జరగనున్న ఈ మహాసంప్రోక్షణకు గురువారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఆచార్య వరణం, పుణ్యాహవచనం, మృత్స ంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. 12వతేదీ శుక్రవారం ఉదయం పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన. వాస్తుహోమం, అకల్మషప్రాయశ్చిత్త హోమం, రక్షా బంధనం చేపడతారు. సాయంత్రం అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేష హోమం నిర్వహిస్తారు. చివరగా 14వతేదీ ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య మిథున లగ్నంలో లక్ష్మీనరసింహస్వామికి మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.

# అక్రమ సంబంధం ముగ్గురు ప్రాణాలను బలిగొంది

### సారవకోట మండలంలో సంచలనం

### జంట హత్యలకు పాల్పడ్డ వ్యక్తి ఆత్మహత్య

### వరుస ఘటనలతో కలకలం



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక

**శ్రీకాకుళం, మే 10 ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం ముగ్గురు ప్రాణాలను బలిగొంది. అనుమానం పెనుభూతమై జంట హత్యలకి, ఆత్మహత్యకి దారి తీసింది. తాను వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో తన సమీప బంధువు కూడా సన్నిహితంగా ఉండడాన్ని అతడు జీర్ణించుకోలేకపోయాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంధువైన వ్యక్తి ప్రవర్తనలో మార్పురాకపోవడంతో అనుమానం పెంచుకున్న అతడు పథకం ప్రకారం ఆ మహిళతో పాటు బంధువును నరికేశాడు. పోలీసులు అతడి కోసం వెతుకుతున్న సమాచారం తెలుసుకుని కత్తితో పీక నరుక్కుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. సారవకోట మండలం కోదడ్డపనస గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటనలు సంచలనం రేకెత్తించాయి. పోలీసుల కథనం మేరకు కోదడ్డపనస గ్రామానికి చెందిన వెలమల ఎర్రమ్మ (40) అనే మహిళకు అదే గ్రామానికి చెందిన భాస్కరరావుతో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. కాగా వరుసకు మరిది అయ్యే ముద్దాడ రామారావు (30) అనే అవివాహిత యువకుడు ఎర్రమ్మతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు.

**మరొకరితో చనువుగా ఉంటుందని..**

ఇదిలా ఉండగా ఎర్రమ్మ అదే గ్రామానికి చెందిన ముద్దాడ సంతోష్ (26)తో కొంత కాలంగా చనువుగా ఉంటుంది. ఎర్రమ్మ తనతో పాటు సంతోష్‌తో కూడా అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో రగిలిపోతున్న ముద్దాడ రామారావు వారిద్దరిపైనా కక్ష పెంచుకున్నాడు. మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలో ఉన్న వంశధార ఎడమ కాలువలో స్నానం చేస్తున్న సంతోష్‌ను కత్తితో పొడిచి హత్య చేశాడు. అనంతరం అదే కత్తి తీసుకుని సమీపంలోని పొలంలో పనిచేస్తున్న ఎర్రమ్మపైనా దాడి చేశాడు. కత్తిపోట్లుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ జంట హత్యల అనంతరం రామారావు అందరూ చూస్తుండగానే అక్కడ నుంచి వెళ్లిపోయాడు. జంట హత్యలకి పాల్పడ్డ రామారావు కోసం పోలీసులు గాలిస్తున్న తరుణంలో ఆయన గ్రామ శివార్లలోని తోటల్లో రక్తపు ముడుగులో పడి మృతి చెందడాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. మెడపై గాయాలు ఉండడం, ఆ పక్కనే పదునైన కత్తి ఉండడంతో రామారావు ఆత్మహత్యకి పాల్పడినట్లుగా భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో సంచలనం రేకెత్తించిన జంట హత్యలు, ఆత్మహత్య ఘటన సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రాధిక ఆ ప్రాంతాన్ని సందర్శించారు. హత్యలకి దారి తీసిన పరిస్థితులు, నిందితుడు ఆత్మహత్య చేసుకున్న వైనాలపై ఆరా తీశారు. అన్నికోణాల్లోకూడా విచారణ చేపట్టి కేసుదర్యాప్తులో ముందుకు పోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రశాంతవాతావరణం నెలకొనేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీరాధిక సూచించారు. జిల్లా ఎస్పీ రాధిక సంఘటనా స్థలం సందర్శన సమయంలో డిఎస్పీ నాగేశ్వరరెడ్డి,సిఐ రాము, ఎస్సై అప్పారావులు ఉన్నారు.

# దేవుని ముందు అందరూ సమానమే

### తిరుమలలో తెలంగాణ గవర్నర్ తమిళిసై

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చి, దేవుని ముందు అందరూ సమానమేనంటూ టిటిడి తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆహ్వానం లేకపోవడంతోనే అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సచివాలయం ప్రారంభోత్స వాలకు హాజరుకాలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆహ్వానించామని వారు చెప్పడంతోనే తాను ఆహ్వానం అందలేదని చెప్పాల్సి వచ్చిందన్నారు. ఆహ్వానం పంపలేదని తాను ఎవరినీ అడగలేదని గవర్నర్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా బాగుండాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఆమె చెప్పారు. స్వామివారి బ్రేక్ సమయంలో మార్పు తీసుకురావడం చాలా మంచి నిర్ణయమన్నారు.

టిటిడి సామాన్యభక్తుల పట్ల తీసుకువచ్చిన సంస్కరణలు అభినందించారు. తెలంగాణా గవర్నర్ తమిళిసై బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికివచ్చారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముంబైలో జూన్‌నెలాఖరుకు శ్రీవారి ఆలయ శంకుస్థాపన

### తిరుమల ఎస్వీహైస్కూల్ మెరుగైన ఫలితాలు

### రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్ర ముంబైనగరంలో నిర్మించాలని తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తనను కోరారని, ఇందుకు జూన్ నెలాఖరుకు ముంబైలో ఆలయ శంకుస్థాపన పనులు ప్రారంభిస్తామని రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా తెలిపారు. శంకుస్థాపన పనులు తరువాత వేగంగా ఆలయ నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. తిరుమలలో ఎస్వీ హైస్కూల్‌ను దత్తత తీసుకున్నామని, ఆ ఉన్నతపాఠశాలలో సౌకర్యాల కల్పన, అభివృద్ధి, విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన తదితరనిర్వహణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించామన్నారు. త్వరలోనే మరిన్ని విద్యాసంస్థల నిర్వహణ బాధ్యతలు తీసుకుంటున్నామని సింఘానియా తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న సింఘానియా ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



## స్వామిచెంత న్యాయసేవలు

### టిటిడి న్యాయాధికారి జస్టీస్ వీర్రాజు

**తిరుమల,మే 10, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అవసరమైన న్యాయసేవలందించేందుకు తనకు భగవంతుడు ఇచ్చిన అవకాశమని టిటిడి న్యాయాధికారి జస్టీస్ వై.వీర్రాజు తెలిపారు. తిరుపతి న్యాయస్థానంలో న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టీస్ వీర్రాజు టిటిడి న్యాయాధికారిగా నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకున్నారు. రంగనాయకుల మండపంలో న్యాయా ధికారిగా బాధ్యతలు చేపట్టారు.

# సత్యమే.. గెలిచింది

### రాజకీయ భవితవ్యాన్ని త్వరలో ప్రకటిస్తా

### మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ



**కాకినాడ బ్యూరో, మే 10, ప్రభాతవార్త:** కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కాకినాడ జిల్లా కిర్లంపూడి తన నివాసంలో బుధవారం లేఖ విడుదల చేశారు. దానిలో సత్యమే గెలిచిందని, త్వరలో తన రాజకీయ భవితవ్యాన్ని ప్రకటిస్తానన్నారు. తుని బహిరంగ సభ తర్వాత రోజు 2016వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన తన నివాసం చుట్టూ 6వేల మంది పోలీసులు చుట్టుముట్టారని, నన్ను అభిమానించే వ్యక్తులు మిమ్మల్ని తీహార్ జైలుకు తీసుకెళ్లేందుకు హెలికాప్టర్ రెడీగా పెట్టారు.. బెయిల్ తెచ్చుకోండి లేని పక్షంలో అండర్ గ్రౌండ్‌కి వెళ్ళమని సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. అదే చేసి ఉంటే కులంతో పాటు ఉద్యమం కూడా చులకనయ్యే ప్రమాదం ఉండేదని, అప్పటి డిజిపికి ఉత్తరం ద్వారా సభకు వచ్చిన వారిని బాధ పెట్టకండి, సమస్త కేసులు నామీద పెట్టుకోండి అని లేఖలో ప్రస్తావించానని ముద్రగడ తెలిపారు. ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు పాడుచేయమని తాను అనుచరులకు ఎప్పుడూ సలహాలు ఇవ్వలేదని, మాజాతి రిజర్వేషన్ జోకర్ కార్డులా అయినందుకు బాధపడుతున్నానన్నారు. నా రాజకీయ నిర్ణయం త్వరలో ప్రకటిస్తానన్నారు. ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం చాలా ఉందని.. మార్పు వస్తేనే రాజకీయాల్లో ఉన్న వారు తప్పకుండా మారి తీరుతారన్నారు.

## అచ్చెన్నాయుడు వియ్యంకుడు, అల్లుడికి హైకోర్టు బెయిల్

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** జగజ్జననీ చిట్‌ఫండ్ కేసులో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్న సిఐడి ఆరోపణలు ఎదుర్కొంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడి వియ్యంకుడు ఆదిరెడ్డి అప్పారావు,అల్లుడు శ్రీనివాస్ (వాసు)తకు ఏపీ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది.

జగజ్జనని చిట్‌ఫండ్‌పై వచ్చిన ఆర్థిక నేరాల ఆరోపణల నడుమ ఏపీ సీఐడీ వారి కేసు నమోదు చేసింది. కోర్టు వారి రిమాండ్‌ను విధించింది. దాంతో సీఐడీ కేసులో బెయిల్‌ను కోరుతూ హైకోర్టు ఆశ్రయించారు.రెండు రోజుల కితం ఈ కేసులో హైకోర్టులో అప్పారావు, వాసుల తరపున న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు వాదలను విన్పించారు. జగజ్జననీ చిట్‌ఫండ్ నిర్వాహకులు సొమ్ము తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారని ఏ డిపాజిట్‌దారు ఫిర్యాదు చేయలేదన్నార.

,జగజ్జననీ చిట్‌ఫండ్స్‌పై డిపాజిటర్ల చట్టం కింద సీఐడీ నమోదు చేసిన కేసు చెల్లదన్నారు.దీనిపై అడ్వోకేట్ జనరల్ తన వాదనలో చందాదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులేట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది.దీనిపై నేడు ఆదిరెడ్డి అప్పారావు,వాసులకు బెయిల్ మంజూరు చేసింది.

# ప్రజా సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కారం

### సామాన్యుల సమస్యలు విన్నవించుకునేందుకు జగనన్నకు చెబుదాం ఓ చక్కని వేదిక

### 1902 ద్వారా మిషన్ మోడ్‌లో ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, సత్వర పరిష్కారం

### విలేకరుల సమావేశంలో కార్యక్రమ లక్ష్యాలను వివరించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అత్యున్నత స్థాయిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటివద్ద నుంచే ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలపై సమస్యలుంటే టోల్ ఫ్రీ నెం.1902కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సంబంధిత సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చని అన్నారు. సమస్యలు పరిష్కరించిన తర్వాత కాల్ సెంటర్ ప్రతినిధి స్వయంగా ఫోన్ చేసి సంబంధిత ఫిర్యాదుదారు నుంచి అభిప్రాయాన్ని కూడా సేకరించే బృహత్తరమైన కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అభివర్ణించారు. ఈవేదికను ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉద్దేశాలు, లక్ష్యాలను కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, జేసీ మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి వివరించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పందనకు ఇది మరింత మెరుగైన రూపమని, సేవల విస్తృతికి ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జరిగే స్పందన యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాంఅనేది స్పందన 2.0గా పరిగణించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుక వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను నియమించామని చెప్పారు. ఆడిట్ టీం, మానిటరింగ్ టీంలు ఉంటాయని ప్రత్యేక సేవలందిస్తాయని తెలిపారు. ఇక్కడ నమోదయ్యే ఫిర్యాదులను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా వినతుల పరిష్కారంలో నాణ్యతను సాధించడం, సకాలంలో వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పని చేస్తాయని వివరించారు. 1902కు ఫోన్ చేయటం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలకు, సంక్షేమ పథకాలు, ఇతర వ్యక్తి గత స్థాయిలో ఉండే ఎలాంటి సమస్యనైనా చెప్పుకోవచ్చని స్పష్టంచేశారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ప్రత్యేక వైఎస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్టు) ఐడీ వస్తుందని, దానిసహాయంతో ఎప్పటికప్పుడు మెసేజ్‌ల రూపంలో ఫిర్యాదు తాలూక అప్ డేట్స్ వస్తాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు :**

ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించేందుకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ వివిధ దశల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన కల్పించే తీసుకొనే చర్యల గురించి వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయి శిక్షణల అనంతరం, సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి దశలో ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించటంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు అందిస్తామని కలెక్టర నాగలక్ష్మి వివరించారు.

**పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందం :**

ఫిర్యాదుల అందిన తర్వాత వాటి పరిష్కార దశను కనుక్కునేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక ఆడిట్ టీంను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో జిల్లా పరిషత్ సీఈవో, ప్రత్యేక ఉప కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారి, ఒక డిప్యూటీ తహశీల్దార్, మెడికల్ అధికారి ఉంటారని వివరించారు. పర్యవేక్షణాధికారులుగా సిపిఒ, సాంకేతిక విభాగం నుంచి ఒక అధికారి వ్యవహరిస్తారని వెల్లడించారు.

ఈ విలేకరుల సమావేశంలో కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలు ఖరారు

### వచ్చేనెల 10 లోపు ప్రీమియం చెల్లింపునకు సమయం

**విజయవాడ,మే 10,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్,ప్రభుత్వ గ్రాంట్ క్రింద ఉన్న ప్రత్యేక కమిటీ 2023-24 సంవత్సరానికి గాను న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలను ఖరారు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. అడ్వకేట్ జనరల్,స్పెషల్ కమిటీ ఛైర్మన్,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ జ్యోతిప్రసాద్‌లు ఈ నెల 8న రాష్ట్రం లోని న్యాయవాదుల ప్రయోజనాల కోసం గ్రూప్ మెడిక్లెయిం,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల గురించి ఒక అవగాహన ఒప్పందన్ని కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాలసీ క్రింద న్యాయవాదితో పాటు ఆయన జీవిత భాగస్వామి,వారిపై ఆధారపడిన ఇద్దరు పిల్లలకు వర్తిస్తుందని, పర్సనల్ ప్రమాద పాలసీ మాత్రం న్యాయవాదులకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రీమియంలో దాదాపు 1/3వ వంతు సంబంధిత భీమా చేసిన న్యాయవాది చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ గ్రాంట్ ద్వారా,రాష్ట్ర బార్ కౌన్సిల్ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. రూ.2లక్షల పాలసీకి రూ.3వేలు, రూ.3లక్షల విలువ చేసే పాలసీకి రూ.4వేల700లను చెల్లించాలని, వీరికి ప్రమాద భీమా క్రింద రూ.10 లక్షల వరకు చెల్లిస్తారని తెలిపారు.ఆసక్తి గల న్యాయవాదులు నేటి నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు పార్ట్ ప్రీమియంను ఎస్‌బిఐ పేమెంట్ గేట్‌వే అయిన హెచ్‌టిటిపిఎస్;//డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఆన్‌లైన్‌ఎస్‌బిఐ.ఎస్‌బిఐ/ఎస్‌బిఐకలెక్ట్/ఐకలెక్టర్‌హో.వాచ్‌టిఎం?'సిఓఆర్‌పిఐడి=2657766 ద్వారా చెల్లించాలని తెలిపారు. ఇంతకు ముందు భీమా చేసిన వ్యక్తుల వివరాలను సమర్పించిన న్యాయవాదులు, మళ్లీ డేటాను సమర్పించాల్సిన అవసరం లేదని,అయితే వారు హెచ్‌టిటిపిఎస్: //బార్‌కౌన్సిల్ ఎపి.ఓఆర్‌పి/అప్లై-హెల్త్-ఇన్సూరెన్స్-స్కీం/ ద్వారా వాటిని సమర్పించవచ్చని పేర్కొన్నారు.

పాలసీ వచ్చే నెల 15 నుండి అమలు లోకి వస్తుందన్నారు. రాష్ట్రం లోని న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వార్త

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.

-స్వామి వివేకానంద

# 'ఉగ్ర' కదలికలు!


తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉగ్రకలకలం రేగింది. హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో మధ్యప్రదేశ్‌కు చెందిన యాంటిటెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) మంగళవారం ఐదుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొక వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేస్తున్నారు. కరుడుగట్టిన ఉగ్రవాద సంస్థ హిజ్బ్ ఉత్ తహరీతో సంబంధాలున్నాయనే ఆరోపణతో అరెస్టు చేసి స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచి భోపాల్‌కు తరలించారు. కేంద్రనిఘా సంస్థలు సమాచారం మేరకు ఎటిఎస్ పోలీసులు అటు భోపాల్‌లోనూ, ఇటు హైదరాబాద్‌లోనూ ఏకకాలంలో దాడులు చేసి పదహారు మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు కూడా పోలీసువర్గాలు గుర్తించాయి. భోపాల్‌కు చెందిన ఒక వ్యక్తి ఒడిశాకు చెందిన మరొకరు ఐదేళ్ల క్రితమే నగరానికి వచ్చినట్లు సమాచారం. మరొకవ్యక్తి ప్రముఖవైద్యకళాశాలలో ఫార్మసుటికల్ బయో టెక్నాలజీ విభాగం అధిపతిగా ఉన్నత పదవిలో పనిచేస్తున్న విషయం కూడా దర్యాప్తులో బయటపడింది. మొత్తం మీద ఉగ్రవాద కదలికలను పసిగట్టి కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన నిర్దిష్టమైన సమాచారం మేరకే ఎటిఎస్ పకడ్బందీగా దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. యువతను ఉగ్రవాదంవైపు ఆకర్షించేందుకు సమావేశాలు నిర్వహించడం లాంటి రహస్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలకు భోపాల్ నుంచి మరికొందరు హాజరైనట్లుకూడా నిఘావర్గాలకు సమాచారం అందింది. పేలుడు పదార్థాల తయారీలోనూ, అణు ఆయుధాల వినియోగంలోనూ వీరు శిక్షణ పొందినట్లు కూడా చెప్తున్నారు. ఈ కదలికలపై చాలా రోజుల కిందటి నుంచే నిఘాపెట్టిన పోలీసులు నాలుగు రోజుల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహాయంతో అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి మంగళవారం అటు భోపాల్‌లో, ఇటు హైదరాబాద్‌లో ఒకేసారి వీరిపై దాడి చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించి పట్టుకున్నారు. ఉగ్రవాద కార్యక్రమాలు విస్తరించేందుకు కొన్ని ఉగ్రవాద సంస్థలునిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ సంస్థల వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ హస్తం ఉందనే విషయం నిర్వివాదం. భారత్‌లో అస్థిరపరిస్థితులను పాకిస్థాన్ గూఢాచారి సంస్థ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తన అనుకూలంగా మలుచుకోవడం ఏనాటి నుంచో కొనసాగిస్తున్నది. దేశంలోఎలాంటి ఉద్యమాలు జరుగుతున్నా వాటిలో ఈ ఉగ్రవాదులను చొప్పించేందుకు ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉంది. ఖలిస్థాన్ ఉద్యమాన్ని పునరుద్ధరించి ప్రోత్సహించేందుకు కూడా స్థానికముఠాలను ఎంపిక చేసుకొని వారిని విద్రోహశక్తులుగా మార్చేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా ఖలిస్థాన్ ఉద్యమానికి ప్రస్తుతం అంతటి మద్దతు లేకపోయినా కొన్ని గ్రూపులు ఉత్తర అమెరికా, ఐరోపా నుంచి పనిచేస్తూ దాన్నిఎగదోసేందుకు తమవంతు కృషి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పదవికి కెప్టెన్ రాజేంద్రసింగ్ రాజీనామా చేసిన తర్వాత లూధియానాలో జిల్లా కోర్టులో బాంబుపేలుడు సంఘటన సంభవించింది. ఆ దాడిలో కీలక సూత్రధారి సిక్కు వేర్పాటువాది జస్వందర్ సింగ్‌ను భారత సమాచారం మేరకు జర్మనీలో అక్కడి భద్రతాదళాలు అరెస్టు చేశాయి. ఐఎస్ఐతో సంబంధాలున్న జస్వందర్ సింగ్ పాక్ సరిహద్దుల నుంచి పంజాబ్‌లోకి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా తరలిస్తున్నట్లు జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. వివాదాస్పద 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉద్యమంలో జస్వందర్ సింగ్ కీలకసభ్యుడిగా ఉన్నట్లుగా బయటపడింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న జిహాది ఖలిస్థాన్‌మూకలు ఎన్నోఏళ్లుగా ఐఎస్ఐ తమ సహాయసహకారాలు అందచేస్తున్నది. ఈ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో చాపకింద నీరువలె వేళ్లానుకుంటున్నది. తీవ్రవాద విస్తరణకు కొత్తకొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యపౌరులను కూడా ఉగ్రవాదులుగా మారుస్తున్నారు. ఇంటర్నెట్ ఆధారంతో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, తదితర సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలతో తీవ్రవాద విషవాయువులను అంతటా విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. వివిధ దేశాల్లో రిక్రూట్‌మెంట్ కోసం, శిక్షణ కోసం వీరు అనుసరిస్తున్న మార్గాలు చూస్తుంటే అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వాలకు సంబంధించిన సైనికపరమైన సమాచారాలు రాబట్టడం కోసం కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతీ యువకులకు భారీమొత్తంలో డబ్బు చెల్లిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని ఉగ్రవాద భావజాలాన్ని యువతరం మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం జరుగుతున్నది. విద్వేషభరితమైన వ్యాఖ్యలు ప్రచారం చేయడం, వాటికి ఆకర్షితులై స్పందన చూపే వారిని గుర్తించి, వారిలో ఉగ్రవాద భావాలను బలంగా చొప్పించడం ఒక ఉద్యమంలా నడిచిపోతున్నది. దీంతో ఎక్కడ ఉగ్రవాదులు తయారవుతున్నరో గుర్తించలేని పరిస్థితి నెలకొంటున్నది. ప్రస్తుతం హైదరాబాద్, భోపాల్‌లో పట్టుబడినవారిలో కొందరు ఉన్నతపదవుల్లో ఉండడం గమనార్హం. ఏదిఏమైనా ఉగ్రవాద నిర్మూలనను భద్రతాదళాలపైనే వదలకుండా పిల్లలు దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద కూడా ఉంది.

రోజంతా కష్టించి పనిచేస్తే రాత్రి హాయిగా నిద్రపట్టినట్లుగా, జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మరణం ఆనందంగా ఉంటుంది.



లియొనార్డో దావిన్సీ

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

## ప్రజావాక్కు



### రైతులను మోసం చేయడం కాదా?

రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి రైతులపై అవాకులు చవాకులు పేలడం సరికాదు. అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్షనేతగా, చట్టసభ సాక్షిగా మద్దతు పలికారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తర్వాతే రైతులు ప్రభుత్వంతో ఓ ఒప్పందం చేసుకుని మరీ భూములు ఇచ్చారు. అమరావతే రాజధానిగా ఉంటుందనిఎన్నికల ముందు నమ్మబలికి, నాలుగు సంవత్సరాలుగా పాడుపెట్టారు. ఇప్పుడు ఒప్పందం అమలు చేయకపోతే రైతులకు భారీగా పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. కోర్టుతీర్పు కూడా ఒప్పందాన్ని అమలు చేయాలనిఉంది. కోర్టుతీర్పుని ఉల్లంఘించిన వారు జైలుకుపోవడం ఖాయం. ఇప్పటికే పలువురు అధికారులకు జైలు శిక్ష పడుతున్న వైనం ప్రజలందరూ చూస్తున్నారు. పేదలపై అంత ప్రేమ ఉంటే గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఐదువేల టిడ్కో ఇళ్లు వారికి ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేదు. ఇడుపుల పాయలో కబ్జా చేసిన వెయ్యి ఎకరాలు పేదలకు ఎందుకు పంచడం లేదు? పాలకులే మోసగాళ్లైతే ఎలా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### శ్రమదోపిడీ

శ్రామికుడికి ప్రభుత్వాలు చాలా అన్యాయం చేస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఎనిమిది గంటల పని విధానంతో కార్యాలయానికి రాకపోకలకు అదనంగా సుమారుగా రెండుగంటలు సమయాన్ని వెచ్చిస్తూ ప్రతిదినం పదిగంటలు శ్రమిస్తున్న కార్మికుడిపై ఇప్పుడు పన్నెండు గంటలు పనిభారాన్ని మోపాలని ప్రభుత్వాలు యోచించడం అన్యాయమే అవుతుంది. 12 గంటలు పని, రెండు గంటలు రాకపోకలకు వెరసి పద్నాలుగంటలు ఒకరోజులో ఒక వ్యక్తి శ్రమించడం కష్టసాధ్యమే. దానివలన ఆ వ్యక్తి కుటుంబంపట్ల తనబాధ్యతను, ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపలేకమానసికంగానూ, శారీరకంగానూ కృంగిపోవలసి వస్తుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### చులకన భావం తగదు!

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి వస్తే మంత్రులు వారిపై వెకిలి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం! మరల ఆ వ్యాఖ్యలకు వక్రభాష్యం చెప్పడం సిగ్గుచేటు. రైతు ఏమీ చేయలేరన్న అహాకారంతో మాట్లాడుతున్నారు. ఈ ముణ్నాళ్ల ముచ్చటకు అంత మిడిసిపాటు తగదు. రైతులను ఆదుకోకపోతే దేశం అధోగతిపాలుకాక తప్పదు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### టీచర్ల బదలీలు, ప్రమోషన్స్ తేలేదెప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. బదలీలు ప్రమోషన్స్‌కి అనుమతి ఇచ్చి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులను . ఫిబ్రవరి మార్చి నెలల్లో బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసి ఏర్పడే ఖాళీలను టీఆర్టి ద్వారా 15వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో టీచర్ల సీనియారిటీ లిస్టు వెల్లడించి ఖాళీలను వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అంతర్ జిల్లా బదలీలు, స్పౌజ్ బదలీలు చేపట్టాలని కొంత మంది టీచర్లు ఆందోళన చేశారు. స్పౌజ్ నాన్ స్పౌజ్ కేటగిరిలో పాయింట్స్ వాదం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియపై విచారణ జరిపి ఈ ప్రక్రియపై స్టే ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు నిరాశ చెందారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### ఇప్పడైనా రైతుకు ఆదరణ లేదా?

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడం కోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకం చేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలంకష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్ జిల్లా

### ఛార్జీలు తగ్గించాలి

వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒకప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికుల రైళ్లుగా మారే ప్రమాదం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పరీక్షల ఒత్తిళ్లతో ప్రాణాలొదులుతున్న విద్యార్థులు!

**ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్ ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే.**



నీలం సంపత్

పాఠశాల విద్య బాలారిష్టాలనధిగమించి వందకి 80మంది డ్రాప్ ఔట్లుగా ఆగిపోగా కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే కోటి ఆశలతో ఇంటర్మీడియేట్ కోర్సులో చేరుతున్నారు. రాష్ట్రంలో మాధ్యమిక విద్యాశాఖ తీరుకు దర్పణంగా ఇంటర్ విద్యావ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుని సదరు విద్యార్థులలో కొంత మంది తమ ఆశల సౌధమైన ఉన్నత విద్యను చేరుకోలేక బలవంతపు మరణాలకు పాల్పడుతూ తమ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్న వైనం కన్నీళ్లు తెప్పిస్తోంది. మరికొన్నిసందర్భాల్లో కొంత మంది తల్లిదండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లల వైఫల్యానికి నిరాశ చెంది ప్రాణాలొదులుతుండడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రాజ్యాంగ ధర్మాన్ని అనుసరించి ఈదేశప్రజలకు ఉన్నతప్రమాణాలతో కూడిన ఉచిత పాఠశాల విద్యను సమకూర్చాల్సిన ప్రభుత్వాలు 80శాతం మంది విద్యార్థులను పాఠశాల స్థాయిలోనే డ్రాప్‌ఔట్లుగా మారుస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశసంపద పిడికెడు మంది చేతుల్లో బందీగా మారి కోట్లాదిదేశ ప్రజలు ఆకలి చావులతో అల్లాడుతుంటే ఇంటర్మీడియేట్ స్థాయికి చేరుకున్న 20శాతం విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంటర్ విద్యను ప్రభుత్వాలు సమకూర్చలేకపోవడం బాధాకరం. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వాలువిద్యారంగం నుండి వైదొలుగుతూ ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడురకాల జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియేట్ విద్యను అందిస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ప్రభుత్వ నిధులతో నడిచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు విద్యాధికులైన వ్యక్తులు తమ సమిష్టి నిర్వహణలో కొనసాగిస్తున్న సహకార జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ రంగంలో భాగంగా కొనసాగుతున్న బడ్జెట్ జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు కాగా ఆత్మహత్యల పరంపర కేవలం కార్పొరేట్ కళాశాలల్లోనే కొనసాగుతుండడం అత్యంత దురదృష్టకరం. మాధ్యమిక విద్యాశాఖ నిబంధనలననుసరించి కళాశాలల్లో అవసరమైన సంఖ్యలో తరగతిగదులు కానీ, ఆహ్లాదకరమైన క్యాంపస్ వాతావరణం కానీ, సుశిక్షితులైన అధ్యాపకుల నియామకం కానీ, క్రీడామైదానాలు కానీ, లైబ్రరీ, లాబోరేటరీ సదుపాయాలు కానీ సమాకూర్చకుండా పట్టణకూడళ్లలో, ఇరుకు గదుల్లో, కోళ్ల ఫారాలను మరిపించే ఆవరణలతో ఉన్నప్పటికీ ప్రభుత్వాల దాతృత్వంతోనే కార్పొరేట్ కళాశాలలు పుట్టుకొస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ఓ దశాబ్దం రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, నెల్లూరు, విజయవాడ ప్రాంతాల్లో ట్యుటోరియల్స్ ద్వారా విద్యావ్యాపారాన్ని ప్రారంభించిన వారే అదే వ్యాపార దృక్పథంతో ఆనాటి, నేటి ప్రభుత్వాలిచ్చే ప్రోత్సాహకాలతో స్పెషల్ అకాడమిక్ జోన్లుగా రూపాంతరం చెంది కార్పొరేట్ కల్చర్‌తో తిమింగలాలుగా మారి చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను తమ స్వాధీనంలోకి తీసుకుంటూ ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థ విధ్వంసానికి పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఎసి, నాన్‌ఎసి క్యాంపస్‌ల పేరుతో యేడాదికి రెండు నుండి మూడు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ 95 శాతం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమకూర్చకుండా కేవలం ఐదుశాతం మంది విద్యార్థులపైనే ఫోకస్‌పెడుతూ మార్కులపోటీకి, ర్యాంకుల వేటకు వారిని మాత్రమే సిద్ధం చేస్తుండడం గమనార్హం. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ నుండి ఎలాంటి అనుమతుల్లేకుండానే అనధికారికంగా రెండు, మూడు వేల మంది విద్యార్థులతో వివిధ ప్రాంతాలలో క్యాంపస్‌లను నడుపుతున్న వైనం ప్రభుత్వ ఆజమాయిషీని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ఆకు రౌడీల్లాంటి వార్డెన్ల క్రూరత్వంలో జైళ్లను మరిపించే హాస్టల్ వాతావరణంలో అరకొర వైద్యసదుపాయాలతో అమాయకులైన విద్యార్థులు వారి టార్చర్‌ని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనంతో గుండెచెరువౌవుతోంది.



అకడమిక్ షెడ్యూల్‌ని ఫాలో కాకపోవడం. అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే కాదు, ఇంకా యస్.యస్.సి పరీక్షా ఫలితాలు వెల్లడి కాక ముందే తమతమ పి.ఆర్.ఓ సిస్టమ్ ద్వారా ఏజెంట్ల నియామకంతో, మోసపూరితమైన, ఆకర్షణీయమైన వ్యాపార ప్రకటనలతో విద్యార్థుల ఇళ్లకు చేరుకుని వారిని అంగడి సరుకుగా మార్చి తమ ప్రచార పటాటోపంతో మసిపూసిమారేడుకాయ జేసి అడ్మిషన్లను పూర్తిచేసుకోవడం షరామామూలుగా కొనసాగుతుంది. విద్యాబోధన రెండునెలలకే పూర్తి చేయడం. సెలవులు కేలండర్‌కు మాత్రమే పరిమితం కావడం బి.ఓ.ఐ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే మాధ్యమిక విద్యాశాఖ ఉడత బెదిరింపులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలను నియంత్రించలేకపోవడం జరుగుతోంది. తక్కువ గ్రేడ్‌పే కలిగిన తమ పిల్లలను డబ్బులున్న తల్లిదండ్రులు లక్షల రూపాయలు చెల్లించి ఐఐటి లాంటి అకడమిక్ ప్రోగ్రామ్‌లో చేర్పించే నేపథ్యంలో సదరు ప్రోగ్రామ్‌లో తోటి విద్యార్థులతో పోటీపడలేక ఒత్తిళ్లకు లోనవడం, ఉదయం 5 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు అవిశ్రాంతంగా తరగతుల నిర్వహణ, రిపీటెడ్‌గా పరీక్షల నిర్వహణ ఫలితంగా విద్యార్థులు రోజూపరీక్షలతో తీవ్రమానసిక ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బంగారు భవిష్యత్తును కలగంటూ కార్పొరేట్ కళాశాలల్లోకి అడుగిడుతున్న యువతీయువకులు ర్యాంకులు, గ్రేడ్‌ల ఒత్తిళ్లలో పిట్టల్లారాలిపోతుంటే దానికి కారణమవుతున్న కళాశాలలపై చర్యలుమృగ్యమవుతున్న వైనం సమాజాన్ని కలవరపెడుతోంది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతులకు చెందిన మెజారిటీ తల్లిదండ్రులు తమపిల్లల మెడికల్, ఇంజినీరింగ్ చదువులతో తమ కుటుంబాలు భూతలస్వర్గంలోకి చేరుకొని అమె రికన్ డాలర్లతో అద్భుతమైన జీవితాన్ని అనుభవించే స్థితికి ఎదగ దానికి కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసమే ఏకైక మార్గమనే గుడ్డి విశ్వాసంతో ముందుకు సాగాలనే నిర్ణయమే వారి పిల్లలను బలవంతపు ఆత్మహత్యలవైపు తీసుకెళ్తుందేమోనని భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. పిల్లల మేధస్సునీ సదరు సబ్జెక్టులపై వారికున్న అవగాహననూ ఆసక్తినీ ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఇరుగూ, పొరుగు వారి ప్రదర్శనాప్రభావంతో తమ పిల్లలు కూడా డాక్టర్లుగా, ఇంజినీర్లుగా మారాలన్న సదరు తల్లిదండ్రుల అహేతు కమైన కోరికే పిల్లలపట్ల మృత్యుపాశంగా మారుతున్నవైనం బాధా కరం. స్వతహాగా వారికాశక్తి లేకపోవడంతోపాటు సబ్జెక్టుపై ఓ మోస్తరు అవగాహన గల సగటు విద్యార్థులను అత్యుత్తమ విద్య ర్థులుగా తీర్చిదిద్దే నైపుణ్యాలు, అనుభవంగల అధ్యాపక వర్గాలను కార్పొరేట్ కళాశాలలు సమకూర్చలేకపోవడం కూడా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవసరపు ఒత్తిళ్లలోకి నెట్టివేస్తున్నాయని చెప్పకతప్పదు. విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో ఎదుర్కొనే ఒతిళ్ల నుండి బయటపడడానికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి అవసరమైన క్రీడామైదానాలు గాని, వ్యాయామ ఉపాధ్యాయులతోడ్పాటు లేకపోవడం కూడా ఓ బలమైనకారణమే. నాలుగేళ్ల క్రితం గ్లోబరీనా సంస్థ నేతృత్వంలో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పుల నేపథ్యంలో 3.28 లక్షల మంది విద్యార్థులు ఫెయిలైన నేపథ్యంలో ఓటమిని తట్టుకోలేక 23 మంది విద్యార్థులు ఆత్మహత్యల చేసుకున్నవైనం బి.ఓ.ఐ చరిత్రలో ఓ చీకటి అధ్యాయంగా నిలిచిన వైనం బహిరంగ రహస్యమే. సదరువైఫల్యాన్ని అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఫెయిలైన విద్యార్థులందరికీ ఉచిత రీ వాల్యుయేషన్ సదుపాయాన్ని కలిగించడంతోపాటు కారణాలను అధ్యయనం చేసి తగు చర్యలను ప్రతిపాదించడానికి ముగ్గురు సాంకేతిక నిపుణులతో ఓ కమిటీని నియమించడం తెలిసినదే. సదరు కమిటీయే కాదు గతంలో ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి కొండల్‌రావు కమిటీ, నిరదారెడ్డి కమిటీల ప్రతిపాదనలతో పాటు ఎంతో అనుభవజ్ఞులైన జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘాల నాయకుల సలహాలను, సూచనలను బేఖాతర్ చేస్తున్నవైనం ఫలితమే నేటి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా మారుతుందేమోనని మాధ్యమిక విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్‌ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని

# కాలుష్యాలను అరికట్టలేమా?

ఐ.పి.రావు

భవిష్యత్తు మానవ మనుగడకు ప్రమాదకారులుగా క్లైమేట్ చేంజ్, పాండమిక్స్ ప్రముఖపాత్ర వహించనున్నాయి. గత శతాబ్దకాలంలో రవాణా సౌకర్యాలు పెరుగుట వలన మానవులు సంచారం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. వాయు కాలుష్యం పెరిగిపోతోంది. పారిశ్రామికీకరణ ప్రభావంతో రకరకాల కాలుష్యాలు ప్రపంచాన్ని చుట్టిముట్టిన పరిస్థితి. ప్లాస్టిక్ వినియోగం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, రకరకాల యూజ్ అండ్ త్రో వస్తువులతో పర్యావరణ కాలుష్యం అధికం అవుతుంది. ఎక్కడచూసినా వ్యర్థాలు అనకొండ లాగా విస్తరించి ఉంది. తరచూ వివిధ దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధాలు సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు, కొన్నిదేశాల్లో, రాష్ట్రాల్లో అంతర్గత హింసతో చెలరేగుతున్న హింస, బాంబుల వర్షం మొత్తం పర్యావరణ అసమతౌల్యానికి కారణం అవుతూ మనుషులు ఆ మాటకు వస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. జనాభా పెరుగుదల వలన, వారి ఆవాసాలు కొరకు, అవసరతలు కొరకు అటవీ ప్రాంతం తగ్గుతుంది. చెట్లు మొక్కలు నరకడంతో డి ఫారెస్టేషన్ పెద్ద ఎత్తున జరుగుతుంది. దీంతో క్లైమేట్ ఛేంజ్ పెద్ద ఎత్తున ఇటీవల కాలంలో జరుగుతున్నది. అకాల వర్షాలు, వడగళ్లు, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ మనుషులు మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అదే సమయంలో అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు కోతులు వంటివి జనావాసాల్లోకి వస్తూ భయభ్రాంతులను కలుగ చేస్తున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. ఆధునీకరణ పేరుతో మానవ జీవన విధానం పలు కొత్తపుంతలు తొక్కుతోంది. ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్స్, ఫ్రైడ్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్ ఆయిల్‌ఫుడ్స్, నాన్‌వెజ్, ప్యాకింగ్‌ఫుడ్ భుజిస్తూ రకరకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఊబకాయం పెరుగుతుంది. యన్.సి.డి వ్యాధులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో అనేకులు మరణిస్తున్నారు. ప్రతీఒక్కరూ దాదాపు ఏదో ఒకరోగంతో చిన్నపిల్లలు నుంచి పెద్దల వరకూ బాధపడుతున్నారు అంటే అతిశయోక్తికాదు. రకరకాల మహమ్మారులు ప్రపంచవ్యాప్తంగా తిష్టవేసి ఉన్నాయి. 2019లో బయటపడి, అనేక లక్షల మంది ప్రాణాలు తీస్తున్న కరోనా వైరస్ నేడు ఇంకా రకరకాల రూపాల్లో ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. దీనికితోడు రకరకాల అలెర్జీ వ్యాధులు, నీటి సంబంధమైన రోగాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు మనుషులను పట్టిపీడిస్తున్నాయి. ఇక మహిళల్లో అనేక రుగ్మతలు పౌష్టికాహారలోపం, రక్తహీనత, పలురకాల కేన్సర్లు వెంటాడుతున్నాయి. ఇక ఆరోగ్యసంరక్షణ కోసం వాడే వివిధ డిస్పోజబుల్ వస్తువులు (మాస్క్‌లు, గ్లోవ్స్, కాటన్, సిరంజులు వంటివి) భూభాగాన్ని ఆక్రమించి, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. శిలాజ ఇంధనాలు వాడకం, ఫ్రిజ్, మోటార్ వాహనాలు వలన అపరిమితంగా గాలి కాలుష్యం పెరిగిపోతోంది. పంట వ్యర్థాలు తరచూ కాల్చడం వలన మరింతగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అడవులు తగలబడుతూ వేడి ప్రభలిపోతున్నది. ఇటువంటి అంశాలు అన్ని భవిష్యత్తులో ఈ భూమి మీద మానవుడిని నిండునూరేళ్లు ఆరోగ్యంగా బతకనిచ్చే పరిస్థితి కనపడుట లేదు. ఇంకా మానవుడు భుజించే ప్రతీ ఆహార పదార్థాలు దాదాపు కెమికల్స్‌తో తయారు చేసినవే. ఇటువంటి పరిస్థితుల్లో మానవుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను కాపాడుకోవాలి. కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కల్తీలకు దూరంగా ఉండాలి. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. సైకిల్ వాడకం పెంచాలి. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించాలి. చెట్లుపెంచాలి. కాంక్రీట్ జంగిల్ నుంచి బయటపడాలి. భూగర్భజలాలు పెంచడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. పరిశుభ్రత పాటించాలి. ప్రభుత్వాలు అటవీ చట్టాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. పౌర సమాజమూ మనం కూడా మనకోసం, భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషి చేయడం ద్వారానే ఈభూగోళంపై మరికొన్ని సంవత్సరాలు జీవరాశి మనుగడ సురక్షితంగా ఉంటుంది అని గ్రహించి ముందుకు సాగటమే మన కర్తవ్యం. ●

# సాంకేతిక పరిజ్ఞానంతోనే సమాజాభివృద్ధి!

రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించబడుతుంది. భారతదేశం 1944లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణుపరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1988, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-11 (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజినీర్ డా. అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు, త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయవంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారతదేశాన్ని అణుదేశంగా ప్రకటించడమే కాకుండా మే 11 వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం (టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజారామన్న పాత్ర అద్వితీయం. భారతదేశ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంచలన విజయాలు సాధించడంలో అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారతదేశం 1974 మే 18వ తేదీన జరిపిన అణుపరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనుక రామన్న కృషి అసమానం. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశపు మొట్టమొదటి భూగర్భ అణుపేలుడులో రాజారామన్న కీలకపాత్ర పోషించారు. భారతదేశం మొట్టమొదటి అణుబాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజారామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75మందిశాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా



భారత ప్రధాని ఇందిరాగాంధీ, ఆమె సలహాదారు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్‌హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి ధర్‌లకు తప్ప రక్షణమంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటి మాటతో బాంబునిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించబడింది. 1997లో డాక్టర్ రాజారామన్న స్వయంగా పోఖ్రాన్‌లో పేల్చింది అణుబాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియకపోవడం గమనార్హం. ఇక 1998 మే 11 పోఖ్రాన్-11 పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి. మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా, మిగిలివన్నీ ఫిషన్ బాంబులు. ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1999 మే 11న ప్రారంభమయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తిస్థాయి అణ్వస్త్రదేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా, సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారతదేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్‌పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యారంగంలో విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసుకుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యాసంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేట్ సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్‌బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్‌లద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యావ్యవస్థలో సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే ఏ సమయంలోనైనా ఆన్‌లైన్ ద్వారా విద్య అభ్యసించవచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సిలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి, మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు, నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభివృద్ధికి దోహదపడగలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం. ●

## విశాఖకు సీఎం జగన్మోహన్‌రెడ్డి రాక నేడు



విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరుస పర్యటనలతో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఓవైపు సమీక్షా సమావేశాలు.. మరోవైపు జిల్లా పర్యటనలు, ఇంకో వైపు సంక్షేమ పతకాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల్లో పాలుపంచుకుంటున్నారు. అయితే గురువారం సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఈసారి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు. సీఎం జగన్ విశాఖ విచ్చేస్తున్న విగ్రహావిష్కరణతో పాటు వివిధ కార్యక్రమాల నిమిత్తం గురువారం ముఖ్యమంత్రి జగన్ విశాఖ వస్తున్న విషయం తెలిసిందే. ఈమేరకు పనుల్ని ముమ్మరం చేయాలని జీవిఎంసి సిబ్బందిని మిగతా 11లో

## వినోద్‌రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గంటా



12లో

## భారత్ కోరుకునేది పాకిస్థాన్‌లో శాంతి, సుస్థిరత

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త

పొరుగు దేశాలు చల్లగా ఉండాలి. వాటితో మనకు సుహృద్భావ సంబంధాలు ఉండాలి. అనేది భారత విదేశాంగ విధానం ముఖ్య సూత్రం. ఇప్పుడు పశ్చిమాన సరిహద్దు దేశం పాకిస్థాన్ రాజకీయ అశాంతి చుట్టుముట్టే పరిస్థితిని ఎదుర్కొంటోంది. పాక్ మాజీ ప్రధాని, మాజీ క్రికెట్ స్టార్ ఇమ్రాన్ ఖాన్‌ను శనివారం పారా మిలిటరీ రేంజర్లు దేశ రాజధాని ఇస్లామాబాద్‌లోని హైకోర్టు ముందు అరెస్ట్ చేయంతో సంక్షోభం తీవ్రమౌతోంది. కిందటేడాది ఏప్రిల్ మొదటివారం పాక్ కేంద్ర చట్టసభ నేషనల్ అసెంబ్లీలో నాటిప్రధాని ఇమ్రాన్ మెజారిటీ కోల్పోవడంత మన దాయాది దేశంలో రాజకీయ సంక్షోభం మొదలైంది. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తమ్ముడు, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి షెహబాజ్ నాయకత్వాన రెండు ప్రధాన పార్టీల (పాకిస్థాన్ ముస్లింలీగ్–ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ)తో కూడిన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏడాది కాలంగా అధికారంలో ఉన్న ప్రస్తుత పాక్ కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. 2022 ఆగస్టు మాసంలో వచ్చిన వరదలు దేశంలో మున్నెన్నడూ కనీవినీ ఆర్థిక సంక్షోభానికి దారి తీశాయి. ఈ వరదలు దేశంలో తీవ్ర ఆహార కొరత సృష్టించడంతో పాటు ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశాయి. ఇటీవలి రంజాన్ మాసంలో ఆహార ధాన్యాల కొరత, మిగతా 11లో

## విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువస్తాం

- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి
- సి హారియర్స్ మ్యూజియంను పరిశీలించిన మంత్రులు అమర్నాథ్, ఆదిమూలపు



11లో

## రూ. 40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్, ఎమ్మెల్యే వాసుపల్లి



7లో






## నాణ్యమైన ప్రభుత్వ సేవలందించేందుకు జగనన్నకు చెబుదాం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



8లో

## డయల్ యువర్ మేయర్ ఫిర్యాదుపై నగర మేయర్ నేరుగా ఆకస్మిక తనిఖీ

12లో



## 12 నుంచి విజయవాడలో శ్రీలక్ష్మీ మహాయజ్ఞం



12లో

## ఇచ్ఛాపురం ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో నేనూ ఉన్నా

### ఏపి మారిటైం బోర్డు చైర్మన్



11లో




## 40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గోపాలపట్నం, మే 10, ప్రభాతవార్త:**

మహావిశాఖ మూడవ జోన్ పరిధి 31 వార్డులో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, కార్పొరేటర్ బిపిన్ జైన్‌తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని అభివృద్ధిపథంలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. 40 లక్షల రూపాయలతో లక్ష్మీవీధి బిటి రోడ్డు, నడక వంతెన, సిసి డ్రైన్ నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాల్గవ జోనల్ కమీషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజామరుగుదొడ్ల ప్రారంభం**

బీచ్ రోడ్డులోని వైఎంసిఏ వద్ద 19.86 లక్షలతో ఆధునీకరించిన ప్రజా మరుగుదొడ్లను జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసిరావుతో కలిసి మేయర్ హరి వెంకట కుమారి బుధవారం ప్రారంభించారు.

## ఉషూ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన శాప్ డైరెక్టర్

**చోడవరం, మే 10, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం గ్రామంలో గణేష్ డీఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ మరియు అనకాపల్లి క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ ఉషు అసోసియేషన్ మరియు విశాఖ ఉషు అసోసియేషన్ ప్రోత్సాహంతో వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని శాప్ డైరెక్టర్ జొన్నాడ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మరియు ఆర్.వెంకటేష్ విశాఖపట్నం కోచ్ అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఉషూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతోపాటు మంచి ఆరోగ్యం అలాగే భవిష్యత్‌లో ఉద్యోగం వచ్చే అవకాశం వుందని అందరూ క్రమశిక్షణతో నేర్చుకోవాలని జొన్నాడ, వెంకటేష్ తెలియజేవారు. అనంతరం క్రీడాకారులకు ఉడకబెట్టిన పౌష్టికాహారం కోడిగుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య ప్రోత్సాహకులుగా ఏపీ ఉషు అసోసియేషన్ ప్రెసిడెంట్ బాపిరాజు, జనరల్ సెక్రటరీ మోహనముత్యాలరావు, అనకాపల్లి క్రీడా అధికారి సూర్యారావు, క్యాంప్ కావలసిన అవసరాలు తీరుస్తామని తెలియజేశారు. గణేష్ డీఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ మాట్లాడుతూ గణేష్ డీఫెన్స్ అకాడమీ ద్వారా 2014 నుంచి ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా గ్రామీణ బాల బాలికలకు ఆత్మరక్షణ విద్యలు మంచి ఆరోగ్యం వచ్చే విధంగా కృషి చేస్తున్నామని ఈ శిక్షణ శిబిరం జూన్ పదో తేదీ వరకు కొనసాగుతుందని అనంతరం ధ్రువపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి వున్న అభ్యర్థులు 9642081090 కు సంప్రదించాలని తెలియజేశారు.

## శ్రీ వాసవి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**చోడవరం, మే 10, ప్రభాతవార్త**

చోడవరం టౌన్ చీడికాడ లైన్‌లో పూర్ణ థియేటర్ వద్ద బుధవారం శ్రీ వాసవి కిరాణా మర్చాంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని పసుమర్తి వెంకట మెడికల్ షాపు వద్ద ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వెంకట సత్యవరపు వెంకటరావు, పుట్టా నరేష్ దుగ్గిరాల అశిష్ ఆనం శ్రీనివాసరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆనం శ్రీనివాసరావు (ధనలక్ష్మీ శ్రీను) సహాయ సహకారాలు అందించారు.

## చోడవరంలో సంతరించుకున్న ఆధ్యాత్మికం.. శ్రీమన్నారాయణ అష్టాక్షరి మహాయాగం

**చోడవరం, మే 10, ప్రభాతవార్త**



శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీ వేద నారాయణ ఆశ్రమం ఆధ ర్యంలో ఈ నెల 29 నుంచి జూన్ 1వ తేదీ వరకు లోక కల్యాణార్థం నేపాల్ దేశంలో ముక్తినాడ్ క్షేత్రంలో చోడవరం శ్రీ కేశవ స్వామి ఆలయ వంశ పారంపర్య ప్రధాన అర్చకులు శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ అష్టాక్షరి మహాయాగం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం చోడవరం కేశవ స్వామి వారి ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్యులు ఆవిష్కరించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేపాల్ దేశంలో హిమాలయ పర్వతముల గండకీ నది తీరాన పాలగ్రామ శిలలు లభ్యమయ్యే ప్రాంతంలో ముక్తి నారాయణ క్షేత్రమైన ముక్తినాథ్‌లో భూ మట్టానికి 14వేల మీటర్ల ఎత్తులో అష్టాక్షరి మహాయంత్ర క్షేత్రంగా దివ్యదేశంగా 108 వైష్ణవ దివ్య క్షేత్రాలలో ముఖ్యమైన క్షేత్రం స్వయం వ్యక్త క్షేత్రాలలో మొట్టమొదటిది ముక్తి నారాయణ క్షేత్రంలో తపస్సు, జపం, అనుష్టానం, యజ్ఞం, భాగవత ప్రవచనం, అన్నదానం, గండకీ నది స్నానం, పితృకార్యం విశేష ఫలితాలు కలిగింప జేస్తుందని పురాణ ఇతిహాసాల ద్వారా తెలియబడింది. గండకీ నది క్షేత్రం దర్శనం దుర్భరమైన ఈ రోజుల్లో నాలుగు రోజులుపాటు యాగం నిర్వహించుకునే భాగ్యాన్ని శ్రీ వేదనారాయణ ఆశ్రమానికి అనుగ్రహించిన ముక్తి నారాయణనికి శతకోటి వందనాలు. ఈ యాగంలో ఏపీ తెలంగాణ్యా ప్రాంతాల నుంచి సుమారు వందమందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి సేవ చేయుచున్నారు. శ్రీమన్నారాయాణ అష్టాక్షరి మహాయాగం స్వామివారికి 150మెట్లు కింద నిర్వహిస్తున్నామని అలాగే ఇంతవరకు ఎవరూ కూడా ఈ యాగం నిర్వహించలేదని శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్య స్వామి వారు తెలియజేశారు. అలాగే ప్రతి రోజు వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని ఆయన తెలిపారు.

## పీసీపీఐఆర్‌కు మోక్షమెప్పుడో...



**నక్కపల్లి/పారిశ్రామికం, మే 10 (ప్రభాతవార్త):**

సముద్రతీర ప్రాంతంలో పెట్రోలియమ్, కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (పీసీపీఐఆర్) ఏర్పాటు ఎక్కడివేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. పీసీపీఐఆర్ ఏర్పాటుకు సంబంధించి ఉమ్మడి విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు పీసీపీఐఆర్ ఏర్పాటుకు సంబంధించి విశాఖపట్నం జిల్లాలో ఒక్క నక్కపల్లి మండలంలోనే దాదాపు 3వేల ఎకరాలు భూసేకరణ జరిగింది. పీసీపీఐఆర్ ఏర్పాటుతో ఈ ప్రాంత భౌగోళిక స్వరూపం మారిపోతుందని స్థానికులు భావించారు. పీసీపీఐఆర్ భూముల సేకరణకూడా ఎటువంటి వివాదాలు లేకుండానే జరిగింది. నక్కపల్లి మండలంలో చందనాడ తదితర గ్రామాల్లో నష్టపరిహారం చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని పలువురు రైతులు ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేశారు. నక్కపల్లి మండలంలో పీసీపీఐఆర్ ఏర్పాటుకు పెద్దయెత్తున భూసేకరణ జరిగినప్పటికీ పరిశ్రమల ఏర్పాటు ఎండమావులుగానే మిగిలాయన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. తీరప్రాంతంలో పీసీపీఐఆర్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించి పదేళ్ల పైనే అవుతోంది. ఇప్పటివరకు పరిశ్రమల ఏర్పాటు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. పీసీపీఆర్ ఏర్పాటులో కీలకమైన రోడ్డు నిర్మాణానికి సంబంధించి పూర్తిస్థాయిలో భూసేకరణ జరగలేదు. జాతీయరహదారినుంచి పాటిమీద వరకు పీసీపీఐఆర్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేశారు. మండలంలోని కాగిత, న్యాయంపూడి, పాటిమీదగ్రామాల్లో రైతులనుంచి దాదాపు 25ఎకరాల వరకు భూసేకరణకు అధికారులు సిద్ధమయ్యారు. భూసేకరణకు సంబంధించి గత రెండేళ్లుగా రైతులతో అధికారుల బేరసారాలు ఒక కొలిక్కి రాలేదు. పీసీపీఐఆర్‌కు రోడ్డు నిర్మాణానికి భూసేకరణలో అధికారులు కాగిత, న్యాయంపూడి, పాటిమీద గ్రామాలను మూడు క్లస్టర్లుగా విభజించి వేర్వేరు ధరలను నిర్ణయించడానికి సిద్ధమయ్యారు. కాగిత గ్రామ పరిధిలో ఉన్న రైతులకు ఎకరాకు 60లక్షలు, పాటిమీద రైతులకు 45లక్షల వరకు పరిహారం చెల్లించడానికి అధికారులు, రైతుల మధ్య మంతనాలు జరిగాయి. ఇక న్యాయంపూడి గ్రామానికి సంబంధించి రైతులు ఎకరాకు కోటిన్నర వరకు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మూడు గ్రామాలను ఒకే క్లస్టర్‌గా పరిగణించి సమాన ధరలు చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## శాంతిసౌభాగ్యాల కోసం శ్రీలక్ష్మీమహాయజ్ఞం

**భక్తులు విశేషంగా పాల్గోవాలి ...ఇవో నరిశేవెంకటాద్రి**

**పాయకరావుపేట, మే 10 ప్రభాతవార్త**

అష్టోత్తర శతకుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీమహాయజ్ఞం ఈనెల 12నుండి 17వరకూ విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంనందు అత్యంతవైభవంగా జరిపేందుకు ప్రభుత్వం తలపెట్టిందని శాంతిసౌభాగ్యాలకోసం నిర్వహించనున్న ఈకార్యక్రమానికి భక్తులంతా భక్తిశ్రద్ధలతో తరలిరావసిందిగా పాయకరావుపేట శ్రీపాండురంగదేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి కోరారు. బుధవారం ఈసందర్భంగా ఇవో వెంకటాద్రి తెలియచేస్తూ ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవాదాయశాఖామంత్రివర్యులు కొట్టుసత్యనారాయణ అలాగే దేవాదాయశాఖ కమీషనర్ శ్రీరాముసత్యనారాయణ పర్యవేక్షణలో జరగనున్న ఈకార్యక్రమంలో ప్రతిరోజూ ఉదయం మండపపూజలు, కలశారాధన, అభిషేకాలు, హోమాలు, సాయంత్రం ప్రసిద్దదేవాలయాలు స్వామివార్లకు కళ్యాణోత్సవాలు నిర్వహించడం జరగనుందన్నారు. అత్యంత భక్తిప్రపత్తులతో జరగనున్న ఈకార్యక్రమానికి అశేషసంఖ్యలో భక్తులు విశేషంగా తరలివచ్చి యజ్ఞప్రసాదాన్ని స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఇవో వెంకటాద్రి భక్తులకు విజ్ఞప్తి చేసారు.

## పాయకరావుపేటలో చిల్లర చోరీలు

**ఆందోళన చెందుతున్న ప్రజలు**



**పాయకరావుపేట, మే 10 ప్రభాతవార్త**

పాయకరావుపేటలో ఇంటిసామగ్రికి సంభందించిన చిల్లర దొంగతనాలు ఇటీవల పెరిగిపోతున్నాయి. బైట చెత్తాచెదారం తీసుకువెళ్ళే కొంతమంది వ్యక్తులు ఈచెత్తాచెదారంతో పాటు ఇళ్ళల్లో ఎవరూ లేకపోవడం చూసి గేట్లు తీసుకుని ప్రహారీగోడ ప్రాంగణంలో ఉంటున్న బకెట్లు చెంబులు ఇతరత్రా అల్యూమినియం వంటసామగ్రిని ఎత్తుకుపోతున్నారు. అదేవిధంగా నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్నవారు ఎవరూ లేని సమయంలో వారిఇళ్ళల్లోనికిప్రవేశించి ఇటుక, ఇసుక, పిక్క వంటి ఇంటినిర్మాణసామగ్రిని బేసిన్లను పట్టుకుపోతున్నట్లు కొత్తగా ఇళ్ళు నిర్మించుకుంటున్నవారు వారు ప్రభాతవార్త వద్ద ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రోడ్లపై ఈచెత్తాచెదారం ఎత్తుకువెళ్ళేవాళ్ళు ఇళ్ళల్లోనికి ప్రవేశించి సామాన్లు ఎత్తుకువెళ్ళకుండా పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా కొంతమంది యువత గంజాయికి అలవాటుపడి ఇళ్ళల్లో తల్లిదండ్రుల డబ్బులు ఇవ్వకపోవడంతో ఇలాంటి చిల్లరదొంగతనాలకు సైతం పాల్పడుతున్నట్లు తెలిసింది. మొగ్గదశలోనే మొక్కను వంచాలి మాను అయిన తరువాత వంచలేము అనే సామెత మాదిరిగా ఈచిల్లర దొంగతనాలను చిన్న దొంగతనాలుకదా అని వార్నింగ్ ఇచ్చి వదలకుండా పోలీసులు వీరిపట్ల కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోకపోతే రేపు పెద్దదొంగతనాలకు వీరే నాందిపలికే అవకాశం ఉండవచ్చు. చిల్లరదొంగతనాలు కదా అని పోలీసులు పెద్దగా పట్టించుకోవడంలేదని కొంతమంది ఇంటినిర్మాణదారులు అంటున్నారు. పోలీసులు ఈచిల్లర దొంగతనాలపై కన్నెయ్యాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. చాలామంది సిసికెమేరాలు ఏర్పాటుచేసారు. ఈసిసి కెమేరాల్లో చిల్లర దొంగలు ప్రవేశించి దొంగతనాలు చేసిన సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. కొంతమంది ఈచిల్లర దొంగతనాలపై పోలీసుల దృష్టికి తీసుకెళ్తుండగా మరికొంతమంది చిన్నదొంగతనమే కదా అని పోలీసులకు చెప్పకుండా మౌనంగా ఉండిపోతున్నారు. సిసికెమేరాలు దొంగతనాలు చూసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి తప్ప వాటివల్ల ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది. పెద్ద దొంగతనాలు జరిగితే ఈసిసి కెమేరాలు ఆధారంగా దొంగతనాలు జరిగిన ఇళ్ళల్లో యజమానులు ఎంతమంది ముందుకు వస్థారో మరి.

## పేట శాఖాగ్రంథాలయంలో కార్యక్రమాలు

**పాయకరావుపేట, మే 10 ప్రభాతవార్త**



వేసవి విజ్ఞాన శిక్షణాతరగతులలో భాగంగా 3వరోజు పాయకరావుపేటశాఖా గ్రంధాలయంలో విద్యార్దులకు అనేక విభాగాలలో కార్యక్రమాలు నిర్వహించారు. యోగాక్లాసులు, పుస్తకాలు చదవడం, తెలుగుకథలు నేర్పడం, ఇంగ్లీషు, గణితం, ఆటలపోటీలు, పాటలు వంటి కార్యక్రమాలను రిసోర్సు పర్సన్లు రిటైర్డు లెక్చరర్ సీతారామయ్య, తేజోమూర్తుల వెంకటేశ్వరరావు, అచ్చుతరావు, వాసుదేవరావు వీరంతా గ్రంధాలయ ఇంచార్జి వామాలశ్రీను ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు. జరిగిన వేసవి విజ్ఞాన శిక్షణాతరగతుల కార్యక్రమంలో 60మంది విద్యార్దులు పాల్గొన్నారు.

## రైతులకు ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాయకరావుపేట రూరల్, మే 10 ప్రభాతవార్త**

పాయకరావుపేట మండలం కొత్తూరు గ్రామంలో బుధవారం బిసిటి యలమంచిలి ఆధ్వర్యంలో కృషివిజ్ఞానకేంద్రం ఎస్‌సి సబ్‌ప్లాన్‌లో భాగంగా 11మంది రైతులకు మేకలు, కోళ్ళు, ఒకమినీ రైస్‌మిల్లును పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో భాగంగా 6గురు రైతులకు 3మేకలు చొప్పున 4గురురైతులకు ఒక్కొక్కరికీ 20కోళ్ళు అలాగే 2మేతతొట్టెలు, 2నీటితొట్టెలు ఇచ్చారు. ఒక రైతుకు మినీరైస్ పిండిమరను అందచేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిసిటి కెవికె సీనియర్‌శాస్త్రవేత్త డాక్టర్ కెఆర్ శైలజ మాట్లాడుతూ రైతులకు ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిద్వారా ఆర్ధిక స్వయంప్రతిపత్తిని సాధించాలని చెప్పారు. బిసిటి కెవికె పశువైద్యశాస్త్రవేత్త డాక్టర్ రజని మాట్లాడుతూ కోళ్ళు అలాగే మేకల పెంపకంలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. వ్యవసాయయాంత్రీకరణ శాస్త్రవేత్త శ్రీకాంత్‌గౌడ్ మినీరైస్ పిండిమరను ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. శ్రీరామపురం గ్రామసర్పంచ్ గారాకృష్ణప్రసాద్ మాట్లాడుతూ బిసిటికెవికె ద్వారా వచ్చిన ఈఅవకాశాన్ని చక్కగా అభివృద్ధి చేసుకుని స్వయం సమృద్ధిసాధించాలని కోరారు. తాండవారైతు ఉత్పత్తిదారుల సంఘం సంధాన కర్తగా వ్యవహరించిన ఈకార్యక్రమంలో సంఘం సీఈవో జివివిసత్యనారాయణ, కోఆర్డినేటర్ పిసూర్యనారాయణ, పివికృష్ణ, మహిళారైతులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో 3డవ విడత సెల్‌ఫోన్‌ల రికవరీ

**అనకాపల్లి, మే10, ప్రభాతవార్త**

జిల్లాలో సెల్ ఫోన్‌లు పొగోట్టుకున్న బాధితుల ఫిర్యాదుతో ఇప్పటి వరకు 357 ఫోన్‌లు రికవరి చేసి వారికి అప్పగించామని జిల్లా ఎస్పీ కెవి మురళి కృష్ణ అన్నారు. బుధవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో 3వ విడత రికవరి చేసిన 116 మెబైల్ ఫోన్‌లను పొగోట్టుకున్న భాదితులకు అందించే కార్యక్రమం నిర్వహించారు.



ఈసందర్భంగా జిల్లా ఎస్పీ కెవి మురళి కృష్ణ మాట్లాడుతు తమ జిల్లాలో పోలీస్ వాట్సప్ నెంబర్ 9505200100 కు ఫోన్‌లు పోయిన భాదితుల ఫిర్యాదు మేరకు వాటిని ఇతర రాష్ట్రాలు, జిల్లాలనుండి రికవరి చేసి భాదితులకు అందిస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో పోయిన తమ సెల్ ఫోన్‌లను వెదికి అప్పగించిన పోలీసు అధికారులు, సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన బి.విజయ్‌భాస్కర్, అదనపు ఎస్పీ క్రైమ్ పి సత్యనారాయణరావు, సిఐలు లక్షణమూర్తి, చంద్ర శేఖర్, పైడపునాయుడు, ఐటికోర్ ఎస్‌ఐ రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, తాగు నీరుకు ప్రాధాన్యత నివ్వండి

**అధికారులను ఆదేశించిన మంత్రి అమర్‌నాథ్**



**అనకాపల్లి, మే10, ప్రభాతవార్త**

గ్రామాల్లో రోడ్లు, మంచినీటికి అధిక ప్రాధాన్యత నివ్వాలని అనకాపల్లి శాసన సభ్యులు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి అమర్‌నాథ్ అధికారులకు ఆదేశాలు చేసారు. అనకాపల్లి మండలం మూలపేటలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్ నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక అయిన లబ్దిదారులకు వివిధ పథకాలకు సంభందించిన పేపర్లు అందజేసారు. అనంతరం ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నది లేనిది అడిగి తెల్సుకున్నారు. గ్రామంలో ప్రజా సమస్యలపై అడగగా అక్కడి ప్రజలు తమకు త్రాగనీరు కావాలని అలాగే గ్రామానికి 30 సంవత్సరాల నుండి సరైన రోడ్డు లేవని అంటు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. దింతో మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతు వెంటనే మూలపేట గ్రామానికి 2.3 రోజుల్లో మ ంచినీటి బోర్లు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. గ్రామంలో ప్రధాన మైన మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు చేరువగా ఉండి, వారి కష్ట సుఖాలులను తెల్సుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని అయన ప్రజలను కోరారు. మంత్రి వెంట వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నకు చెపుదాంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్**

**అనకాపల్లి, మే10, ప్రభాతవార్త**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్నకు చెపుదాం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి సమస్యలు తీర్చడమే తమ ప్రధమ కర్తవ్యమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష అన్నారు. భుదవారం కలెక్టర్ కార్యాలయంలో జగనన్నకు చెపుదాం కార్యక్రమంపై మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రవి సుభాష్ మాట్లాడుతు అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 18937 సమస్యలు తమ దృష్టికి రాగా వాటిలో 16441 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన 967 సమస్యలు పున పరిశీలన చేస్తున్నామని అన్నారు. అలాగే జిల్లా అధికార యంత్రాంగం చిత్త శుద్దితో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులును పరిష్కరించడానికి కృషి చేస్తున్నదని అన్నారు.

## వెన్నలపాలెం ఇళ్ల పట్టాల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్

**ఆర్డీఓతో ప్రత్యేకంగా సమావేశం**



**పరవాడ, మే10, ప్రభాతవార్త**

గడపగడపకు కార్యక్రమంలో వెన్నలపాలెంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ దృష్టికి వచ్చిన ఇళ్ల పట్టాల సమస్యపై అనకాపల్లి ఆర్డీఓ చిన్ని కృష్ణతో ప్రత్యేకంగా సమావేశమైనట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. బుధవారం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ క్యాంపు కార్యాలయంలో ఆర్డీఓ చిన్ని కృష్ణ, తహాశీల్దార్ ప్రకాశరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు, వెన్నల పాలెం గ్రామంలో ముఖ్య వైసిపి నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వెంటనే ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించాలని రెవెన్యు అధికారులకు కోరారని తెలిపారు.

## ఉపాది హామీ పథకంకు నిధులు పెంచాలి

**- సిఐటియు నాయకులు గణిశెట్టి**

**పరవాడ, మే10, ప్రభాతవార్త**




జాతీయ ఉపాధి హామి పథకం కు బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలంటు సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ అద ్యరంలో ఎండిఓ కార్యాలయంలో ఉపాది కూలీలతో ఆందోళన నిర్వహించారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో గణిశెట్టి మాట్లాడుతు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గడిచిన 9 సంవత్సరాల్లో 2లక్షల కోట్ల బడ్జెట నుండి 60లక్షల రూపాయాలకు బడ్జెట్‌ను తీసుకువచ్చి కేటాయింపు తగ్గించేసిందని అన్నారు. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అగిపోయాయని అలాటే కూలీలకు ఉపాది లేకుండా పోయిందని అన్నారు. వెంటనే బడ్జెట్‌లో నిధులు పెంచె విధంగా చర్యలు చేపట్టాలంటు ఎండిఓ హేమసుందరరావుకు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో వెంకటలక్ష్మి, భవాని, కొండమ్మ, పార్వతి, కళ్యాణి, వెంకటలక్ష్మి, నాగమణి, తదితరులుతో పాటు పరవాడ, వెన్నలపాలెం, భరిణికం, గొర్లివానిపాలెం ఉపాది హామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు తోడ్పాటు విజ్ఞాన శిబిరం



**గొలుగొండ మే 10, ప్రభాతవార్త**

విధ్యార్థులకు వేసవి విజ్ఞాన శిభిరం విధ్యకు తోడ్పాను అందిస్తుదని ఎంఇఓ కె సల్యనారాయణ అన్నారు. గొలుగొండ గ్రందాలయంలో మూడవరోజు కోనసాగుతున్న వేసవి విజ్ఞాన శిభరంను ఎంఇఓ సందర్సించి విధ్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కలిగించారు. కంబైండ్ స్థడీలో ఒకరికి ఒకరు తమ సందేహాలను వ్యక్తపరచుకోనే అవకాశం ఉంటుదన్నారు. అలాగే మఖ్యంగా గ్రందాలయాల్లో చరిత్రను తెలియజేసే విజ్ఞాన దీపికలు ఉంటాయని వాటిగూర్చి అధికారి తెలియజేయాలన్నారు. చిట్టికథలు, పురాణగాదలే తెలుసుకోవాలన్నారు. అనతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ శిబిరంలో పాల్గోనే విధ్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని విధ్యను అభ్యసించే విధానం అవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ అధికారి రాజుబాబు, ఏఎన్‌యం లక్ష్మీ, విధ్యార్థులు పాల్గోన్నారు.

## అంగనవాడీ కార్యకర్త పదవీవిరమణ

**గొలుగొండ మే 10, ప్రభాతవార్త**



పిల్లలకు అందిచిన సేవలే అంగనవాడీ కార్యకర్తలకు తగిన గుర్తింపు అని జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. చీడిగుమ్మల-1 అంగనవాడీ కార్యకర్త పి ఘాటీలు పదవీరమణ కార్యక్రమంలో పాల్గోని ప్రశంగించారు. సుధీర్ఘకాలం పాగు అంగనవాడీలో టీచర్‌గా పనిచేసి ఏంతో మంది పిల్లలను అంటలు నుండి ఓనమాలు నేర్పి పౌష్టిఅహారం అందించి సేవల్లో తరించారన్నారు. అంగనవాడీ కార్యకర్తగా 34 సంవత్సరాల పాటు ప్రజల సమాచారాన్ని ప్రభుత్వం అందిస్తు అనేక సేవలతో ఏళ్ళతరబడి పనిచేచారని అన్నారు. తమ ఊరు పిల్లలకు ఏప్పటికి అంగనవాడీ కార్యకర్తగా గుర్తు ఉండిపోరాని కోనియాడారు. అనతరం పదవీ విరమణ చేసిన కార్యకర్తను ఘంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, వైస్‌ఎంపిపి సుర్ల అధినారాయణ, చీడగుమ్మల వైస్ సర్పంచ్ కిససిరెడ్డి సత్యనారాయణ, సిడిపిఓ శ్రీగౌరి, నర్సీపట్నం ప్రాజెక్టు సిబ్బంది, బిపిఎ ప్రసాద్, గొలుగొండ, గుండుపాల సెక్టార్లు సూపర్‌వైజర్లు రాజేశ్వరి, అంగనవాడీ కార్యకర్తలు. యూనియన్ లీడర్ భ్రమరాంభ పాల్గోన్నారు.

## ట్యూబెక్టమీ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లపై అవగాహన

**అంగనవాడికేంద్రాలను సందర్శించిన సిడిపిఓ విజయకుమారి**



**కొయ్యూరు, మే10, ప్రభాతవార్త**

నలుగురైదుగురు పిల్లలుగల తల్లులకు టూబెక్టమీ విధానంపై ఫ్యామిలీఫ్లానింగ్ ఆపరేషన్లు చేసుకోవడంపై పిల్లలతల్లులకు సిడిపిఓ విజయకుమారి అవగాహన కల్పిస్తున్నారు. ఈమేరకు బుధవారం మండలంలోని లోద్దిపాకలు, కాకరపాడు, రొబ్బసింగి అంగనవాడికేంద్రాలను సందర్శించిన కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి ఈ మేరకు పిల్లలతల్లులకు వైద్యసిబ్బందితో రలిసి అవగాహన కల్పించే ప్రయత్నంచేసారు. అటుపై అంగనవాడికేంద్రాల ద్వారా బాలబాలికలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందుతున్నతీరును ఆరాతీసారు. కార్యక్రమంలో పలువురువైద్యసిబ్బంది, అంగనవాడికార్యకర్తలు, పిల్లలతల్లులు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే ఎఎంసి చైర్మన్ రాజులమ్మ ఆరాటం

**ఆమె స్థాయేంటో ప్రజలకుతెలుసు - మండల టిడిపి నేతల ఎద్దేవా**

**కొయ్యూరు, మే 10, ప్రభాతవార్త**



మాజీఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరిని విమర్శించడంద్వారా చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ తన ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారంటూ టిడిపి మండల ఎస్టీసెల్ ప్రధానకార్యదర్శి జంపా వెంకటరమణ, నేత లోతాసింహాచలం ఎద్దేవాచేసారు. గిడ్డిఈశ్వరిని విమర్శిస్తే తన స్థాయి పెరుగుతుందని వైసిపినేత ఎఎంసిచైర్మన్ రాజులమ్మ కలలు కంటున్నారని దుయ్యబట్టారు. రాజులమ్మ స్థాయి ఏంటో అందరికీ తెలుసునన్నారు. గతంలోఎన్ని పార్టీలుమారినా ఎటువంటి గుర్తింపురాక రాజులమ్మ సతమతమైపోతున్న తరుణంలో గిడ్డిఈశ్వరి చలవతోనే గుర్తింపు తెచ్చుకున్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ప్రజలకోసమే గిడ్డిఈశ్వరి పార్టీమారారని, వైసిపిలో ఉంటే ప్రజలకు ఏమీచేయలేమని ఆమె ముందేగుర్తించి, టిడిపిలో చేరారన్నారు. జగన్‌పాలనతో విసిగిపోయి ఇప్పుడు వైసిపినేతలను ప్రజలు తరిమికొడుతున్నారని, ఆ నేతలు కూడా ఏదోఒకరోజు పార్టీమారక తప్పదన్నారు. రాజులమ్మకు మద్దతు తెలపడానికి సొంతగ్రామంలో కూడా ఎవరూ ముందుకురాలేదని, అది ఆమె స్థాయి అన్నారు. ఎఎంసిచైర్మన్ రాజులమ్మ ఒక ఐరన్‌లెగ్ అన్నారు. గతంలో సిపిఐ, కాంగ్రెస్‌పార్టీలు కూడా రాజులమ్మ లెగ్‌కు బలయ్యాయన్నారు. రాజులమ్మ తక్షణమే డీలర్‌పోస్టు మరోమహిళకు అప్పగించాలని, లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపిమండలయూత్ లీడర్ స్వామినాయుడు, పాంగిభీమరాజు పాల్గొన్నారు.

## పదో తరగతి మండల టాపర్లకు రూ.15 వేలు స్కాలర్

**రెండోటాపర్‌కు కలెక్టర్ అందజేత-కలెక్టర్‌ను కలిసిన తోడుట్రస్టు**



**కొయ్యూరు, మే10, ప్రభాతవార్త**

పదోతరగతిలో ఏజన్సీలోని 11మండలాల్లో టాపర్లుగా నిలిచినవారికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున లోకులగాంధీ తోడుట్రస్టు ద్వారా పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ అందించనున్నట్టు లోకులగాంధీ తోడుట్రస్టు సభ్యులు తెలిపారు. ఈమేరకు బుధవారం పాడేరులో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసిన ట్రస్టుప్రతినిధులు లోకులకిరణ్‌మాస్టారు. సభ్యులు సంపరి శివకుమార్, అరిమెలరాజు, మచ్చలమంగతల్లి తదితరులు మాట్లాడుతూ-మండలంలోని రెండో టాపర్‌కు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ తనసొంతనిధులతో ట్రస్టుద్వారా ఆర్థికప్రోత్సాహమందించనున్నట్టు సభ్యులు తెలిపారు. ఈనెల20న పాడేరులో నిర్వహించనున్న ప్రత్యేకకార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ మండలటాపర్లకు స్కాలర్‌షిప్‌లతోపాటు ప్రశంసాపత్రాలు అందించనున్నట్టు ట్రస్టుసభ్యులు వివరించారు. వివరాలకై 9491907677, 8106450108 సెల్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతరకు 1400 మందితో భారీ పోలీస్ బందోబస్తు

## ఉత్సవాల్లో సిసి కెమెరాలతో ప్రత్యేక పోలీస్ నిఘా: పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- ఉత్సవాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఐదు రోజుల పాటు పాడేరు ఘాట్‌లో భారీవాహనాలకు అనుమతిలేదు :పాడేరు ఏఎస్పీ కె.ధీరజ్



పాడేరు,మే 10,ప్రభాతవార్త

ఈనెల 14,15.16తేదీల్లో జరగనున్న పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవాలు,రాష్ట్ర గిరిజన జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జాతర మూడు రోజుల పాటు 1400 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఉత్సవాలు శాంతియుతంగా జరిగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందో బస్తు చర్యలు తీసుకుంటున్నామని అల్లూరిజిల్లా పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్ వెల్లడించారు.బుధవారం పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఎస్పీ ధీరజ్ మాట్లాడారు.ఉత్సవాల్లో ఎటువంటి ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఉత్సవాల్లో సందర్భంగా పాడేరు అమ్మవారిఆలయం వద్ద ,సతకంపట్టు వద్ద ,కాలేజీ గ్రౌండ్ వద్ద ,అలాగే పాడేరు పట్టణ ముఖ్యకూడల్లో,రహదారుల్లో ప్రత్యేక సిసి కెమెరాలనే ఏర్పాటు చేసామని సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ ఎక్కడా ఎటువంటి ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకున్నామని ఎఎస్పీ ధీరజ్ తెలిపారు.పట్టణంలో ప్రతీ చోటా సిసి కెమెరాలతో ఉత్సవాల్లో నిఘా పెట్టామన్నారు.ఉత్సవాల్లో ట్రాఫిక్ నియమావళిని ప్రతీ ఒక్కరూ పాటించాలని ఎఎస్పీ సూచించారు.పాడేరు ఉత్సవాలకు పెదబయిలు,హుకుంపేట నుంచి వచ్చే వాహనాలను తలారిసింగి సిఎహెచ్‌స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో నిలుపుదల చేయాలన్నారు .పెదబయలు,హుకుంపేట నుండి చోడవరం,జి.మాడుగుల వెళ్లాలను కునే వాహనాలు అడారిమెట్ట నుంచి అడ్డుమండ మీదుగా వంతాడపల్లి చెక్‌పోస్టు మీదుగా వెళ్లాలని ఎఎస్పీ స్పష్టం చేసారు.జి.మాడుగుల నుంచి ఉత్సవాల నిమిత్తం వచ్చే వాహనాలు పాడేరు ఎస్టీ సేయింటెన్స్ స్కూల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో నిలుపుదల చేయాలన్నారు.జి.మాడుగుల నుంచి పెదబయిలు,హుకుంపేట,చోడవరం వెళ్లే వాహనాలు లగిశపల్లి,నక్కలపుట్టు,వంతాడపల్లి,అడ్డుమండ మీదుగా వెళ్లాలన్నారు.చోడవరం ఇతర మైదాన ప్రాంతాల నుంచి పాడేరు ఉత్సవాలకు వచ్చే వాహనాలు పాడేరు ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో ఉంచాలన్నారు.చోడవరం వైపు నుంచి జి.మాడుగుల వైపు వెళ్లే వాహనాలు నక్కలపుట్టు,లగిశపల్లి,సెయింటెన్స్ జంక్షన్ మీదుగా వెళ్లాలని ఎఎస్పీ ధీరజ్ తెలిపారు.చోడవరం వైపు నుంచి హుకుంపేట,పెదబయిలు వైపు వెళ్లే వాహనాలు వంతాడపల్లి నుంచి అడ్డుమండ మీదుగా వెళ్లాలని ఆయన సూచించారు.అలాగే ఈనెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ పాడేరు ఘాట్ రోడ్డులో పాడేరు లో భారీ వాహనాలను అనుమతులు లేవని ఎఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు.

### ఉత్సవాలకు వచ్చే భక్తులకు పోలీస్ సూచన

పాడేరు శ్రీ మోదకొండమ్మ జాతరకు సక్రమంగా జరిగేలా ఉత్సవాలకు భక్తులకు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్ విజ్ఞప్తి చేసారు.ఉత్సవాలకు వచ్చే భక్తులు ఉత్సవాల్లో జేబుదొంగలు ఉంటారని సెల్ ఫోన్లు,విలువైన వస్తువులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని ఎఎస్పీ సూచించారు.ఉత్సవాల్లో మీతో వచ్చే పిల్లలు తప్పిపోకుండా జాగ్రత్తలు పాటించాలని ఒక వేళ తప్పి పోయినా పోలీస్ కంట్రోల్ రూంలో సమాచారం ఇస్తే వెంటనే అప్రమత్తం అయి తప్పి పోయిన పిల్లలను వెతికి అప్పగించడం జరుగుతుందన్నారు.ఉత్సవాల్లో అనవసరంగా తిరిగి వాహనాలను సీజ్ చేస్తామని ఎఎస్పీ హెచ్చరించారు.వాహనాలను నిర్ధేశించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని ఎక్కడిపడితే అక్కడ పార్కింగ్ చేయరాదన్నారు.బైక్ దొంగలు ఉంటారని మీ వాహనాలకు లాక్ చేసుకొని పార్కింగ్ ప్రతేశంలో ఉంచాలన్నారు.మద్యంతాగి వాహనాలు నడపరాదని ప్రమాదాలకుగురికావదన్నారు.ఉత్సవాలకు వచ్చి తిరిగి మీ గ్రామాలకు వెళ్లేటప్పుడు సురక్షితంగా నెమ్మదిగా వెళ్లాలని ఎఎస్పీ సూచించారు.ఉత్సవాలకు వివిఐపిలు,మంత్రులు వచ్చినా వారికి అవసరమైన భద్రత కల్పించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని ఎఎస్పీ కె.ధీరజ్ తెలిపారు.ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా సహకరించాలని ఆయన సూచించారు.అనంతరం ఉత్సవాలకు వచ్చే భక్తులకు పోలీస్ శాఖ రూపొందించిన పోస్టర్‌ను ఎఎస్పీ ధీరజ్,పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్,పాడేర ఎస్ఐలు జి.లక్ష్మణరావు,రంజిత్ పాల్గొన్నారు.

# మహాయజ్ఞానికి అల్లూరి జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఆహ్వానం



పాడేరు, మే 10,ప్రభాతవార్త:

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పం మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అష్టోత్తర శక కుండాత్మక ఛండీ.రుధ్ర,రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ మహాలక్ష్మియజ్ఞం ఈనెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ విజయవాడలో ఉన్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు అత్యంత వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా దేవాదాయశాఖ అధికారి ఎస్.చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్దికి,రాష్ట్ర ప్రజల సంక్షేమం,శాంతి సౌభాగ్యాల కోసం నిర్వహించనున్న ఈ మహాయజ్ఞం తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుంచి అందరికీ హృధయపూర్వక ఆహ్వానం పలుకుతున్నామని ఆయన తెలిపారు.ఈ యజ్ఞం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయశాఖ కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ పర్యవేక్షణలో జరగనుందన్నారు.ఈ సందర్బంగా అల్లూరిసీతారామరాజు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ కు యజ్ఞానికి ఆహ్వానించామని చం ద్రశేఖర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరాజు,రామకృష్ణపరమహంస తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు డిగ్రీ కళాశాలలో ప్రధమ సంవత్సరం ప్రవేశానికి

## ఆన్‌లైన్ దరఖాస్తుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

## కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ చిట్టిబ్బాయి



పాడేరు,మే 10,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రధమ సంవత్సరం ప్రవేశానికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్టు పాడేరు డిగ్రీకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి పేర్కొన్నారు.డిగ్రీ ప్రధమ ఏడాది ప్రవేశానికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ సూచించారు.ఇతర వివరాల కోసం హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఎంపిసి-50, ఎంపిసిఎస్-50,బెబ్‌టెక్ -30,బిజెడ్‌సి50,బిజెడ్‌హెచ్ 60,సీడ్‌టెక్-30,హెచ్‌ఇపి-60,ఎస్‌పిఎల్ ఇంగ్లీష్-50,ఎస్‌పిఎల్ తెలుగు-50, జర్నలిజం-30,బికాం జనరల్-60,బికాంకంప్యూటర్ అప్లికేషన్-60 సీట్లకు ప్రవేశం ఉందని ప్రిన్స్‌పాల్ వివరించారు.ఆంధ్రాయూనివర్సిటీ పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూర విద్య ఈనెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ బిఎస్‌సి ప్రధమ సంవత్సరం వారికి ప్రాక్టికల్స్ క్లాసులు జరుగుతున్నాయని అలాగే ఈనెల 21,22వ తేదీల్లో ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ జరగనున్నాయని ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి తెలిపారు.

# ఉత్సవాలకు అమ్మవారి ఘటాలు సిద్ధం



పాడేరు,మే 10,ప్రభాతవార్త:

ఈనెల 12వ తేదీ పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి పుట్టిన రోజు అలాగే ఈనెల 14,15,16 తేదీల్లో జరగనున్న పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా అమ్మవారి ఆలయంలో ఉన్న ఘటాలను గుడివాడ ఆధ్యాత్మిక సేవా కమిటీ మహిళలు బుధవారం ఘటాలను కడిగి శుభ్రం చేసారు.అలాగే ఉత్సవాలకు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు స్వాగతం పలుకుతూ అమ్మవారి గుడిలో పలకు వెళ్లే ప్రదేశంలో వివిద రకాల రంగులతో ఆకర్షణీయంగా స్వాగతం.ముగ్గులను వేసారు.అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం తొలి రోజు ఈ ఘటాలను భక్తులు అమ్మవారి గుడి వద్ద నుంచి సతకం పట్టు వద్ద వరకూ శిరస్సుపై పెట్టుకొని ఊరేగింపుగా వస్తారు.ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ప్రధానకార్యదిర్శ కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ,సభ్యులు పర్యవేక్షణలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# బకులూరు,బాలారంలో 'మానమ్మకం నువ్వేజగన్'

## గడపగడపకూ వెళ్లిన మండల వైసిపిఅధ్యక్షులు జల్లిబాబులు

కొయ్యూరు, మే10, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని బకులూరు, బాలారం పంచాయితీల్లోని పాతబాలారం, డి.మల్లవరం గ్రామాల్లో వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి వైసిపిపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమపథకాలను వివరించారు. అలాగే గత టిడిపిపాలనలో జరిగిన అరాచకాలను ప్రజలకు వివరించారు. ఈ రెండు ప్రభుత్వాలలో ప్రజలకు మేలుచేసే ప్రభుత్వంగా ముద్రపడిన వైసిపిప్రభుత్వాన్ని మరలా తెచ్చుకోవాలని, జగన్‌ను మరలా సిఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బంటునాగేశ్వర్రావు, సచివాలయ గృహసారధులు బొడకసత్తిబాబు, గాదిరాజు రమణమ్మ, బాలారం యువజననాయకులు నాగులాపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు:



పాడేరు,మే 10,ప్రభాతవార్త:

ఈనెల 14,15,16 తేదీల్లో జరగనున్న పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవాల ఏర్పాట్లు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్లి సుబ్బారావు, అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర కమిటీ ప్రధానకార్యదర్శులు కొండబాబు,ప్రసాదనాయుడు,పాడేరు ఉప సర్పంచ్ రామునాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతున్నాయి.ఉత్సవాలు మరో మరో రెండు రోజులు మాత్రమే ఉండటంతో పాడేరు పట్టణంలో ఉత్సవ ఏర్పాట్లకు సంబందించిన పనులు చురుగ్గా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా పాడేరు పట్టణంలో పలు చోట్ల భారీ విద్యుత్ కటౌట్లు ఏర్పాట్లు చేస్తున్నారు.అలాగే పట్టణంలో ఉన్న అన్ని రహదారుల్లో ,పట్టణ పురవీధుల్లో విద్యుత్ లైట్లు,అలాగే ఎల్ఈడి బోర్డులు,భారీ విద్యుత్ కటౌట్లు ఏర్పాట్ల పనులు ఉత్సవ కమిటీ పర్యవేక్షణలో చురుగ్గా పనులు జరుగుతున్నాయి.అలాగే అమ్మవారి ఉత్సవ విగ్రహం,ఘటాలు,పాదాలు సతకం పట్టు వద్ద ప్రతిష్ఠించేందుకు పాడేరు మెయిన్ రోడ్డు లో భారీగా అందరూ ఆకర్షించే విధంగా సతకంపట్టును రూపొందిస్తున్నారు.బుధవారం సతకంపట్టు పనులను కమిటీ పర్యవేక్షించింది.అలాగే ఉత్సవాల్లో భాగంగా పాడేరు ప్రభుత్వ జూనియర్‌కళాశాల మైదానంలో జెయింట్ వీల్స్ ఏర్పాటు చేస్తున్నారు.ఈ ఏడాది ఉత్సవాల్లో విద్యుత్ కటౌట్లు,విద్యుత్ దీపాల ఏర్పాటు ప్రత్యేక ఆకర్షణీయంగా ఉండనుంది.ఉత్సవాలతో విద్యుత్ వెలుగులతో పాడేరు పట్టణం ప్రత్యేక శోభ సతంరించకోనుంది.

# రాష్ట్రదేవాదాయశాఖ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో మహాయజ్ఞం -ఈవో త్రినాధ్‌రావు

పెందుర్తి మే 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయధర్మాదాయ శాఖ నిర్వహణలో 12.5.2023 శుక్రవారం నుండి 17.5.2023 బుధవారం వరకు ఇందిరాగాంది మున్సిపల్ స్టేడియం విజయవాడ నందు అష్టోత్తర శతకుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మి మహ యజ్ఞము భారతీయ సంస్కృతి సనాతన ధర్మ పరిరక్షణ ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి సమస్త రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం పాడిపంటలు సమృద్ధి ప్రకృతి మాత అనుగ్రహం కోరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయధర్మాదాయ శాఖ ద్వారా 108 కుండమలతో చతురాగమయుతముగా గావించే మొట్టమొదటి మహయజ్ఞము వైఖానసం పాంచరాత్రం శైవం, ధైవం ,వైదిక, స్మార్తం అనే నాలుగు ఆగమములతో యజ్ఞములు ,హోమములు మరియు వీరశైవము తంత్రసారము గ్రామ దేవత ఆరాధన చత్తాద శ్రీవైష్ణవము అనే నాలుగు ఆగమముల ప్రకారము జపపారాయణములు నిర్వమిస్తూ ప్రజాసంక్షేమము కోసం హోమం చేస్తున్న మహోన్నత మైన యజ్ఞం ఇది. ఈ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గా సింహచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.త్రినాధ్‌రావు తెలియజేశారు. శాఖపరంగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్ని చర్యలు చేపడుతున్నామని ఈ మహయజ్ఞానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయశాఖ మంత్రి కోట్టు .సత్యనారాయణ దంపతులు దీక్షాధారణ చేయునట్లుగా వివరించారు. ఈ ఐదు రోజుల మహయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఉదయము పూజలు అభిషేకాలు హోమాలు జరుగుతాయని సాయంత్రం వేళలో వివిధ ప్రముఖ దేవస్థానాల స్వామివారి ఉత్సవమూర్తులుకు కల్యాణోత్సవాలు పీఠాధిపతులు అనుగ్రహ భాషనాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహజస్తున్నామని వివిరించారు. ఈ మహ యజ్ఞన్ని భక్తులు వేలాదిగా తరలివచ్చి యజ్ఞమును వీక్షించి తీర్థమును యజ్ఞ ప్రసాదమును స్వీకరించి తరించవలసిందిగా దేవాలయశాఖ తరపున కోరుతున్నమని సింహచలం దేవస్థానం ఈవో వి.త్రినాద్‌రావు తెలియజేశారు.

# రాష్ట్రాభివృద్దికి మహాయజ్ఞం

## : ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, మే10, ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్దికి, ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అస్టోత్తర శతకుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యాల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞమని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 12నుండి 17వ తేదీ వరుకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు అత్యంత వైభవంగా జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రజలు శాంతి, సౌభాగ్యాల కోసం నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలమూలలు నుండి అందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయ కమిషనర్ రాము సత్యనారాయణ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతీ రోజు ఉదయం మండప పూజలు, కలశారాధనలు, అభిషేకాలు, హోమాలు, సాయింత్రం స్రిద్ద దేవాలయాల స్వామి వార్లకు కళ్యాణోత్సవం నిర్వహిస్తామని ఈ మహాయజ్ఞానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి యజ్ఞ ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఇందుకు సంభందించిన ఆహ్వానపత్రికను ఈఓ అల్లు జగన్నాధం ఎమ్మెల్యే నాగిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు యాజమాన్యం వెంటనే కొత్త జీతాలు చెల్లించాలి



గాజువాక, మే10, ప్రభాతవార్త.

విశాఖ ఉక్కు శ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు ఉక్కు యాజమాన్యం వెంటనే కొత్త జీతాలు చెల్లించాలని డిమాండు చేస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎపీ మినిమమ్ వేజ్ బోర్డు పూర్వపు డైరక్టర్ బొడ్డు పైడిరాజు మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం ఉక్కు నిర్వాసితు కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉక్కు కర్మాగారంలో యాజమాన్యం సంఘటిత, అసంఘటిత కార్మికులు నిర్వాశితులు హక్కులను కోత పెడుతున్నారు అని కార్మికులు సంక్షేమం కోసం శ్రామిక సంఘం దశల వారీగా ఉక్కు యాజమాన్యం పై ప్రత్యక్ష పోరాటానికి సిద్దం కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.విశాఖ ఉక్కు శ్రామిక సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు.కార్యక్రమంలో కరణం సత్యారావు, ఎన్.మహాలక్ష్మీనాయుడు, బాలాజీ, మామిడి అప్పారావు, పంచదార్ల పెంటారావు, కొయ్య వెంకటరమణ, అసిరియ్య, బి.చిన్నరెడ్డి, కోటి, సోమేశ్వరరావు, రెడ్డి, నాయుడు, ముత్యాలు, మురళీకృష్ణ, అంగదేముడు, పంచదార్ల అప్పలరాజు, ఎం.రమణ, పేర్ల నూకరాజు, వి.సన్యాసిరావు, జి.నూకరాజు, జె.జాన్, డి.ఆనంద్, ఎం.లక్ష్మీ, కె.రమణమ్మ, భారతి, విజయ్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఎండలతో రోడ్లు నిర్మానుష్యం

## : ఉక్కపోతతో అల్లాడుతున్న జనం

రాజవొమ్మంగి, మే 10, ప్రభాతవార్త

ఇప్పటివరకూ వర్షాలతో కాస్తంత ఊరట చెందిన జనానికి భానుడు విశ్వరూపంతో హడలిపోతున్నారు. ఎండలతో రోడ్లన్నీ మద్యాహ్నా సమయంలో నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండతో బాటు ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు విలవిలాడారు. మద్యాహ్నాం ఒంటి గంట నుండి సాయంత్రం ఐదు గంటలు వరకూ జనాలు ఇళ్ళకే పరిమితమైనారు.

# పర్యాటక కేంద్రాలకు పోటెత్తిన పర్యాటకులు

## - వంజంగి మేఘాల కొండకు, కొత్తపల్లి జలపాతం వద్ద కిక్కిరిన పర్యాటకులు

## - వేలసంఖ్యలో పర్యాటకులు రాక

పాడేరు, ,ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాడేరు మండలం వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి పర్యాటకులు రావడంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. వంజంగి వెళ్లే రహదారి పొడవునా వందలాది వాహనాలు బారులు తీరాయి. దీంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పర్యటకులు వంజంగి కొండ ప్రాంతంలో ఇచ్చే ప్రకృతి అందాలైన మేఘాల అందాలు అలాగే కొండల మధ్య నుంచి తెల్లవారుజామున ఉదయించే సూర్యుడు కాంతి కిరణాలు అద్భుతంగా కనిపించడంతో పర్యాటకులు తన్మయం చెందుతున్నారు. అంతేకాకుండా మేఘాల అందాలను, సూర్యుని కాంతి కిరణాలను సెల్ కెమెరాలతో బంధిస్తూ ఆ అందాలను సెల్ఫీలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఎంజాయ్ చేశారు. వేకువజామునే వంజంగి కొండపైకి చేరుకుంటేనే మేఘాలతో పాటు సూర్యడు ఉదయించే సమయంలో ఆకాశం పసుపు పచ్చగా మారడంతో పాటు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ పర్యాటకుల మనస్సు దోచుకూంటూ వారిని కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు వింత అనుభూతి పొందుతూ మళ్లీమళ్లీ రావాలంటూ వారి అభిప్రాయాలను ఎంతో సంతోషంగా తెలియజేస్తున్నారు.వంజంగి మేఘాల కొండపై మేఘాలు విడిచినా ఆ ప్రదేశంలో కనిపించే కొండలు దీవులు మాదిరిగా కనిపిస్తూ పర్యాటకులను మరింత కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండను ఆదివారం ఒక్క రోజే వేలాది మంది తరలివచ్చారు.రెండవ శనివారంతో పాటు ఆదివారంకలిసి రావడంతో వంజంగి మేఘాల కొండను తిలకించడానికి పర్యాటకులు పోటెత్తారు. దీంతో వంజంగి రహదారి అంతా వాహనాలు రాకపోకలతో కిక్కిరిసిపోయింది. అంతేకాకుండా పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న టిఫిన్, భోజన హొటల్స్ రదీ ్దగా మారాయి. ఇదిలా ఉండగా మరో పర్యాటక ప్రదేశం అయిన జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని తిలకించడానికి పర్యాటకులు ఆదివారం పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు కొత్తపల్లి జలపాతం చూసేందుకు బారులు తీరడంతో జి.మాడుగుల -చింతపల్లి ప్రధాన రహదారి వాహానాలతో రద్దీగా మారింది. పర్యాటలకు కొత్తపల్లి జలపాతం సందర్శించడానికి ఆదివారం ఒక్క రోజే 2వేల మంది పర్యాటకులు రికార్డు స్థాయిలో రావడం గమనార్హం. కొత్తపల్లి జలపాతం ప్రదేశంలో ఏ మూల చూసినా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉన్న అన్ని పర్యాటక ప్రదేశాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయి రద్దీగా ఉన్నాయి. దీంతో అల్లూరి జిల్లా ఏజెన్సీ అంతా పర్యాటకులతో సందడిగా మారింది.

# ఆంధ్రా ఊటీ లంబసింగి మంచు అందాలు అద్భుతం

## - చెరువులవేలంకు పర్యాటకుల తాకిడి

## - పాలసముద్రం తిలకించడానికి రాష్ట్రాల నుంచి తరలివస్తున్న పర్యాటకులు

## - ప్రకృతి సమతూల్యంతో లంబసింగికి ప్రత్యేక ఖ్యాతి



పాడేరు, ప్రభాతవార్త

ఆంధ్రా కాశ్మీర్‌గా ఖ్యాతి చెందిన లంబసింగికి పర్యాటకులు తాకిడి విపరీతంగా పెరిగిపోతూ ఉంది. శని, ఆదివారాల్లో అయితే వీకిండ్ టైం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లంబసింగి అందాలను తిలకించడానికి వందలాదిగా తరలివస్తూ ఉన్నారు. విశాఖపట్నం నుంచి నర్సీపట్నం మీదుగా సుమారు 135 కిలో మీటర్లు దూరంలో లంబసింగి ఉంటుంది. ఈ ప్రయాణంలో సుమారు 35 కిలో మీటర్లు వరకూ ఘాట్ రోడ్డు ఉంటుంది. లంబసింగి తిలకించడానికి వచ్చే పర్యాటకులకు ఘాట్ రోడ్డు ప్రయాణం వింత అనుభూతిని ఇస్తోంది. వంపులు తిరిగే ఘాటఖ్ మధ్ యలో ఉన్న కొండలు ఎత్తైన పర్వతాలు కనువిందు చేస్తూ అందరినీ ప్రకృతి అందాలు ఆహ్వానం పలుకుతుంటాయి. ఘాట్ రోడ్డు ప్రయాణం ఎంతో ఆహ్లాదకంగా ఉంటూ వస్తూ లంబసింగి వచ్చేసరికి ఒక్కసారిగా కాశ్మీర్ కొండల్లో వచ్చేసామా అంటూ మంచు దర్శనం ఇస్తోంది. లంబసింగి ఆంధ్రా కాశ్మీర్‌గా పేరు తెచ్చుకుంది. లంబసింగి ప్రయాణం పర్యాటకులకు వింత అనుభూతిని ఇవ్వడమే కాకుండా మనస్సులను కట్టిపడేస్తుందంటే నమ్మండి. లంబసింగి వచ్చిందటే కాశ్మీర్‌ను తలదన్నేలా చలి వేస్తూ మంచు కురుస్తూ స్వాగతం పలికే మంచు అందాలు వర్ణణాతీతం. కొత్తగా పెళ్లయిన జంటలు.. ప్రేమ జంటలు లంబసింగి అందాలు తిలకిస్తూ ఎంజాయ్ చేయడానికి వచ్చివెళుతుంటారు. హానీమూన్ వెళ్లాలంటే ఊటీ, కొడైకెనాల్ ఇతర పర్యాటక ప్రదేశాలు వెళ్లే వారికి అంబసింగి అందాలు విడిది బాగుంటుందని ఈ ప్రాంతాన్నే ఎన్నుకుంటున్నారంటే లంబసింగి అందర్నీ ఎంత ఆకర్షించిందో అర్థం చేసుకోవచ్చు. శీతాకాలంలో ప్రతీరోజూ కురుస్తున్న మంచు అందాల నుంచి ఆకాశం నుంచి వచ్చే సూర్య కిరణాలు చూపరులను కట్టిపడేస్తున్నాయి. విశాఖ సముద్ర మట్టానికి 3,600 కిలోమీటర్లు ఎత్తులో లంబసింగి ఉంటుంది. రెండు చిన్న కొండల మధ్య ఉండే లంబసింగి గిరిజన గ్రామంలో ఈ కొండ కొండలు మద్య నుంచి వచ్చే చల్లటి గాలులు వలన ఆ ప్రాంతంలో మేఘాలను ఉండకుండా చేస్తాయి. దీంతో ఆ ప్రదేశం అంతా చల్లటి వాతావరణంగా మారిపోతూ ఉంటుంది. లంబసింగి ప్రాంతంలో గుపంపులగా ఉంటే చెట్ల వలన తేమ ఎక్కువగా ఉండటంతో ప్రకృతి సమతూల్యత ఉంటుందని శాస్త్రవేత్తలు అభిప్రాయం. ప్రకృతి సమతూల్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చల్లగా అతిచల్లగా వాతావరణం ఉంటుందని చెబుతారు. సైబీరిన్స్ వేవ్స్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో దీనివలన వచ్చే గాలులు ఎక్కువ చలిగా ఉంటాయని సై ంటిస్టులు చెబుతుంటారు. ఈ ప్రదేశానికి వెళ్లి చూస్తే వింత వాతావరణం దర్శనం ఇస్తుంటుంది. లంబసింగికి ఇంత ప్రకృతి అహ్లాధకరమైన వాతావరణం రావడానికి ప్రకృతి సమతూల్యత వలనే సాధ్యం అయింది.

చెరువులవేలం: లంబసింగికి మూడు కిలో మీటర్లు దూరంలో చెరువుల వేలం గ్రామం ఉంది. ఆ గ్రామం కొండపైకి ఎక్కితే అద్భుత అందాలు జియోగ్రాఫీ చానల్‌లో లేదా డిస్కవరీ చానల్స్‌లో చూసే విధంగా సాక్షాత్తు మన కల్లముందే కనిపించడం వింత అనుభూతికి గురౌతారు. గ్రాఫిక్స్ చేసినట్టుగా పాలసముద్రం అక్కడ సాక్షాత్కరించబడతాయి. మంచుమేగాలు తాకుతున్నట్టుగా కనిపించే చెరువులవేలం పర్యాటకులకు మరింత అనుభూతినిస్తుంది. ఈ చెరువుల వేలం గ్రామంలో కనిపించే పాలసముద్రం అందాల దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు ఆ గ్రామానికి ఉదయం మూడు, నాలుగు ంటలకే అక్కడకు చేరుకుంటారు. మంచు అందాలు పాలసముద్రం దృశ్యాలను ఆస్వాదించడానికి పర్యాటకులు బారులు తీరుతుంటారు. చెరువుల వేలం పాలసముద్రం చూడటానికి వచ్చె పర్యాటకులకు స్థానికంగా కొన్ని రీసార్ట్స్, హోటళ్లు ఉన్నా అవి చాలకపోవడంతో గుడారాలను సైతం అద్దెకు అందుబాటులో ఉంచుతుంటారు.

మంచు మేఘాలు తాకుతున్నట్టుగా కనిపించే చెరువులవేలం పర్యాటకులను మరింతగా ఆకర్షిస్తుంది. కనుచూపు మేరలో కమ్ముకొని ఉన్న మంచు మేఘాలు మరింతగా పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. అంబసింగికి ఆరు కిలో మీటర్లు దూరంలో తాజంగి ఉంది.

ఈ రిజర్వాయర్ చూడటానికి అంబసింగి వచ్చే పర్యాటకులు ఇక్కడకు ఖచ్చితంగా వచ్చి వెళతారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా జిప్‌వే పర్యాటక శాఖ ఏర్పాటు చేసింది. రిజర్వాయర్ ఒక చివరి నుంచి మరొక చివరి వరకూ జిప్ వే ఏర్పాటు చేయడంతో పర్యాటకులు జిప్‌వేలో పర్యాటకులు గాల్లో తేలుతూ సెల్ఫీలు తీసుకుంటూ గాల్లో విహరించేలా వింత అనుభూతిని పర్యాటక శాఖ ఇక్కడ ఏర్పాటు చేసింది.పర్యాటకులకు చెరువుల వేలంతో పాటు రిజర్వాయర్‌పై జిప్‌వే అదనపు అనుభూతిని ఇస్తుంది. అంతేకాకుండా పర్యాటకులను ఆకర్షించే విధంగా ధింసా నృత్యాలు కూడా ఏర్పాటు చేస్తూ పర్యాటకులు ఎంజాయ్ చేసేలా అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఉంటాయి. లంబసింగి గ్రామంలో వేసివిలో కూడా 20 డిగ్రీలు ఉష్ణోగ్రత దాటదంటే ఎంత శీతలంగా ఉంటుందో అర్ధ ం చేసుకోవచ్చు. లంబసింగి గ్రామాన్ని గతంలో అక్కడ స్థానికులు కొర్రబయలు గ్రామంగా కూడా పిలుస్తుంటారు.

కొర్రబయలు పేరుతో పిలవడానికి ఒక దొంగకధ కూడా ఇక్కడ ప్రచారంలో ఉండేదని అంటుంటారు. శీతాకాలంలో అంటే ఈ సీజన్‌లో జీరో ఉష్ణోగ్రత కూడా నమోదు అయిన సందర్భాలు ఉన్నాయి. గతంలో లెక్కల ప్రకారం సుమారు మూడు వందల మంది ఉండే అంబసింగి గ్రామంలో వేలాది మంది పర్యాటకులు వచ్చివెళుతుంటారు. ఈ ప్రాంతంలో బోగీ పండగలా ప్రతీ రోజూ మంటలు వేసుకుంటూ చలికాగుతూ ఈ ప్రాంతానికి వచ్చె పర్యాటకులు స్థానికులు సేదతీర్చుకుంటారు. ఈ ప్రాంతంలో నిత్యం చలిమంటలు వేసుకుంటూ ఎక్కడి పడితే అక్కడే కనిపిస్తూ ఉంటారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెల వరకూ పర్యాటకులు లంబపసింగి వచ్చి వెళుతూ ఉంటారు. పర్యాటకులు సీజన్ అయిపోతే రాకపోకలు బంద్ చేయడంతో లంబసింగి గ్రామం బోసుపోతుంటుంది. లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరగడంతో ఉపాధి అవకాశాలు స్థానిక గిరిజనులకు వస్తున్నందున వలసలు తగ్గిపోయాయనే చెప్పాలి.

## ఉషు వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన శాప్ డైరెక్టర్



చోడవరం, మే 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం గ్రామంలో గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, అనకాపల్లి క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు విశాఖపట్నం ఉషు అసోసియేషన్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని శాప్ డైరెక్టర్ జొన్నాడ శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. అలాగే ముఖ్య అతిథిగా విశాఖపట్నం కోచ్ ఆర్.వెంకటేష్ హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఉషూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు మంచి ఆరోగ్యం అలాగే భవిష్యత్తులో ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని అందరూ క్రమశిక్షణతో నేర్చుకోవాలని జొన్నాడ శ్రీనివాసరావు, వెంకటేష్ తెలియజేశారు. అనంతరం క్రీడాకారులకు ఉడకబెట్టిన పౌష్టికాహారం కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రోత్సాహకులుగా ఆంధ్రప్రదేశ్ ఉషు అసోసియేషన్ ప్రెసిడెంట్ బాపిరాజు జనరల్ సెక్రటరీ మోహనముత్యాలరావు అనకాపల్లి క్రీడా అధికారి సూర్యారావు ఈ క్యాంప్ కావలసిన అవసరాలు తీరుస్తామని తెలియజేశారు. గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ మాట్లాడుతూ గణేష్ డిఫెన్స్ అకాడమీ ద్వారా 2014 నుండి ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని తద్వారా గ్రామీణ బాల బాలికలకు ఆత్మరక్షణ విద్యలు మంచి ఆరోగ్యం వచ్చే విధంగా కృషి చేస్తున్నామని ఈ శిక్షణ శిబిరం జూన్ 10వ తారీఖు వరకు కొనసాగుతుందని అనంతరం ధృవపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

## 29 నుంచి శ్రీమన్నారాయణ అష్టాక్షరీ మహాయాగం

చోడవరం, మే 10, ప్రభాతవార్త



చోడవరంలో గల శ్రీ వేద నారాయణ ఆశ్రమం ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి జూన్ ఒకటో తారీకు వరకు నేపాల్ దేశం ముక్తినాథ్ క్షేత్రంలో చోడవరంనకు చెందిన శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్యులు వారి ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ అష్టాక్షరీ మహాయాగం నిర్వహిస్తున్నామని బుధవారం నిర్వాహకులు పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా సీతారామాచార్యులు మాట్లాడుతూ హిమాలయ పర్వతశ్రేణుల్లో నేపాల్ దేశంలో పవిత్ర గండకీ నదీ తీరాన సాలగ్రామ శిలలు లభ్యమయ్యే ప్రాంతంలో ముక్తీ నారాయణ క్షేత్రమైన ముక్తీనాథ్‌లో అష్టాక్షరీ మహామంత్ర క్షేత్రంగా దివ్యదేశంగా స్వయంవ్యక్త క్షేత్రంగా విరాజిల్లుతున్న ముక్తి నారాయణ క్షేత్రంలో తపస్సు, జపం, అనుష్టానం, యజ్ఞం, భాగవత ప్రవచనం, అన్నదానం గండకీ నదీ స్నానం, పితృకార్యం విశేష ఫలితాలు కలిగింపజేస్తుందని పురాణ ఇతిహాసాల ద్వారా తెలియబడుతున్నదన్నారు. గండకీ క్షేత్ర దర్శనం దుర్లభమైన ఈ రోజుల్లో, నాలుగు రోజులు పాటు యాగం నిర్వహించుకునే భాగ్యాన్ని శ్రీ వేదనారాయణ ఆశ్రమానికి అనుగ్రహించిన ముక్తీ నారాయణునికి శతకోటి వందనాలు తెలిపారు. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో భక్తులకు విజ్ఞప్తి చేస్తూ నేపాల్ దేశంలో విరాజిల్లుతున్న శ్రీముఖి నారాయణ క్షేత్రంలో శ్రీ వేదనారాయణ ఆశ్రమం వ్యవస్థాపకులు కేశవస్వామి పాద సేవకులు శ్రీమాన్ సుదర్శనం సీతారామాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో జరుగు ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు, ఆసక్తి కలిగిన భక్తులు స్వయంగా సంప్రదించాలని కోరారు.

## మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



మాడుగుల, మే 10, ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో మృతి చెందిన మాడుగుల మాజీ సర్పంచ్ వివి రమణ భౌతికకాయం వద్ద బుధవారం చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, జిల్లా వైసీపీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ నివాళులర్పించారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాను మాడుగుల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రమణ అందించిన సేవలను గుర్తుకు తెచ్చుకుని అంకితభావం గల కాంగ్రెస్ కార్యకర్తగా నాయకునిగా ఇటు పార్టీకి అటు గ్రామానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. పట్టుదలగల వ్యక్తిగా ఏదైనా అనుకుంటే సాధించే వ్యక్తిగా ఎస్‌పి ఎన్.టి.ఆర్‌తో ఈ ప్రాంత ప్రజలు సుపరిచితులైన ఆయన మృతి తీరనిలోటని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడైన ఈ ఎంపీపీ బి.రామధర్మజాను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కొమ్మాది తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 10, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, ఆదేశాల మేరకు 11కెవి నిర్వహణ కారణంగా 12న శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు 33/11 కెవి కొమ్మాది ప్రాంతాల ఫీడర్లలో కొమ్మాది జం., శ్రీనివాస్ నగర్, సాయిరామ్ కాలనీ, జీవీసీ లేఅవుట్, టీచర్స్ లేఅవుట్, అన్నపూర్ణా నగర్, జీవీసీ రాజు లేఅవుట్, రిక్షా కాలనీ, ప్రశాంతి నగర్, దేవిమెట్ట గ్రామం, ఓజోన్ వ్యాలీ రోడ్, ఓజోన్ వ్యాలీ బ్లాక్స్, జన చైతన్య లేఅవుట్, కెటి 1 కాలనీ, కెటి 2 కాలనీ, కెటి 3 కాలనీ, నవోదయ పాఠశాల ప్రాంతం, బక్కన్నపాలెం, ఎన్టీఆర్ కాలనీ, లచ్చిరాజు లేఅవుట్, కొమ్మాది గ్రామం, సేవానగర్, దేవి మెట్ట, సూర్యాపేవర్, డికెరిక రాజు లే అవుట్, రిక్షా కాలనీ, సాయిరామ్ కాలనీ, శ్రీనివాస్ నగర్, ఎస్‌టిబిఎల్, వైభవ్ నగర్, ఏయు టీచర్స్ లేఅవుట్, జీవీసీ లేఅవుట్, కొమ్మాది, హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కొమ్మాది ఆపరేషన్ ఏఈఈ వై.సురేష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినోత్సవం

పీఎం పాలెం, మే 10, ప్రభాతవార్త



ప్రపంచ నర్సెల దినోత్సవం సందర్భంగా మే 6 నుండి మే 11 వరకు ఫ్లోరెన్స్ నైటింగేల్ 203వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్ నందు జరుగు కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ముఖ్య దేవి ప్రారంభించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నంజలి ఘటించారు. అనంతరం డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ రోగికి రోగం నయం చేయడం లో వైద్యులతో సమానంగా నర్సింగ్ సిబ్బంది సేవలు అందిస్తారని తెలియచేశారు. మొన్న కోవిడ్ విపత్తు సమయంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ధైర్యంగా సేవలు అందించి తమ మంచి మనసును చాటారు. అనారోగ్యంతో వచ్చిన రోగికి అనుసరించాల్సిన వైద్య సేవ అందించి ప్రతీ రోగికి తమ కుటుంబ సభ్యునిగా భావించి నిస్వార్థంగా సేవలు అందిస్తూ రోగి ఆరోగ్యం కాపాడటంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. అనంతరం వివిధ నర్సింగ్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న వారికి పోటీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ నర్సింగ్ విభాగాధిపతులు, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి. జగదీశ్వర రావుని నర్సింగ్ కళాశాల యాజమాన్యం సన్మానం చేయడం జరిగింది. పలు నర్సింగ్ కళాశాల కన్వీనర్లు, కార్యదర్శులు, కోశాధికారులు, విద్యార్థులు నాగభూషణం పాల్గొన్నారు.

## రాజన్నదొర రాజీదొర అయిపోయారు : ఆదివాసీ జెఎసి



చింతపల్లి, మే 10, ప్రభాతవార్త

ఉపముఖ్యమంత్రి రాజన్నదొర రాజీదొర అయి పోయారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ ముట్టడంరాజుబాబు, కార్యదర్శి సొనియాగంగరాజు, జిల్లా కన్వీనర్ రామారావు దొర అన్నారు. బుధవారం చింతపల్లి గిరిజన భవన్‌లో వారు విలేఖర్లతో మాట్లాడుతూ రాజన్నదొర తన నియోజకవర్గమైన సాలూరు లో పలసమాదులవల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, రోజు గడపకముందే వారి వల్లనే అభివృద్ధి జరుగుతుందని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని, రాజన్నదొర రాజీ దొరగా మారారని అన్నారు. గతంలో బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కల్పించవద్దని గట్టిగా మాట్లాడి మంత్రి హోదాలో నాలుగు జిల్లాల్లోగల బోయవాల్మీకులను మాత్రమే కలుపుతారని ప్రకటించిందంతో రాజన్నదొర రాజీదొర అయిపోయారనుకొన్నామన్నారు. ఆదివాసీలకు ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తుందని, ఆ సమస్యలను పరిష్కరించవలసిన ప్రతినిధులైన ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు వంతపాడటం దుర్మార్గమని, భూబదలాయింపు నిషేధ చట్టం అమలు కావడం లేదని తెలిసి కూడా ప్రజాప్రతినిధులు మాట్లాడం లేదని, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వాల్మీకి, బగత, గౌడ ఉపకులాలను తీసివేసివుందని, గిరిజనేతరులకు ప్రభుత్వం వెబ్‌సైట్‌లో ఒకటిన్నర సెంట్ల భూమి ఇవ్వలన్నప్పుడు గానీ, పీసా చట్టానికి వ్యతిరేకంగా జిల్లాలో హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణం చేయాలని మంత్రిమండలి నిర్ణయం తీసుకొన్నప్పుడు గానీ ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడకుండా ఆదివాసీలను ఒప్పించడానికి ప్రయత్నాలు చేయడం విచారకరమన్నారు. బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని గతంలో తెదేపా ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రం ఒప్పుకోలేదని, అలాగే ఇప్పుడు కూడా కేంద్రం ఒప్పుకోదని, ప్రతిపక్షాలు, ఆదివాసీ సంఘాలు ప్రభుత్వం మీద నిందలు వేస్తున్నాయని ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడడం సరికాదన్నారు. అప్పుడు చంద్రబాబుకు, మోడీకి పడలేదు కాబట్టి వ్యతిరేకించి ఉండవచ్చు, ఇప్పుడు జగన్‌కు మోడీకి సంబంధాలు బాగానే ఉన్నాయన్న విషయం ఆదివాసీ ప్రజాప్రతినిధులకు బాగా తెలుసునని, అసెంబ్లీ తీర్మానాన్ని పార్లమెంట్ ఆమోదిస్తే ఎంత పెద్ద ప్రమాదం ఉంటుందో ఊహించుకోవాలని భయపడుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు గిరిజన సలహా మండలిలో వ్యతిరేక తీర్మానం ఎందుకు చేయలేకపోతున్నారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జెఏసి నాయకులు గాం వెంకటరమణ, తెదేపా చింతపల్లి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు తెదేపా నాయకులు కిముడు అప్పారావు, మఠ్య భాస్కర్‌రావు, మత్సి మంగ్గు పాల్గొన్నారు.

## గడపరాయి గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ దురియా పుష్పలత



చింతపల్లి, మే10, ప్రభాతవార్త

గ్రామంలోని రహదారులు ఉన్నప్పుడే ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. బుధవారం ఆమె పంచాయితీలోని గడపరాయి గ్రామంలో మహత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో (ఎన్ఆర్ఇజిఎస్) భాగంగా రూ.4,73,083 వ్యయంతో మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందన్నారు. వార్డు మెంబరు లింగబాబు, టెక్నికల్ అసిస్టెంట్ ప్రతిమ భారతి విఆర్‌పిలు శాంతి, పల్లవి, వాలంటీర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటంతోనే హైడ్రోపవర్ ప్రాజెక్టు ఆపుదాం

### గిరిజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంటు చిన్నయ్యపడాల్

చింతపల్లి, మే 10, ప్రభాతవార్త



నేడు జరిగే ఛలో కలెక్టరేట్‌కి కదులుదాం అని గిరిజన సంఘం అల్లూరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు బాధిత గ్రామాల గిరిజనులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటమే మన ముందున్న మార్గమని వేరే మార్గం లేదని అన్నారు. నేడు జరిగే ఛలో కలెక్టరేట్‌కి ప్రధానమైనటువంటి అంశాలు, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే రాష్ట్ర ప్రభుత్వ తీర్మానాన్ని రద్దు చేయాలని, జీవో నెం.3కి చట్టబద్ధత కల్పించి 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని, అల్లూరు జిల్లాలో చింతపల్లి కొయ్యూరు అనంతగిరి మండలాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని రద్దు చేయాలని, కాఫీ రైతులకు 2018 నుండి 2022 వరకు 60 కోట్ల నిధులు గిరిజన రైతులకు ఇవ్వాలని ప్రధానమైన డిమాండ్లతో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా హాజరుకావాలని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్. హైడ్రో పవర్ ప్రాజెక్టు బాధితులు గూడెపు రాజు రామకృష్ణ చిన్నరాజు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కళ్యాణమస్తు వైఎస్ఆర్ షాదీ తోఫా



భీమునిపట్నం, మే 10, ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా కార్యక్రమంలో భాగంగా నూతనంగా వివాహం చేసుకున్న వధూవరులకు రాష్ట్ర వ్యాప్తంగా 4536 మంది లబ్ధిదారులకు రూ.38.18కోట్లు నేరుగా అకౌంట్‌లోకి వేయడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలీ జోన్ జీవిఎంసి 2వ వార్డ్ సత్యనారాయణ పేట మార్కెట్ వీధిలో నాలి మోహన్‌రావు, అరుణకుమారి ద్వితీయ పుత్రిక తేజ, కుమార్ దంపతులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా కింది నేరుగా రూ.50వేలు అకౌంట్లో వేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జననేత జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా పేదలు కుటుంబాలో వెలుగుని నింపారని హర్షం వ్యక్తం చేసి జగనన్నకు, ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి 2వ వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాద వెంకటేష్, బిసి సెల్ కార్య దర్శి తెడ్లాపు అప్పలరాజు, శ్రీసత్యనారాయణ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సరగడ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డీ, సరగడ శివ అంజనేయ రెడ్డీ, చెట్ల ఎల్లయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్‌కు నియామక పత్రం

భీమునిపట్నం, మే 10, ప్రభాతవార్త




భీమిలి మండలం, మజ్జివలస 1 పంచాయితీలో అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉండటంతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో పెదబాబు సూచనలతో గొల్ల శారాదాంబకి అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా అంగన్వాడీ టీచర్‌గా నియామిక పత్రం అందజేయడం జరిగింది. ఈ నియామక ప్రక్రియ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు, దాకమర్రి సర్పంచ్ చెల్లూరి పైడప్పుడు, మజ్జివలస సూపర్ సర్పంచ్ తుపాకుల అప్పలరాజు, సీనియర్ నాయకులు అక్కరమాని రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో కొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం

పద్మనాభం, మే 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, పాండ్రంగి పంచాయతీ లోని కురపల్లి, మునివానిపేట, సామయ్యవలస, కురపల్లి కాలనీలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని పద్మనాభం సబ్‌స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.జగన్ మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 12న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 33/11కేవీ బోని సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు, చెట్టు కొమ్మలు తొలగించుటచే విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున సంబంధిత గ్రామాల ప్రజలు విద్యుత్ అంతరాయంపై సహకరించాలని పద్మనాభం సబ్‌స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.జగన్మోహన్ రావు తెలిపారు.

## భవన యాజమానులతో కమిషనర్ సమావేశం



నర్సీపట్నం, మే 10, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన మెయిన్‌రోడ్డు విస్తరణ నేపథ్యంలో భవన యాజమానులు, దుకాణదారులతో మున్సిపల్ కమి షనర్ కనకారావు బుధవారం సమావేశం నిర్వహించారు. యాజమానుదారుల సందేహాలను కమిషనర్ నివృత్తి చేశారు. మున్సిపల్ పాలకవర్గం భవన యాజమానులకు ఏం న్యాయం చేసిందని ప్రశ్నించారు. చట్ట పరిధిలోనే విస్తరణ కార్యక్రమం చేపట్టామని కమిషనర్ బదులిచ్చారు. రోడ్డు విస్తరణ టీడీఆర్ బాండ్లు చట్ట ప్రకారం జరు గుతాయన్నారు. ఇదిలా ఉండగా సమావేశంలో దుకాణదారులు వాకౌట్ చేసి నిరసన కార్యక్రమం చేప ట్టారు. రోడ్డు విస్తరణ 100 అడుగులు కాకుండా 80 అడుగులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 80 అడుగుల విస్తరణ చేసినట్లయితే టీడీఆర్ బాండ్లకు సైతం అందరం ఒప్పుకుంటామని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్కు అసలు గుర్తింపు లేదని ఆరోపించారు. విస్తరణకు మరొకసారి ఆలోచించాలని డిమాండ్ చేశారు.

## నర్సీపట్నంలో భవన యజమానుల ఆందోళన

నర్సీపట్నం, మే10, ప్రభాతవార్త




నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన భవన యజమానుల సమావేశాన్ని దుకాణదారు లు వాకౌట్ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డు విస్తరణ 100 అడుగులు కాకుండా ఎనభై అడుగులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 80 అడుగుల విస్తరణ చేసినట్లయితే టీడీఆర్ బాండ్లకు సైతం అందరం ఒప్పుకుంటామని పేర్కొన్నారు. మాస్టర్‌ప్లాన్‌కు అసలు గుర్తింపు లేదని ఆరోపించారు. విస్తరణకు మరొకసారి ఆలోచించాలని డిమాండ్ చేశారు.

## యలమంచిలి సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

## పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ



యలమంచిలి, మే 10, ప్రభాతవార్త

పరవాడ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఎలమంచిలి పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం డిఎస్పి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ఈ ప్రాంతమంతా కంపెనీలతో ఉండటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలపై పూర్తి నిఘా ఏర్పాటు చేస్తాన ని తెలియజేశారు. ఎటువంటి సంఘటనలో జరగకుండా ప్రశాంతంగా ఉంటే ఇంకా ఎక్కువగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని దీనికి అందరూ సహకరించాలని తెలిపారు. యలమంచిలి పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తరచూ బ్యాంకు దగ్గరలో చోరీలు జరుగుతుండడంతో ప్రత్యేకంగా మెయిన్ రోడ్డుపై ఉన్న షాపుల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. యలమంచిలి హైవే సమీపంలోనూ రైల్వేస్టేషన్ ఉండడంతో అప్పుడప్పుడు చోరీలు జరిగే అవకాశం ఉన్నందువలన దీనిపై కూడా దృష్టి సారిస్తానని తన సిబ్బందికి సూచనలు తెలియజేస్తానని తెలియజేశారు. కోడిపందాలు గుండాటలు జోదం గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ ఇటువంటి పూర్తిగా నిషేధమని ఎక్కడైనా ఈ ఆటలు జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రధానంగా శాంతిభద్రతల పైన దృష్టి సారిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సన్నీ బాబు పాల్గొన్నారు.

## నాణ్యమైన ప్రభుత్వ సేవలందించేందుకు జగనన్నకు చెబుదాం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 10, ప్రభాతవార్త

ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ సేవలందించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాం కోసం రాష్ట్ర ప్రభుత్వం 1902 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసిందని చెప్పారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో మార్పులు, చేర్పులు చేయడం జరిగిందన్నారు. 1902 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ముఖ్య మంత్రి కార్యాలయంలో అధికారులు సమస్యను నమోదు చేసి సంబం ధిత అధికారికి సమాచారం అందిస్తారని చెప్పారు. వాటిపై రంపచోడవరంలో సోమవారం, చింతూరు లో బుధవారం, పాడేరులో శుక్రవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. స్పం దనలో 1300పై చిలుకు ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. భూ సమస్యలు, తాగునీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. సమస్యల పరిష్కారంలో సక్రమంగా స్పందించని అధికారులపై ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నిర్థిష్టమైన గడువులోగా సమస్యలు పరిష్కారానికి జిల్లా స్థాయి, మండల స్థాయిలో అధికారులతో విచారణ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కరించని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని చెప్పారు. వంద ఫిర్యాదులను రీ ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. సుమోటాగా తీసుకుని జనన ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సచివాయలం సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ఎక్కువ శాతం పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు లేవని జనన ధృవీకరణ పత్రాలు జారీ చేసి ఆధార్ కార్డులు లేని సుమారు 24 వేల మంది పిల్లలకు జిల్లాలో ఆధార్ కార్డులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆధార్ కార్డు వలస లబ్దిదారులకు లభించే లబ్ధి వారి ఖాతాలకు నేరు జమ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పథకాల అమలు విషయంలో సచివాలయ కార్యాదర్శులు సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు రూ.22 కోట్ల మేరకు బిల్లులను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. రోడ్డు, విద్యుత్తు, పారిశుద్ధ్యపు పనులు ఇతర నిర్మాణాలకు ఉపాధి హామీ పథకం అను సంధానం చేస్తున్నామని అన్నారు. జిల్లాలో 2327 సెల్ టవర్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఎయిర్‌టెల్ 137, రిలయన్స్ 608, బిఎస్ఎన్ఎల్ 1580 టవర్లు నిర్మిస్తున్నారని అన్నారు. సెల్‌టవర్ల నిర్మాణాలు 19 నెలలో పూర్తి చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. గంజాయి సాగు నిర్మూలనలో భాగంగా 10 వేల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలకు ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి మండలాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మరో 13 వేల ఎకరాల్లో కాఫీ విస్తరణకు చర్యలు చేపట్టామన్నారు. 16 వేల ఎకరాల్లో కాఫీ పునరుద్ధరణ పనులకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. కాఫీ సర్సరీలు పెంపకానికి కాఫీ బోర్డు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆయా నిధులతో 52 కాఫీ సర్సరీలు పెంపకం చేపట్టడం. జరిగిందని చెప్పారు. 40 వేల కేజీల పాలీ బ్యాగులను రైతులకు సరఫరా చేయడం జరుగుతోందన్నారు. 1 కోటి 80 లక్షల కాఫీ మొక్కలను రైతులకు అందిస్తామన్నారు. పసుపును పూర్తి స్థాయిలో ఆరబెట్టడం వలన రైతులకు గిట్టుబాటు ధర అందుతుందన్నారు. గిట్టుబాటు ధర అందించడానికి వ్యాపారులతో సమావేశం నిర్వహించి తగిన ధర అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి పథకాలు, రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ.70 కోట్ల 40 లక్షల బిల్లులు విడుదల చేసిందని చెప్పారు. మరో రూ.100 కోట్లతో తాగునీటి పథకాలు, రోడ్లు, వంతెనలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని చెప్పారు. రాజమండ్రి నుండి విజయనగరం వరకు 516ఇ జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు మంచి ధరలు అందిస్తున్నామన్నారు. పాడేరుకు బైపాస్ రోడ్డు మంజూరైందన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని 62 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 128 మంది వైద్యులను కేటాయించామని గత ఆరు నెలలో 75 మంది వైద్యులను నియమించడం జరిగిందని చెప్పారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరుకాకపోతే ఫిర్యాదు చేయాలన్నారు. కెజిహెచ్ ట్రైబల్ సెల్ను బలోపేతం చేయడం జరిగిందన్నారు. కెజిహెచ్ వైద్య సేవలు పొందడానికి ట్రైబల్ సెల్ వైద్యులు డా.సంపత్ 8790368568, డా.సాయి కిరణ్ 94941 51960 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు. పూర్తి స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించామన్నారు. అరకు వ్యాలీ, పాడేరు, చింతపల్లి ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాకు రక్త నిల్వలు అవసర ఎక్కువగా ఉందన్నారు. రక్తదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. సిఆర్పిఎఫ్ అధికారులు 38 యూనిట్లు రక్తదానం చేశారని అన్నారు. జిల్లాకు 13140 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇళ్లకు రూ.28కోట్లును లబ్దిదారుల ఖాతాకు జము చేసారని అన్నారు. మరో రూ.12 కోట్లకు ఎఫ్ఓలు జనరేట్ చేయడం. జరిగిందని అన్నారు. రెండు నెలలో ఐదు వేల ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయడానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. గృహా నిర్మాణాల యూనిట్ రేట్ మరో 50వేల పెంచడానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు.

## భారత్ ఉద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలి : ఏఐటీయూసీ జిల్లా కో-కన్వీనర్ అమర్



పాడేరు, మే 10,ప్రభాతవార్త

సాక్షర భారత్ ప్రోగ్రాంలో పనిచేసిన గ్రామ కో-ఆర్డినేటర్లకు ఉపాధి అవకాశం కల్పించాలని వారికి బకాయి ఉన్న తొమ్మిది నెలల వేతనాలు చెల్లించాలని పాడేరులో గల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అల్లూరి సీతారామరాజు జిల్లా కో-కన్వీనర్ అమర్ పాల్గొని మాట్లాడుతూ 2010లో సాక్షర భారత్ ప్రోగ్రాం ప్రారంభమై దానిలో 20 వేల పైబడి గ్రామ కోఆర్డినేటర్లు, మండల కో-ఆర్డినేటర్లు సేవలు అందించడం జరిగిందని అక్షరాస్యత మెరుగుదల కోసం, పంచాయితీ మండల ఆఫీసులలో వివిధ రకాల సేవలందించడం 2018 వరకు జరిగిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు పాదయాత్రలో సాక్షర భారత్ ఉద్యోగులకు అందరికి ఉపాధి అవకాశం కల్పిస్తానని వారికి ఉన్నటువంటి బకాయి వేతనాలు కూడా చెల్లిస్తానని ముఖ్యమంత్రి పాదయాత్రలో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. 4సం.ల కాలం పూర్తయినప్పటికీ వారికి బకాయి ఉన్న తొమ్మిది నెలల జీతాలు చెల్లించలేదని వారికి ఎటువంటి ఉపాధి అవకాశం కూడా కల్పించకుండా వాళ్ళని గాలికి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని తక్షణమే వీరికి బకాయి జీతాలు, వారికి ప్రభుత్వ శాఖలలో పదో తరగతి అర్హతతో కూడిన ఉపాధి అవ కాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలానే సాక్షర్ భారత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ 20వేల మంది పైబడి ఉన్న గ్రామ కో-ఆర్డినేటర్లుతో పాటుగా మండల కోఆర్డినేటర్లు కూడా ఎనిమిది సంవత్సరాలు విధులు నిర్వహించగా గ్రామ సమన్వయకర్తలు ఇచ్చినటువంటి రిపో ర్టులు ఆధారంగా మండల సమన్వయ కర్తలు పైస్థాయి అధికారులకు రిపోర్టులు సమర్పించడం జరిగిం దని ఇలాంటి పరిస్థితుల్లో 502 మంది మండల కో-ఆర్డినేటర్లని ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం మెమో జారీ చేయటం జరిగిందని అన్నారు. కానీ గ్రామ సమన్వయకర్తలకు ఎటువంటి ఉపాధి అవకాశం కల్పించకుండా అర్హత లేదు అనే కారణంతో మమ్మల్ని నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. కనుక తక్షణమే గ్రామ సమన్వయకర్తలుగా ఉన్న ప్రతి ఒక్కరిని కూడా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనేక మార్లు ప్రజాప్రతినిధుల్ని, అధికారులని కలిసి వినతి పత్రాలు అందజేసినప్పటికీ మా పట్ల ఇంత చిన్నచూపు చూడ్డం సరికాదని మండిపడ్డారు. న్యాయం చేయని పక్షంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలకు సంసిద్ధం అవుతామని తెలియజేశారు. సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సాక్షర భారత్ ఉద్యోగుల సంఘం జిల్లా స్థాయి కమిటీని ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కో-కన్వీనర్ అమర్ నేతృత్వంలో ఎన్నిక చేయడం జరిగిం దని అన్నారు. నూతన జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కొర్రా నూకరాజు, జె.వనజ, సహాయ కార్య దర్శులుగా జగదీశ్వరి, కె.రాంబాబు, ఉపాధ్యక్షులు ఎం.అప్పలరాజు, టి.నీలకంఠం, కోశాధికారి ఎస్. కృష్ణారావు, సభ్యులు ఎం.నాగేష్, కె.గాసి, టి.సత్యనారాయణ, సోధనోలను ఎన్నిక కాబడ్డారని తెలిపారు.

## మంత్రి బూడి ముత్యాలనాయుడును కలిసిన వీసం కొప్పిశెట్టి

### జిల్లా కమిటీల ఏర్పాటుపై చర్చ



నక్కపల్లి, మే 10, ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామాత్యులు బూడి ముత్యాలనాయుడును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో మంత్రి అతిధి గృహం దేవరాపల్లి మండలం తారువాలో జిల్లా విద్యార్థి విభాగపు (వైకాపా) అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా హరిబాబును మంత్రి బూడి ముత్యాలనాయుడు అభినందించారు. ఈ మేరకు కొప్పిశెట్టి హరిబాబు మండలాల వారీగా కమిటీలు, జిల్లా కమిటీల ఎంపిక విషయమై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కమిటీ విషయమై పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో చర్చించి నియామకాలు చేపట్టాలని సూచిం చారు. అనంతరం వీసం రామకృష్ణ మంత్రి ముత్యాలనాయుడును ఘనంగా సత్కరించారు. మండలానికి సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## సుందరీకరణకు మున్సిపల్ వాటర్ వాడడం సమంజసమా?

యలమంచిలి, మే 10, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ కాంప్లెక్స్ నుండి స్టేషన్ వరకు గ్రీన్ సేనరీగా మార్చేందుకు దీంతోపాటు సన్యాసమ్మ చెరువు స్మశాన వాటికలో సుమారు 15 లక్షల ఖర్చుతో స్టైల్ ఫామ్ మొక్కలను నాటి పట్టణానికి సుందరీ కరణ చేస్తున్నారు. కానీ 15 లక్షల కాంట్రాక్టరుకి ఇచ్చి మొక్కలు నాటే సమయంలో వాటర్ సప్లై మాత్రం మున్సిపల్ వాటర్ ట్యాంక్ మున్సిపల్ వర్కర్‌తో పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రక్క కాంట్రాక్టర్ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని అధికారులు చెబుతున్నా మరి మున్సిపల్ ట్యాంకరు మున్సిపల్ వర్కర్ ని వినియోగించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నార్ధకంగా మారింది. మున్సిపల్ అధికారులు ఎప్పటికైనా మున్సిపల్ ట్యాంకర్‌ను మున్సిపల్ కార్మికులను ప్రజలకు పట్టణ ప్రజలకు ఉపయోగపడేలా ఉపయోగించాలి గాని కాంట్రాక్టర్లకు ఉపయోగపడేలా ఉపయోగించరాదని పలువురు కోరుతున్నారు.

### వెంగాపురం మాజీ సర్పంచ్
## స్వర్గీయ గుల్లిపల్లి అప్పలనాయుడి విగ్రహావిష్కరణ



**బొబ్బిలి/బలిజిపేట, మే 10 ప్రభాతవార్త :** బలిజిపేట మండలం, వెంగాపురం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ స్వర్గీయ గుల్లిపల్లి అప్పల నాయుడి విగ్రహాన్ని కుటుంబ సభ్యులు సర్పంచ్ జి.అమ్మడమ్మ, ఎంపీటీసీ జి.మురళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శీను), శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొబ్బిలి ఎమ్మెల్యే స్థానిక శాసనసభ సభ్యులు అలజంగి జోగారావులు నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డి తిరుపతినాయుడుని పరామర్శించిన బొత్స



**సాలూరు, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని బాగువలసలో నివాసం ఉంటున్న మాజీ జడ్పీటీసీ రెడ్డి తిరుపతి నాయుడు కొంతకాలంగా అనారోగ్యం పాలవడంతో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. బుధవారం ఉదయం మామిడిపల్లిలో మండల అధ్యక్షుడు సువ్వాడ తౌడు విగ్రహాన్ని బొత్స చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం బాగువలస బొత్స సత్యనారాయణ, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కలిసి వెళ్లి రెడ్డి తిరుపతినాయుడు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మక్కువ జడ్పీటిసి వాసునాయుడు, పార్టీ ప్రెసిడెంట్ రంగునాయుడు, వైస్ ఎంపీపీ రెడ్డిసురేష్, కేశవ పాల్గొన్నారు.

## సంపత్ వినాయక స్వామిని దర్శించుకున్న కోళ్ల



**శృంగవరపుకోట, మే 10 ప్రభాతవార్త :** ఎస్.కోటలోని బర్మాకాలనీలో బుధవారం నిర్వహించిన శ్రీసంపత్ వినాయక స్వామి ఆలయ నాల్గవ వార్షికోత్సవం వేడుకలలో భాగంగా ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్(దంపతులు) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈమేరకు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కోళ్ల దంపతులుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి కోళ్ల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగేళ్ళగా సంపత్ వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు ఈసందర్భంగా కోళ్ల దంపతులు ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసి గొర్లె కన్నతల్లి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. కిరణ్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీను పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పీఎం కిసాన్ లబ్ధి పొందడానికి
## రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి



**పాచిపెంట, మే 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ లబ్ధిదారులకు ఆధార్ మోడ్ పేమెంట్స్ మాత్రమే ఇవ్వడానికి నిశ్చయించిన ప్రస్తుత తరుణంలో అర్హులై ఉండి పిఎం కిసాన్ పొందడానికి రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో బుధవారం పొలంవలస గ్రామంలో రైతు సదస్సు ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతులకు 90శాతం రాయితీపై చిరుధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తుందని కాబట్టి కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. పత్తి పంటలో వరుసల మధ్య ఖాళీలు ఎక్కువగా ఉంటాయని గడ్డి మొలిచే అవకాశం ఉందని కాబట్టి అపరాలు లేదా చిరుధాన్యాలతో అంతర పంటలు వేసుకోవాలని అలాగే పత్తి పంట చుట్టూ రెండు వరుసలలో జొన్న లేదా సజ్జలు నాటుకోవాలని అక్కడక్కడ నేల చిక్కుడు విత్తనాలు నాటుకున్నట్లయితే రసం పీల్చు పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎలు లక్ష్మణ్, రాకేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం



**దత్తిరాజేరు, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని ఇంగిలాపల్లి గ్రామంలో మంచినీటి కోనేరుకు వెళ్లేందుకు పంచా యతీ నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వైసీపీ నాయకులు గర్బాపు శ్రీనివాసరావు అన్నారు. ఈ రోడ్డు వల్ల రైతులకు పొలాలకు వెళ్లేందుకు చాలా ఉపయోగపడుతుందన్నారు. పొలంలో పండించే పంటలను ఇంటింటికి తెచ్చేందుకు రహదారి ఉపయోగపడుతుందన్నారు. ఈ రోడ్డు వేయడం వల్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఎస్సీ కోలనీకి పైపులు ద్వారా నీరు వెళ్లకపోవడంతో ట్యాంక్ ద్వారా నీరు అందించడం జరుగుతుందన్నారు.

## ఆలయ నిర్మాణానికి 30 వేలు విరాళం అందజేసిన ఆనంద్



**నెల్లిమర్ల, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని అలుగొలులో నూతనంగా నిర్మిస్తున్న పైడిమారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నెల్లిమర్ల మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ 30 వేలు విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ విజయనగరం పార్లమెంటరీ అధికార ప్రతినిధి గేదెల రాజారావు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి రాజప్పన్న, గురాన అసిరినాయుడు, అలుగోలు మాజీ ఎంపీటీసీ కురిమినేని దివాకర్, అలుగోలు పార్టీ అధ్యక్షులు ఆల్తి బాబురావు, మత్స బోజి చక్రపాణి, కెల్ల నారాయణఅప్పలనాయుడు, వార్డు మెంబర్ కొంచాడ గొల్ల బాబు, కెల్ల పాపారావు, నెల్లిమర్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొమ్మిడి రాము పాల్గొన్నారు.

## గోబడ్డిలో చేరండి స్వయం ఉపాధిని పొందండి




**విజయనగరం, మే 10 (ప్రభాత వార్త) :** గోబడ్డిలో చేరండి స్వయం ఉపాధిని పొందండంటూ గోబడ్డి యాప్ ప్రతినిధులు పంచాడ నర్సింగరావు, శివకుమార్ ,రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం విజయనగరం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో గోబడ్డి ఆన్‌లైన్ యాప్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. గృహ, ఆఫీసు అవసరాలకు ఏవిధమైన సర్వీస్‌కైనా చిరునామా, గోబడి యాప్ అని గోబడ్డి ప్రతినిధులు తెలియజేశారు. హోం సర్వీసెస్ ఆఫీస్ సర్వీసెస్ కొరకు విజయనగరంలో మొట్టమొదటిసారిగా ఆన్లైన్ యాప్ గో బడ్డీ యాప్ అందుబాటులో ఉందన్నారు. గోబడ్డి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్‌లో ఉచితంగా డౌన్లోడ్ చేసుకొని వినియోగదారులు తమ గృహ ఆఫీసు అవసరాల కోసం ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, ఏసీ మెకానిక్, హౌస్ కీపింగ్, డ్రైవర్ల కొరకు ఆర్డర్ చేసిన వెంటనే సంతృప్తికరమైన పైకంతో సేవలు అందించబడతాయన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ అందుబాటు ధరలలో మీ ఇంటి వద్దకే వచ్చి సర్వీస్ అందించబడునని తెలిపారు. నమ్మకమైన సర్వీసులు అందుబాటు ధరలలో శిక్షణ పొందిన లోకల్ టెక్నీషియన్స్‌తో ఇవ్వబడునని తెలిపారు. గోబడ్డి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. గోబడ్డీ సంస్థలో ఆన్లైన్లో తమ ఇంటి వద్ద ఉంటూ ఖాళీ సమయంలో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు పెయింటర్లు, ఏసీ మెకానిక్స్, డ్రైవర్స్ మరియు హౌస్ కీపింగ్ వర్కర్స్ కావలెను కోరారు. ఈ అవకాశాన్ని విజయనగరంలో గల నిరుద్యోగులు అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గోబడ్డి యాప్‌లో ఉపాధి పొందడానికి, గృహ, ఆఫీస్ సర్వీసెస్ పొందడానికి 9347785705 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## స్కిల్ హబ్‌తో ఉపాధి అవకాశాలు

### ఎమ్మెల్యే అప్పలనరసయ్య



**గజపతినగరం, మే 10 ప్రభాతవార్త :** స్కిల్ హబ్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ఉండాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఇక్కడ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .విద్యార్థులు ఎంతో ఖరీదైన ఈ కోర్సులను ఉచితంగా అభ్యసించి మంచి ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. మన ప్రాంతంలో మంచి పరిశ్రమలు లేకపోవడంతో, ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లో ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా విద్యార్థులకు ఆయా విభాగాలకు సంబంధించి శిక్షణ ఇవ్వగలిగితే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధ్యాపకులకు సూచించారు. ఆ విధంగా ఆయా కోర్సులకు సంబంధించి విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, ఎంపీడీవో పప్పు సుదర్శనం ,తహసిల్దార్ ఎం.అరుణ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, రెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు పరిపాలన కోసం
## రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు



**గుర్ల, మే 10 ప్రభాతవార్త :** చంద్రబాబు పరిపాలన కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. మండలం లో మాన్యపురిపేట గ్రామం లో టిడిపి చేపట్టిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా కిమిడి నాగార్జున ముఖ్య అతిధిగాపాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలన లోనే గ్రామాలు అభివృద్ధి జరిగిందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన జరిగిందన్నారు. పాలకులు ప్రజలు జీవనప్రమానాలు పెరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. విద్యుత్ చార్జీల పెంపు, నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుదల పై ప్రజలకు వివరించారు. అనంతరం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన పలువురిని కండువలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన కల్లూరి శ్రీను, అప్పల రాజు, మామిడి శ్రీను, రెడ్డి నారాయణరావుతో పాటు పది కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చనమళ్ళ మహేష్, మండల అప్పలనాయుడు, శంకర రావు, అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

## లేగదూడల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



**గరివిడి, మే 10 ప్రభాతవార్త :** లేగదూడలు సంరక్షణలో పశు పోషకులు పశుసంవర్ధకశాఖ అధికారులు సూచనలు పాటించాలని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ వై.వి.రమణ కోరారు. లేగదూడలు పెంపకంలో పాడి రైతులు సంపూర్ణ మిశ్రమ దాణాను వినియోగించుకోవాలన్నారు. కృత్రిమ గర్భదారణ ఇంజక్షన్లు పశువైద్యశాలల్లోనూ, రైతుభరోసా కేంద్రాల్లోనూ అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని దుమ్మెద గ్రామంలో లేగదూడల ప్రదర్శన జరిగింది. 40 మంది పాడి రైతులు లేగదూడలను ఈ ప్రదర్శనలో ప్రదర్శింప చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశుసంవర్ధకశాఖ జెడి మాట్లాడుతూ పశు పోషణతోనే పాడిరైతుల బతుకు చిత్రం మారుతుందన్నారు. పాడి పరిశ్రమ రైతు కుటుంబాల్లో ఆర్థిక స్థితి మార్చే అవకాశం ఉన్న దృష్ట్యా పాడి పరిశ్రమపట్ల శ్రద్ధ కనబరచాలన్నారు. సంపూర్ణ మిశ్రమ దాణా, కేవలం ఆడదూడలు జన్మించ గలిగే కృత్రిమ గర్భదారణ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్న నేపథ్యంలో సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.శ్రీనివాస్ కృత్రిమ గర్భదారణకు సంబంధించి ధరలు చెల్లింపు, పరిహారం వంటి అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామచంద్రరావు, డిఆర్‌డిఎ సిఈఒ డాక్టర్ దామోదరరావు, దుమ్మెద సర్పంచ్ జమ్ము రామునాయుడు పాల్గొన్నారు.

## లైన్‌మేన్ శివ కుటుంబానికీ ఎమ్మెల్సీ సురేష్ బాబు పరామర్శ



**నెల్లిమర్ల, మే 10 ప్రభాతవార్త :** ఎలక్ట్రికల్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదం కారణంగా మృతి చెందిన నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేటకి చెందిన స్వర్గీయ మద్దిల శివ కుటుంబ సభ్యులను శాసన మండలి సభ్యులు డాక్టర్ పివివి సూర్య నారాయణ రాజు (సురేష్‌బాబు) బుధవారం పరామర్శ చేశారు. శివ అకాల మరణం చాలా విచారకరమని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కష్టకాలంలో అండగా ఉంటామని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బూత్ ఇన్‌ఛార్జిలు పార్టీ కోసం కష్టించి పని చేయాలి

### – కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం మే 10 (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీలో కష్టించి పని చేసిన బూత్ ఇన్‌ఛార్జ్‌లకు భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని కురుపాం నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మండలంలోని మూడో నెంబర్ క్లస్టర్ పరిధిలో గల 23 మంది బుత్ ఇన్‌ఛార్జీల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ తమ తమ బూత్ పరిధిలో గల కొత్త ఓటర్లను నమోదు చేయించడం ఓటర్లు జాబితాలో తొలగించిన పేర్లను గుర్తించడం ప్రతిరోజు పరిశీలించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోల్ మేనేజ్మెంట్ ఆర్గనైజేషన్ పోలూరు శ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జ్ కిల్లక దాసు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రక్త దానం చేయండి




**విజయనగరం కార్పొరేషన్, మే 10 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కెనరా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ సంయుక్త కార్యదర్శి తాలాడ రవికుమార్ కోరారు. కెనరా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ 73వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రక్తదాన శిబిరం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు అశోక్ నాయక్, ఎం.శివ, అప్పలనాయుడు, భాస్కర్, మనోజ్, పవన్, జి.శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు



**గుర్ల, మే10 ప్రభాతవార్త :** అక్రమ ఇసుకను తరలిస్తున్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరిబాబు నాయుడు బుదవారం తెలిపారు. కోట గంద్రేడు సమీపంలో లారీ తనికీ చేయడానికి ఆపడంతో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఇసుకతో ఉన్న లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆయనతో పాటు కానిస్టేబుల్ అప్పలరాజు ఉన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 11 మే 2023

### సామాన్యుల సమస్యలు విన్నవించుకునేందుకు
## జగనన్నకు చెబుదాం ఓ చక్కని వేదిక

### విలేకరుల సమావేశంలో కార్యక్రమ లక్ష్యాలను వివరించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అత్యున్నత స్థాయిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటివద్ద నుంచే ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలపై సమస్యలుంటే టోల్ ఫ్రీ నెం.1902కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సంబంధిత సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చని అన్నారు. సమస్యలు పరిష్కరించిన తర్వాత కాల్ సెంటర్ ప్రతినిధి స్వయంగా ఫోన్ చేసి సంబంధిత ఫిర్యాదుదారు నుంచి అభిప్రాయాన్ని కూడా సేకరించే బృహత్తరమైన కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అభివర్ణించారు. ఈ వేదికను ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉద్దేశాలు, లక్ష్యాలను కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, జేసీ మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి వివరించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పందనకు ఇది మరింత మెరుగైన రూపమని, సేవల విస్తృతికి ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జరిగే స్పందన యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాం అనేది స్పందన 2.0గా పరిగణించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుక వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను నియమించామని చెప్పారు. 1902కు ఫోన్ చేయటం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలకు, సంక్షేమ పథకాలు, ఇతర వ్యక్తి గత స్థాయిలో ఉండే ఎలాంటి సమస్యనైనా చెప్పుకోవచ్చని స్పష్టం చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ప్రత్యేక వైఎస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్టు) ఐడీ వస్తుందని, దాని సహాయంతో ఎప్పటికప్పుడు మెసేజ్ల రూపంలో ఫిర్యాదు తాలూక అప్ డేట్స్ వస్తాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు :** ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించేందుకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ వివిధ దశల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన కల్పించే తీసుకొనే చర్యల గురించి వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయి శిక్షణల అనంతరం, సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి దశలో ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించటంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించేవిధంగా తర్ఫీదు అందిస్తామని వివరించారు.

**పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందం :** ఫిర్యాదుల అందిన తర్వాత వాటి పరిష్కార దశను కనుక్కునేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక ఆడిట్ టీంను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో జిల్లా పరిషత్ సీఈవో, ప్రత్యేక ఉప కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారి, ఒక డిప్యూటీ తహశీల్దార్, మెడికల్ అధికారి ఉంటారని వివరించారు. పర్యవేక్షణాధికారులుగా సీపీవో, సాంకేతిక విభాగం నుంచి ఒక అధికారి వ్యవహరిస్తారని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుకలను తనిఖీ చేసిన డిఇఓ



**మక్కువ, మే 10 ప్రభాతవార్త :** బుధవారం మండలంలో జిల్లా విద్యాశాఖాధికారి నిమ్మక ప్రవీణ్ కుమార్ మక్కువ ఎంపీపీ ఎస్.స్కూల్‌లో ఉన్న జగనన్న విద్య కానుకలు నిల్వలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ చేసిన అనంతరం విద్యా కానుకలు నిల్వలపై అధికారులను ఆరా తీసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఏపీవో శంకరరావు మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.


## ప్రభుత్వ కళాశాలను కాపాడుకుందాం

### – ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పిలుపు



**గజపతినగరం, మే 10 (ప్రభాత వార్త) :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గత వైభవాన్ని కోల్పోతుందని, మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా పని చేద్దామని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాల పనితీరు, ఫలితాలపై కళాశాల అధ్యాపకులు, గజపతినగరం, గొండపల్లి మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో ఈ కళాశాలలో ప్రవేశాలు లభిస్తే చాలు అన్న పరిస్థితి నుంచి ప్రవేశాల కోసం ఎదురు చూడడం బాధాకరమైన పరిస్థితి అన్నారు. ఈ పరిస్థితి అధిగమించి కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఆదిశగా మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ వంతు సహకారం అందజేయాలన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేవిధంగా ప్రధానోపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. గజపతినగరం మండలం నుంచి సుమారు 400 మంది పదవ తరగతిలో ఉత్తీర్ణ సాధించారని, అందులో కనీసం 30% విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఈ విధంగా కలిసికట్టుగా పనిచేస్తే, మంచి ఫలితాలు సాధించడం ద్వారా.. రానున్న విద్యా సంవత్సరంలో కళాశాల ప్రవేశాలు మరింత సులభతరం అవుతాయన్నారు. అందుకు తగ్గ ప్రణాళికలు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తుందని, రానున్న రోజుల్లో విద్య ప్రగతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరిన్ని అదనపు నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. చదువుకున్న సమాజం ద్వారానే మెరుగైన సమాజం తయారవుతుందని తద్వారా గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, ఎంపీడీవో పప్పు సుదర్శనం, తహశీల్దార్ ఎం.అరుణకుమారి, గజపతి నగరం బండపల్లి ఎంఈఓలు ఎస్.విమలమ్మ, బూసి నాయుడు ప్రిన్సిపల్ విజయ్‌కుమారి, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, రెడ్డి పద్మావతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా గోవిందరావు బాధ్యతల స్వీకరణ




**విజయనగరం క్రైం, మే 10 ప్రభాతవార్త :** విజయనగరం డిఎస్పీగా ఆర్.గోవింద రావు బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. కోస్టల్ సెక్యూరిటీ విభాగంలో డిఎస్పీగా పని చేస్తున్న గోవిందరావును ఇటీవల విజయనగరం డిఎస్పీ నియమిస్తూ రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 1991 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన గోవిందరావు గతంలో జిల్లాలో ఎస్ఐ, సిఐగా జిల్లాలో భోగాపురం, పూసపాటిరేగ, విజయనగరం రూరల్, వన్ టౌన్, కొత్తవలస ప్రాంతాల్లో పని చేశారు. డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి కృషి చేస్తానని తెలిపారు.

## ధర్మవరంలో యోగా శిక్షణ కార్యక్రమం



**శృంగవరపుకోట, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో యోగా శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు యోగ శిక్షకురాలు పి.కళ్యాణి, హైస్కూల్ పీడీ పి.శ్రీరాములు తెలిపారు. రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా శిబిరంలో యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం, ప్రణయమాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా శిబిరంలో 50 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు శిక్షణా శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రారంభమైన జగనన్నకు చెబుదాం కార్యక్రమం



**గరుగుబిల్లి, మే 10 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన నాణ్యమైన పరిష్కారం చూపాలన తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నేడు లాంఛంగా మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పైడితల్లి ఇన్‌ఛార్జి తహశీల్దార్ పీఎస్ఎల్ కుమార్, వ్యవసాయాధికారిని భారతి, వైద్యాధికారిని ప్రియాంక, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, ఎస్ఐ ఎం.రాజేష్ బృందం జగనన్నకు చెబుతామనే కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి దాసిల్దార్ పీఎస్ఎల్ కుమార్ మాట్లాడుతూ జగనన్నకు చెబుతాము కార్యక్రమంలో భాగంగా 192 నెంబర్‌కి కాల్స్ చేసి సమస్యలపై ఫిర్యాదు చేసిన తర్వాత ప్రతి ఒక్కరికి ఒక ఐడి యువర్ సర్వీస్ రిఫరెన్స్ ఐడి ఇవ్వడం జరుగుతుందన్నారు. సమస్యలను పరిష్కరించడానికి ఈ ఐడియా ఆధారంగా మీరు సమస్యల పరిష్కారంకు ఎంతవరకు వచ్చిందో తెలుసుకోవచ్చునన్నారు ఈ ప్రాజెక్టును మానిటర్ చేసేందుకు మండల స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా యూనిట్లు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై నేరుగా ముఖ్యమంత్రి జగనన్నకే ఫోన్ కనెక్ట్ అవుతుందన్నారు. సంక్షేమ పథకాలు భూసంబంధిత ప్రభుత్వ సర్వీసులకు సంబంధించిన అంశాలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేలా చూసేందుకు ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

## కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించండి

### ఎంపీడీవో వి.శ్రీనివాసరావు



**వంగర, మే 10 (ప్రభాత వార్త) :** ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పనుల్లో పాల్గొన్న ప్రతి ఒక్క జాబ్ కార్డు హోల్డర్‌కు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పని ప్రదేశాలు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్క జాబ్ కార్డు హోల్డర్‌కు 272 రూపాయలు వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపట్టాలని, అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందు బాటులో ఉంచాలని, పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంచినీటి సౌకర్యం ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సంగంనాయుడు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవరత్నాలు పేదలందరికీ ఇల్లు : డిఇ



**గరుగుబిల్లి మే 10 ప్రభాతవార్త :** నవరత్నాలు పేదలందరికీ ఇల్లు అనే కార్యక్రమంలో బుధవారం మండల గృహ కార్యాలయంలో హౌసింగ్ డిఈ పి.మోహన రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండలంలో ఎంపీ ఇల్లు 541 మంజూరయ్యాయన్నారు. వీటికి మ్యాపింగ్, రిజిస్ట్రేషన్ చేసి హౌసింగ్ ఏఈ వంగపండు అభిషేక్ అందజేయాలన్నారు తర్వాత ఆయా గ్రామాలకు మంజూరైన గృహాలకు జియో టాకింగ్ సంబంధిత సచివాలయం ఇంజనీరింగ్ వారు చేసి గ్రౌండ్లింగ్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు మొదట రెండో విడతల్లో 150 యొక్క ఇల్లుకు బిల్లులు చెల్లించవలసి ఉండగా అందులో 49 ఇల్లు రియల్ స్టేజికి 40 వేల రూపాయలు చొప్పున 38లకు బిబిఎల్ స్టేజికి 5000 రూపాయలు చొప్పున మొత్తం 87 ఇల్లుకు 21 లక్షల 50 వేల రూపాయలు వెల్లుల్లి చెల్లించడం జరిగిందన్నారు. పిఎంఏవై స్కీములో మండలానికి 285 ఇల్లు మంజూర అయ్యాయన్నారు. రియల్ స్టేజికి 70000ఆర్ఎస్ స్టేజికి 36,700 ఆర్‌సికి 21 200 రూపాయలు మిగిలిన పనులు పూర్తి చేయడానికి 18800 మొత్తం ఇంటికి దశలవారీగా లక్ష 80000 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇంకను కొంతమంది లబ్ధిదారులకు స్టేజీలు వారీగా బిల్లులు చెల్లించవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ అభిషేక్, ఇన్స్పెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండాలి



**సంతకవిటి, మే 10 ప్రభాతవార్త :** మండలంలో కొండ గూడెం గ్రామంలో గల సచివాలయంలో బుధవారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథచారి ఉపాధి హామీ కూలీలకు తగిన వేతనం చెల్లించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులు ప్రభలుకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ బిల్ పెండింగ్ పేమెంట్లు ఉంటే వెంటనే బిల్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఏఎన్ఎం సచివాలయం సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతోనే శారీరక ఎదుగుదల



**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** ఆటలతో శారీరక ఎదుగుదల ఎక్కువగా ఉంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్.చిట్టిబాబు అన్నారు. బుధవారం స్థానిక గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ఈశ్వరరావు మాస్టర్ నీతి కథలు బోధన, పిఎస్ రావు మాస్టర్‌తో డ్రామా, చిట్టిబాబు ఆటలు కోసం విద్యార్థులకు వివరించారు. ముందుగా ఈశ్వరమ్మ విద్యార్థులకు కొన్ని నీతి కథలు బోధించి వాటి సారాంశాన్ని వివరించారు. కథలో నాటికలు సమాజంలో ఏ విధంగా వాటి పాత్ర ఉంటుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ డిప్యూటీ లైబ్రేరియన్ బి.లక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎన్.లలిత పాల్గొన్నారు.

## ఇక నుంచి ఈస్టాంపు పేపర్లతోనే లావాదేవీలు

**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** ఇప్పటి వరకు ఉన్న నాన్ జ్యుడీషియల్ స్టాంపులకు ప్రత్యామ్నాయంగా ఈస్టాంపుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ప్రకారం ఇక నుంచి అన్ని లావాదేవీలు ఈస్టాంపింగ్ విధానంలోనే సాగనున్నా యని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డిఐజి పి.విజయలక్ష్మి పేర్కొన్నారు. స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్‌తో ఈస్టాంపింగ్ విధానం ద్వారా ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు. స్టాంపుల విక్రయ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ సత్వరమే లైసెన్సులు మంజూరు చేస్తుందని వివరించారు. నూతన విధానానికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని ఆమె పేర్కొన్నారు.

## అనారోగ్యంతో వీఆర్ఏ శివకుమార్ మృతి



**మక్కువ, మే 10 ప్రభాతవార్త:** మండలంలో కోన గ్రామ పంచాయతీ పరిధిలో గల గోపాలపురానికి చెందిన వీఆర్ఏ ఎస్.శివకుమార్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొద్దిరోజులుగా శివకుమార్ అనారోగ్య బారిన పడిన నుండి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శివకుమార్‌కు ఈ మధ్య కారుణ్య నియామకం ద్వారా రెండు నెలల క్రితమే తండ్రి ఉద్యోగం శివకుమార్ కు వచ్చింది. అయితే ఉద్యోగం వచ్చిన కొద్ది నెలలకే మృతి చెందడంతో ఆ కుటుంబ రోదన పలువురిని కంటతడి పెట్టిస్తుంది శివకుమార్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలి



**సీతంపేట, మే 10 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణలో భాగంగా చేపడుతున్న నాడు-నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని ఐటిడీఏ పిఓ కల్పనాకుమారి ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో గిరిజన సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, నీటి సరఫరావిభాగం, విద్యుత్‌శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో పీఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ నాడునేడు పనులను సకాలంలో పూర్తిచేసి పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యే నాటికి సిద్ధం చేయాలన్నారు. మెళియాపుట్టి మండలంలోని చందనగిరి, కేరాసింగి, హడ్డివాడ రోడ్లను త్వరితగతిన పూర్తిచేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సిసిడిపి నిధులతో చేపడుతున్న పనులపై చర్చించారు.

**త్రాగునీటి సమస్య లేకుండా చూడండి:**

సమీక్షలో భాగంగా రక్షిత మంచినీటి సరఫరా విభాగం అధికారులతో మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి సదుపాయం కల్పించాలని అన్నారు. దూర ప్రాంతాలనుంచి నీరు తెచ్చుకునే గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. వేసవిలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. మొగదరగూడ, లోతుగూడ, తాలాడ గ్రామాల్లో చేపడుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

**రహదారిపనుల్లో నాణ్యతపాటించాలి:**

పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకూడదన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజనసంక్షమ ఇంజనీరింగ్ ఇఎన్‌సి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ, ఇఇ మురళి, పిఆర్ ఈఈ రాధారాణి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### – ఒకరికి గాయాలు



**వీరఘట్టం, మే 10 ప్రభాతవార్త :** మండలంలోని యు.వెంకంపేట పరిధి మరియ గిరి జంక్షన్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధనుకోటి జోగినాయుడు (43), పైడిరాజు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. జి.సిగడాం మండలం బాతువ గ్రామానికి చెందిన ధనుకోటి జోగినాయుడు తన బావమరిది అయిన పైడిరాజు బుధవారం బాతువ గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై వీరఘట్టంలో జరిగే శ్రీపైడితల్లి అమ్మవారి గ్రామదేవత పండక్కి వస్తుండగా వీరఘట్టం నుంచి పాలకొండ వైపు వెళ్తున్నఆటో మరియగిరి జంక్షన్ వద్ద ఎదురెదురుగా వస్తూ ఢీకొనడంతో ఈ ప్రమాం చోటు చేసుకుందని, క్షతగాత్రులను పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో ధనుకోటి జోగినాయుడు మృతి చెందినట్లు తెలిపారు. పైడిరాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుని భార్య భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 700 కేజీలు పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**మెంటాడ, మే10 (ప్రభాత వార్త) :** మండలంలోని జయతి గ్రామం నుండి గజపతినగరానికి ఆటోలో తరలిస్తున్న పిడిఎఫ్ పియ్యం 700 కేజీలు పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ సిద్ధార్థ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ దుకాణాలు ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని ఎవరైనా కొన్నా, ఇతర ప్రాంతాలకు తరలించిన అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు



**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** నగరంలో 30వ డివిజన్ ధర్మపురిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులకు అందిన పథకాల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. కాలువల్లో పూడిక పెరిగిపోవడం పట్ల పారిశుధ్య పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మేయరు విజయలక్ష్మి, జోనల్ ఇన్‌ఛార్జి మారెం బాలబ్రహ్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతిరావు మాట్లాడుతూ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృతంలో అభివృద్ధి శరవేగంగా సాగుతుందన్నారు. అమ్మఒడి, ఆసరా, పింఛన్లు, వసతి దీవెన, సున్నావడ్డీ వంటి అనేక సంక్షేమ పథకాలు అందుతూ ప్రతి ఇంటా పథకాల పంటగా కొనసాగు తోందన్నారు. కార్యక్రమంలో, డిప్యూటీ మేయర్ రేవతిదేవి, సహాయ కమిషనర్ ప్రసాద్‌రావు, జోనల్ ఇన్‌ఛార్జి బొద్దాన అప్పారావు, డివిజన్ ఇన్‌ఛార్జి పూసర్ల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు చందక ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షుడు సువ్వాడ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## మెటీరియల్‌తో విద్యాబోధన



**సీతంపేట, మే10 (ప్రభాత వార్త) :** మండలంలో పెద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నెల్లి సత్యం నాయుడు పాఠశాల పరిసరాల్లో లభించే లోకాస్టు నో కాస్ట్ మెటీరియల్ గల ఆకులు, పువ్వులు కర్రపుల్లలతో ఒకటవ తరగతి విద్యార్థులకు గణిత బోధన చేశారు. అలాగే ప్రతి విద్యార్థి విజ్ఞానం పెంపొందించుకోడానికి గ్రంథాలయంలో పుస్తకాలు చదవాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చదువుపై చూపుతున్నారు.

**పాలకొండ:** స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో మూడో రోజు తంపటాపల్లి డ్రాయింగ్ మాష్టర్ గొర్లె మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు డ్రాయింగ్‌లో కొన్ని ముఖ్యమైన అంశాలు చెప్పారు. ప్రాణం లేని వాటిని, ప్రాణంతో ఉన్న వాటిని ఎలా గీయాలో చెప్పారు. షాడో డ్రాయింగ్ ఒక వాటర్ బాటిల్ ఎలా గీయాలో పిల్లలకు చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులు 15మందికి పైగా పాల్గొన్నారు. ఇంఛార్జి గ్రంథాలయ అధికారి గణేష్ బాబు సహాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు



**బొబ్బిలి, మే10 (ప్రభాత వార్త) :** రోజు రోజుకు ఉష్ణోగ్రతలు ఎక్కువవుతున్నాయని వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని నారాయనప్పవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెసి రాజు విద్యార్థులకు సూచించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను సమావేశ పరచి వడదెబ్బజాగ్రత్తలు అనే విషయం పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జాగ్రత్తలు తీసుకోకుండా ఎండలో తిరిగితే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి చెమట పట్టక పోవటం, శరీర ఉష్ణోగ్రత పెరగటం, వణకు పుట్టటం, మగతగా ఉండటం, అపస్మారక స్థితిలోకి వెళ్లటం జరుగుతుందన్నారు. తీవ్ర ఉష్ణోగ్రతలుండే సమయంలో ఎక్కువుగా తిరగ రాదని, చల్లని రంగు పానియాలు తాగకుండా, రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినకూడదని, మాంసాహారం తగ్గించి మద్యం జోలికి వెళ్లకూడదని అన్నారు. నీళ్లు, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ద్రవ పదార్థాలు ఎక్కువుగా తీసుకోవాలన్నారు.

## గ్రామాభివృద్ధిపై ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు సమీక్ష



**నెల్లిమర్ల, మే10 (ప్రభాత వార్త) :** మొయిద సచివాలయం పరిధిలో మొయిద విజయరాంపురం, నారాయణ పట్నం, పూతిక పేట గ్రామాల వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, మండల స్థాయి ఇంజినీర్లతో ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్య నారాయణ రాజు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, సేవలు, అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు.

# నాడు-నేడు పనులు నెలాఖరుకు పూర్తి చేయాలి

### నాడూ-నేడు పనులు నెలాఖరుకు పూర్తి చేయాలి – రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### – ఆరోగ్యం, స్త్రీశిశు సంక్షేమంపై దృష్టి సారించండి – బొబ్బిలిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**బొబ్బిలి, మే10 (ప్రభాత వార్త) :** నాడూ-నేడు పనులను ఈనెలాఖరుకు పూర్తి చేసి, పునః ప్రారంభానికి పాఠశాలలను సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరంలో డ్రాపౌట్స్ లేకుండా చూడాలన్నారు. మహిళల్లో రక్తహీనత నివారణకు కృషి చేయాలని సూచించారు. ఆమె బొబ్బిలిలో బుధవారం సుడిగాలి పర్యటన జరిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తనిఖీ చేశారు. నాడూ-నేడు పనులను పరిశీలించారు.

**ప్రత్యేక తరగతులకు హాజరుకావాలి :**

ప్రస్తుతం జరుగుతున్న నాడు-నేడు పనులను మే నెలాఖరునాటికి పూర్తి చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. బొబ్బిలి మున్సిపాల్టీ పరిధిలోని గొల్లపల్లి వేణుగోపాల మున్సిపల్ హైస్కూలులో, కలువరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడూనేడు పనులను ఆమె తనిఖీ చేశారు. గొల్లపల్లి పాఠశాలలో జరుగుతున్న పనులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవలే బిల్లులు పడినప్పటికీ, పనులు నెమ్మదిగా జరుతుండడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పనులను వేగంగా పూర్తి చేయాలని, పాఠశాల పునఃప్రారంభం నాటికి తరగతి గదులను, మరుగుదొడ్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్ఓ ప్లాంటును కలెక్టర్ తనిఖీ చేసి, స్వయంగా చేతితో ఆర్ఓ నీటిని తాగి పరిశీలించారు. పదోతరగతి ఫలితాలపై ఆరా తీశారు. పదోతరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను ఆమె పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. పది తప్పిన విద్యార్థులంతా ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులతో పాటు, సచివాలయ సిబ్బంది కూడా విద్యార్థులను చైతన్యపరిచి, ఈ ప్రత్యేక తరగతులకు తీసుకురావాలని స్పష్టం చేశారు. పాఠశాలల పునఃప్రారంభం తరువాత, పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా తప్పనిసరిగా ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్ లేదా దానికి సమానమైన కోర్సుల్లో చేరేలా చూడాలని, వారి కొత్త అడ్మిషన్ నెంబర్లు, పూర్తి వివరాలను తమకు అందజేయాలని సూచించారు. శతశాతం చేరికలు జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను మరింత మెరుగుపర్చడం ద్వారా, విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు భరోసా కల్పించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు.

**రీసర్వే త్వరగా పూర్తి చేయాలి :**

భూసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, సర్వే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కృష్ణాపురంలో జరుగుతున్న రీసర్వే, స్టోన్ ప్లాంటేషన్ పనులను ఆమె తనిఖీ చేశారు. కలెక్టర్ స్వయంగా పంట పొలాల్లోకి వెళ్లి, రాళ్లు పాతే విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు నిర్వహించిన సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. రైతులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. మరిన్ని బృందాలను ఏర్పాటు చేసి, సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పాలిసెట్ పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ :**

బుధవారం నిర్వహించిన పాలిసెట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కోమటిపల్లిలోని స్వామి వివేకానంద పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. మిగిలిన అన్ని సెంటర్లను తనిఖీ చేయాలని ఫ్లయింగ్ స్క్వాడ్‌ను కలెక్టర్ ఆదేశించారు.

**ఆరోగ్యం, స్త్రీశిశు సంక్షేమంపై దృష్టి పెట్టాలి :**

ప్రజల ఆరోగ్యం, స్త్రీశిశు సంక్షేమంపై సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఆమె బుధవారం బొబ్బిలి మండలం కలవరాయి గ్రామ సచివాలయాన్ని, మున్సిపాల్టీలోని కంచరవీధిలోని 4వ వార్డు సచివాలయాన్నిఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది హాజరును, వివిధ కార్యక్రమాల అమలు తీరును తెలుసుకున్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, పిల్లలకు గర్భిణిలకు పోషకాహారం పంపిణీ, రక్తశాతం, పిల్లల ఎత్తు, బరువు నమోదు తదితర అంశాలపై ఎఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రశ్నించారు. వారి రికార్డులను, యాప్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. మహిళల్లో రక్త హీనతపై ప్రశ్నించారు. మహిళలకు కనీసం 11 ఎంజి హిమోగ్లోబిన్ శాతం ఉండాలని, అంతకంటే తక్కువ ఉంటే రక్తహీనత ఉన్నట్లేనని స్పష్టం చేశారు. గర్భిణిలకు వెంటనే మరోసారి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రిపోర్టులను తమకు పంపించాలని ఆదేశించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయం, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్ భవనాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తుదిదశకు చేరుకున్న భవనాలను ఈ నెలాఖరునాటికి పూర్తి చేయాలని సూచించారు. మున్సి



పాల్టీలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ, సెగ్రిగేషన్, సేంద్రియ ఎరువుల తయారీపై సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. త్రాగునీటి సరఫరా, సఖి గ్రూపుల నిర్వహణపై ఆరా తీశారు. గృహనిర్మాణంపై ప్రశ్నించారు. క్షేత్రస్థాయి తనిఖీలను ముమ్మరం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరంలో డ్రాపౌట్స్ లేకుండా చూడాలని, శతశాతం చేరికలు జరగాలని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్‌ఛార్జి ఆర్డీఓ సుదర్శనదొర, తహశీల్దార్ ఎన్.రాజారావు, ఎంపిడిఓ భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, హౌసింగ్ డిఈ అప్పాజి, ఏఈ సింహాచలం, పిఆర్ ఏఈ రాజశేఖర్, ఎంఈఓ సి.హెచ్.లక్ష్మణరావు, ఏఓ శ్యామ్‌సుందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువస్తాం

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి

## సీహారియర్స్ మ్యూజియంను పరిశీలించిన మంత్రులు అమర్నాథ్, ఆదిమూలపు

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త



విశాఖ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకు వస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. విశాఖ బీచ్‌లో ఏర్పాటు చేసిన సీహారియర్స్ యుద్ధ విమాన మ్యూజియంను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, ఆదిమూలపు సురేష్ బుధవారం సంయుక్తంగా పరిశీలించారు. అనంతరం అమర్‌నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం విశాఖ నగరంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారని చెప్పారు. మధురవాడ స్టేడియంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని, తరువాత అపోలో హెల్త్ సిటీలోని అంకాలజీ బ్లాక్‌ను, బీచ్‌రోడ్డులో సుమారు 10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సీ హారియర్స్ యుద్ధ విమాన మ్యూజియంను ప్రారంభించనున్నారని అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఈ మ్యూజియం భారత దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని దేశం మొత్తం మీద ఇటువంటి మ్యూజియం ఇదొక్కటేనని చెప్పారు. పర్యాటకులకు ఈ మ్యూజియం ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుందని ఆయన అన్నారు. జీవీఎంసీ నిధులతో నిర్మించిన ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్‌ను, 13.50 కోట్ల రూపాయల వ్యయంతో రామ్‌నగర్‌లో నిర్మించిన వీఎంఆర్డీఏ కాంప్లెక్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలన్నీ సీహారియర్స్ మ్యూజియం ఆవరణంలోనే జరుగుతాయని అమర్‌నాథ్ వెల్లడించారు. ఆ తర్వాత పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కుమారుడి వివాహ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. విశాఖ నగరానికి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని, ఇందులో భాగంగానే ఇప్పటికే నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్లోబల్ సమ్మిట్, జి-20 సదస్సుల నేపథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, యుద్ధ రంగంలో అత్యుత్తమ సేవలు అందించిన సీహారియర్స్ యుద్ధ విమానాన్ని గోవా నుంచి విశాఖపట్నం తీసుకువచ్చి ఈ మ్యూజియంలో ఉంచామని చెప్పారు. మ్యూజియంలో విమానానికి సంబంధించిన విడి భాగాలు, సిమ్యులేటర్ ఉన్నాయని వీటిని చూసిన వారికి గొప్ప అనుభూతి కలుగుతుందని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నేవీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ మ్యూజియం ఏర్పాటు చేసిందని, మ్యూజియం ద్వారా యువతకు ఇప్పటివరకు తెలియని అనేక విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. విశాఖను ఎకో ఫ్రెండ్లీ సిటీగా తీర్చిదిద్దేందుకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు.

# గానగంధర్వుడు ఘంటసాల నాటకం గోడపత్రిక ఆవిష్కరణ

## ఈనెల 28న నాటక ప్రదర్శన

జగదాంబ, మే 10, ప్రభాతవార్త



గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన నాటకం గోడపత్రికను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి బుధవారం ఆమె కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ రంగసాయి నాటకగ్రంథాలయం శాశ్వత నిధులుసమీకరణకోసం నిర్వహిస్తున్న ఘంటసా నాటకంప్రతి ఒక్కరూ చూడాలనిపిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో రెండు ప్రదర్శనలుగా ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్టు రంగసాయినాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్‌సాయి తెలిపారు. దేశంలోనేమొట్టమొదటి, ఏకైక నాటక గ్రంథాలయం విశాఖ నగరంలో నిర్వహిసుతన్న విషయాన్ని ఆయన గుర్తుచేసారు. జివిఎంసిసహాయ సహాకారలతో సమరథవంతంగా గ్రంథాలయం పనిచేస్తుందని తెలిపారు.గ్రంథాలయ అవసరాల నిమిత్తం నిధులు సమీకరించే క్రమంలో ప్రముఖ నేపథ్యగాయులు ఘంటసాల వెంకటేవ్వరరావు జీవితచరిత్ర నాటకాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌కుచెందిన శ్రీసాయి సంతోషి నాట్యమండలి సురభి కళాకారులుఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్టు బాదంగీరుసాయి తెలిపారు. నాటకరచన దర్శకత్వం భాస్కరుని సత్యజగదీష్. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్ఎన్ఆర్, రంగసాయి నాటక గ్రంథాలయం గ్రంథపాలకులు జమ్మాచిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# 13న ఎన్టీఆర్ నటించిన చిత్రగీతాల సినీ సంగీత విభావరి

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెలగపూడి

జగదాంబ, మే 10, ప్రభాతవార్త



నటరత్న డా.నందమూరి తారకరామారావు శత జయం తోత్స వాల సందర్భంగా ఈనెల 13న ఎన్టీఆర్ చిత్రగీతాలతో సినీ ంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు నిర్వా హకులు డి.భూపతిరావు, ఎం.కృష్ణంరాజు తెలిపారు. బుధవారం ఉదయం ఎవివిపికాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తన క్యాంపు ఆఫీస్‌లో కార్యక్రమం వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వరాంజలి, స్వరార్చన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13న సాయంత్రం 6 గంటలకు దాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో 'జయమ్ము నిశ్చయమ్మురా.శీర్షికన సినీ సంగీత విబావరి జరగనుందన్నారు.ప్రముఖ కీబోర్డు ఆర్టిస్ట సోమేశ్ సంగీత నిర్వహణలో జరిగేసంగీత విభావరిలో ఫణిభూషన్, మెలోడి సత్యనారాయణ, కదలి, ఎంవిఆర్‌నాగేశ్వరరావు,జ్యోతి, సత్యవతి, కళ్యాణి, ధరణి,నీహారిక, ఉమాప్రియలు ఎన్టీరా నటించిన చిత్రగీతాలు ఆలపించనున్నారని భూపతిరావు, కృష్ణంరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, విశాఖ సంగీత కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నాతిరుమలరావు,మెలోడిక్రియేటర్స్ అద్యక్షుడు సిహెచ్.వి.సత్యనారాయణ,తెలుగుదేశంపార్టీ నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, కాళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

**1700 మంది పోలీసులతో బందోబస్తు -ట్రాఫిక్ రెగ్యులేషన్‌కు ప్రత్యేక పోలీసు సిబ్బంది -హెలిపాడ్, వేదికల వద్ద స్నిఫర్ డాగ్స్, బాంబు స్క్వాడ్లతో తనిఖీలు -ఎక్కడికక్కడ పార్కింగు స్థలాల ఏర్పాటు -ఒక్కొక్క విభాగానికి పర్యవేక్షణాధికారుల ఏర్పాటు -విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖలో నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్టు విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ తెలిపారు. మధురవాడ, ఐటీ హిల్స్, హిల్ నెంబర్-4 వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్ శంఖు స్థాపన చేసేందుకు అలాగే విశాఖపట్నం ఎం.పి. నివాసానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 1700 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. బందోబస్తును పలు కేటగిరిలుగా విభజించి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టమన్నారు. హెలిప్యాడ్, పార్కింగులు, కాన్వాయ్, వై ఎస్ఆర్ స్టేడియం, శిలా ఫలాకాల వద్ద, అపోలో హాస్పిటల్స్ వద్దా, సీ హేరియర్ మ్యూజియం వద్దా, ప్రముఖ వి.వి.ఐ.పిలకు బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్దేశం చేయడం జరిగినదని సీపీ తెలిపారు. నగరంలో వాహనాల రాక పోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. హెలిపాడ్, వేదికల వద్ద స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో పరిశీలించడం జరిగిందని, ఏ.ఎస్.సి, ఆర్.ఓ.పిలను నిర్వహిస్తూ ముఖ్యమంత్రి పర్యటించే రహదారులను తనిఖీ చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ఇతరుల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసుకొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి స్వయంగా తామే ముందస్తుగా భద్రతా ఏర్పాట్లును సమీక్షించామన్నారు. బుధవారం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో బందొబస్తులో విధులు నిర్వహించనున్న అధికారులు, సిబ్బందితో నగర పోలీస్ కమిషనర్ సి.ఎం.త్రివిక్రమ వర్మ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.

### ట్రాఫిక్ ఆంక్షలు..

వి.ఐ.పి పర్యటనలో ఎక్కువభాగం నగరంలోని పలు రోడ్డు మార్గాలైన పి.ఎం పాలెం నుండి హనుమంతువాక మీదుగా చిన గదిలి అపోలో హాస్పిటల్స్ వరకూ, తదుపరి చినగదిలి నుండి జోడుగుళ్ల పాలెం జంక్షన్, తేన్నేటి పార్కు మీదుగా ఆర్.కే బీచ్ వద్ద గల సీ హేరియర్ మ్యూజియం వరకూ అనంతరం ఆర్‌కే బీచ్ నుండి ఆల్ ఇండియా రేడియో జంక్షన్, సిరిపురం, టైకూన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, డి.ఎల్.ఓజంక్షన్, తాటిచెట్లపాలెం, బిర్లా, ఎన్.ఏ.డీ మీదుగా ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కావునా నగర ప్రజలపై రూట్లలో సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకూ పోలీసులు పేర్కొన్న మార్గాల నందు రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాలను కూడా వినియోగించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కాంట్రాక్టర్లకు పనులు గ్రేడ్లు ప్రకారంగానే కేటాయిస్తున్నారా!!

మోతుగూడెం, మే10, ప్రభాతవార్త



ఏ.పి జెన్కో సంస్థలో అది సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టు కాంప్లెక్స్‌లో సుమారు 100 మంది సివిల్ ఎలక్ట్రికల్ మెకానికల్ పనులు నిర్వహించే కాంట్రాక్టర్లు సుమారుగా 100 మంది వరకు వున్నారు. ఏదైనా పనులు పూర్తిచేయాలని టెండర్లు పిలిస్తే ఆపడానికి అర్హత ఉన్నా వారికి, అర్హత లేని వారికి కూడా టెండర్లో పాల్గోనే అవకాశం ఇక్కడ అధికారులు కల్పించటంతో కాంట్రాక్టర్లు బయట సిండికేట్ వ్యవహారంలో కొందరు పెద్దలు చక్రం తిప్పుతు హవా నడిపిస్తున్నట్లు ఆరోపణ వినవస్తుంది. అయితే నిజానికి ఆ పనులు పూర్తి స్థాయి పూర్తిచేయటానికి అర్హత అనుభవాలు కేవలం 20 మందికి మాత్రమే ఉన్నట్లు స్పష్టంగా గత సంవత్సరాలలో పనిచేసిన కాంట్రాక్టర్ల డేటాను పరిశీలిస్తే స్పష్టమౌతుంది. ఇక్కడ పనులు నిర్వహించాలంటే జియస్టి, ఈఎస్ఐ, లేబర్ లైసెన్స్, ఈపిఎఫ్, తప్పని సరిగా లైవ్‌లో వుండాలి. అదే విధంగా కాంట్రాక్టర్‌కి క్లాస్(5) పైవ్ అయితే మినిమం రూ.10 లక్షల లోపు పనులు మాత్రమే కేటాయించాలి. క్లాస్ ఫోర్‌కి మినిమం రూ.50 లక్షలలోపు త్రీ, టూ ఒన్, ఫర్మ్ కంపెనీలకు మొదటి ప్రైయారిటి ఇస్తూ టెండర్లో పాల్గొనే అర్హత ఉంటుంది. కాని ఈ ప్రాజెక్టులో ఆ నిబంధనలు గాలికి వదిలేసినట్లు వుందని పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. కారణం! రిజిస్ట్రేషన్ వుంటే చాలు జిఎస్టీ లేకపోయిన పర్వాలేదు. రూ.10 లక్షలు లోపు పనులు చెయ్యవలసి గ్రేడ్ కాంట్రాక్టర్ రూ.50 లక్షలరూపాల లోపు పనులు చేయటానికి ధరఖాస్తు చేస్తే ఆ పనులు చేయటానికి షెడ్యూల్‌ని ఇచ్చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే అతను సీనియర్ కాంట్రాక్టర్ అని అతను కూడా క్లాస్ ఫోర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని షెడ్యూల్ ఇస్తున్నామని చెపుతారు. పేరుకే క్లాస్ ఫోర్‌గా ఏళ్లా తరబడి చెలామణి అవుతూ ఇక్కడ ప్రతి పనిలో షెడ్యూల్ తీసుకుంటు టెండర్ల రింగంగ్ సిండికేట్లో దండిగా డబ్బులు తీసుకొనుటలో మిలాఖత్ అయిన కాంట్రాక్టర్లు ఎవరెవరు అని గ్రహించ టానికి వారి కాలసమయంలో వారు నిర్వహించిన పనులు చిట్టా చూస్తే పరిశిలిస్తే వారి జాతకం బయటపడుతుంది. సెంట్రల్ గవర్నమెంట్ పనులు నిర్వహించాలి అంటే పది లక్షలు దాటిన ప్రతి పనికి జిఎస్టి సర్టిఫికేట్ వుంటేనే టేండర్లలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. అలా చేయటం వలన ప్రతి పనికి 2% ప్రభుత్వానికి ఆదాయం చేకురుతుంది. కాని జెన్‌కోలో కేవలం కొందరు కాంట్రాక్టర్లకు ఆక్కడ వున్న నిబంధనలు ఇక్కడ లేకపోవటంతో కాసులు కురిపించటానికి వరంగా మారింది అంటే పనులు దక్కించుకోవటానికి రిజిస్ట్రేషన్ ఉంటే చాలు అని భావనతో భార్య పిల్లలు కుటుంబ సభ్యుల పేర్లతో పుట్టగొడుగుల్లా ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేయించేసుకున్నారు. కాని వారు టెండర్లు పాల్గొనటానికి అర్హత లేకపోయిన సిండికేట్ వ్యవహారం కోసం తన పలుకుబడితో మొక్కుబడిగా టెండరు షెడ్యూల్స్‌ను దక్కిం చుకుంటున్నారని చివరిగా డొంకరాయిలో కెనాలు పనులు నిర్వహణలో సుమారు ఇరవై మంది కాంట్రా క్టర్లు ఉంటే అందులో నలుగురికి మాత్రమే తెలిసిందని ఆ నలుగురే మిలాఖత్ అయ్యారా లేదా అన్నది పరిశిలిద్దామంటే కేవలం 2 శాతం లెస్సుకి వెల్లిందంటే అర్థం ఏమిటో ఇక్కడ పనులు ఎలా నిర్విస్తున్నా రో ఒకసారి గత టెండరు చిట్టా పరిశిలిస్తే ఎంత దారుణమైన ఓవర్ లెస్సులకు పనులు దక్కించుకున్నరో అర్థమవుతుంది.

**చట్టంలో వున్న లొసుగులను అడ్డం పెట్టుకుని ఆరోపణలు ఏ విధంగా స్వీకరిస్తారనే వాదలతో నా నిబంధనలు నేను పాటించాను : ఎస్.ఇ. కెవివి ప్రశాంత్ కుమార్**



సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులో సివిల్ పనుల్లో కొందరు కాంట్రాక్టర్ల తమకు తెలియకుండా పనులు నలుగురు కాంట్రాక్టర్లకే పాల్గొనెలా టెండరు ప్రక్రియ నిర్వహిస్తున్నారని సంస్థకు నష్టం జరగకుండా చూస్తామని టెండరు సమయాన్ని పెంచమని అభ్యర్థించిన కుదరదని ఎస్‌ఈ ప్రశాంత్ కుమార్‌కు తెలిపారని దాంతో కాంట్రాక్టర్లు విలేఖరులకు తెలపటంతో కథనం ప్రచురితమైయ్యింది. దానికి సంబంధించిన నలుగురు కాంట్రాక్టర్లు మాత్రమే ధరఖాస్తు చేసుకోగా ఒక కాంట్రాక్టర్‌కు 2 శాతం తక్కువకు కోట్ చేసి రూ.3,85000 పనులు దక్కిం చుకున్నట్లు ఎస్.ఇ తెలిపారు. కాగా అతనిని మరికొంత తగ్గిం చమని నేగోషి షన్ అడిగినట్లు ఎస్.ఇ తెలిపారు. సంస్థకు 95000 నిధులు మిగిలేలాగా టెండరు గడువు పెంచటానికి ఎస్‌ఈ అవకాశం ఇస్తే చట్టపరమైన సమ స్యలు ఉత్పన్నమ య్యే ఆస్కారం నెలకొనటం ఒక కారణంగా భావించ వచ్చా! లేక కాంట్రాక్టర్లు మిలాఖత్ అయినట్లు వస్తున్న ఆరొపణలపై కేవలం రెండు శాతం మాత్రమే లెస్సుకి వెల్లటం పై గత కాలంలో వీరంత ఓవర్ లెస్సులుకి వెల్లి నేడు ఇలా అతి తక్కవ లెస్సులకి వెళ్లటంలోగల ఆంతర్యం ఎమిటో అన్నది ప్రశ్నార్ధకం కాదా!! ఈ సివిల్ పనులపై చీఫ్‌ఇంజనీర్‌కు పలువురు కాంట్రాక్టర్లు బుధవారం వినతి పత్రం అందించారు. పరిశిస్తామని ఆయన తెలినట్లు కాంట్రాక్టర్లు తెలిపారు.

# ఆకట్టుకున్న ఫ్యూజన్ ఫుడ్ ఫెస్టివల్

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త



2003వ సంవత్సరంలో స్థాపించబడి, ఆంధ్రా యూనివర్శిటీ అనుబంధ సంస్థగా ఇరవై సంవత్సరాలుగా దిగ్విజయంగా నడపబడుతున్న ఎలయన్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్, బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఫ్యూజన్ ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిధిగా ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణ మోహన్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, డిసిఎంఎస్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రొఫెసర్ జాలాది రవి, ప్రొఫెసర్ బి.మోహన్ వెంకట రామ్ (డిసిఎంఎస్)హాజరయ్యారు.అన్ని దేశాలలోని ప్రముఖమైన వంటకాలను ఒకేచోట ఏర్పాటు చేశారని వంటకాలు రుచి చూసిన అతిధులు ఎలయన్స్ కళాశాల ఉన్నతికి, వారి విద్యార్థులు దేశ విదేశాలలో ఉద్యోగాలలో స్థిరపడుటకు ఇలాంటి ఫ్యూజన్ ఫుడ్ ఫెస్టివల్స్ ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.కొల్లా సతీష్ కుమార్ అతిధులను స్వాగతించి, ఆంధ్రా యూనివర్శిటీ విద్యా ప్రమాణాలను అనుసరించడం వలన కళాశాల ఉన్నతి స్థితికి వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ కార్తకేశ్వర్ పాండా, కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాసరావు, అడ్మిన్ హెడ్ వివిఎస్‌వి శ్రీనివాసరావు, ప్రొడక్షన్, సర్వీస్ ఫేకల్టీ బి.సంజయ్, పి రామ్‌చరణ్, బి మణికంఠ, బి మురళి, కె రాజీవ్, రాజేష్, పుష్పలత విద్యార్థులు కృషిని కొనియాడి వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోలార్ లైట్లు ఫ్యాన్లు ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన కెకె రాజు

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త



45 వార్డు చెంచలయ్య కాలనీలో 48మంది కుటుంబాలకు సోలార్ లైట్లు, ఫ్యాన్లు ఉచితంగా అందజేశారు. హబిటట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా, ఆప్టిమాస్ సంస్థల వారు సహకారంతో సమకూర్చిన ఈ సోలార్ ఉత్పత్తులను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 45 వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపాహనోక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పైడి రమణ, యుసి.డి.పిడి పాపునాయుడు, జోన్-5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, చైతన్య రవి భాస్కర్, సతీష్, రవి, నారాయణ, ఎ యాకోబు, కె.బాక్కయ్య, పి.రాజు, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషిమాత కాలనీలో గ్రామసభ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు సంతోషిమాత వాంబే కాలనీలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 45వార్డు కార్పొరేటర్ కంపాహనోకు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెకె రాజు మాట్లాడుతూ సుమారు దశాబ్ద కాలం నుండి 78 కుటుంబాలు కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇళ్ల పట్టాలు, విద్యుత్ కనెక్షన్లు, మౌళిక వసతులు కల్పించడం కొరకు యుసిడి అధికారులు, హౌసింగ్ అధికారులు, జీవీఎంసీ అధికారులతో గ్రామసభ నిర్వహించడం జరిగిందని, వీరందరికీ అతి త్వరలో ఇల్లు పట్టాలు ఇప్పించి, అన్ని వసతులు కల్పిస్తామని కెకె రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటూమూరి సతీష్, సీతమ్మధార ఎఆర్వో శ్యామ్, యుసిడి పిడి పాపునాయుడు, జోన్-5 కమిషనర్ కృష్ణ, హౌసింగ్ ఈఈ ప్రసంగరాజు, నాయకులు వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలిరవి, గోపి, ఏపీడి, ఏఈ, ఆర్ఐ, సచివాలయం సిబ్బంది, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదిని దోచిన సుస్వరాభిషేకం

జగదాంబ, మే 10, ప్రభాతవార్త



చిరంజీవి కళాపరిషత్ ఆధ్వర్యంలో విశాఖ పౌరగ్రంథాలయంలో బుధవారం సాయంత్రం సుస్వరాభిషేకం శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. నేవల్ ధికారిబిశ్వాస్,గెంబలి జగదీశ్, కోసూరురాజు, నాయుడు, కుసుమ, గౌరి, స్వర్ణ, లక్ష్మీప్రియ పాడిన ఎన్నెన్నో జన్మల బంధం, ఆకాశంలో ఒక తార,ఝుమ్మంది నాదం.., శివరంజని, సందేపొద్దులుకాడ వంటి సినీ గీతాలు ఆలపించారు. 32వ వార్డు కార్పొరేటర్ కందులనాగరాజు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఎస్‌నఫణిస్వామి,నటుడు రవితేజ, కళాసంస్థల ప్రతినిధులు వి.నాంచారయ్య, చెన్నా తిరుమలరావు, సన్‌మూర్తి, విజయరమణి,కళాపరిషత్ అధ్యక్షుడు జి.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ కోరుకునేది పాకిస్థాన్‌లో శాంతి, సుస్థిరత

5వ పేజీ తరువాయి

ఆర్థిక సమస్యలు ప్రజలను కుంగదీశాయి. ఈ నేపథ్యంలో పాత కేసులకు సంబంధించి మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్షం పాకిస్థాన్ తెహరీక్ ఈ ఇన్సాఫ్ (పీటీఐ) నేతను అరెస్ట్ చేయడంతో పాక్ ప్రధాన నగరాలు భగ్గుమన్నాయి జాతీయ రాజకీయాల్లో పాక్ ఆర్మీ తెర వెనుక నుంచి క్రియాశీల పాత్ర పోషించడం జగమెరిగిన సత్యం. కొత్త పాక్ ఆర్మీ చీఫ్‌పై ఇమ్రాన్ ఆరోపణలు, ఆర్మీతో విభేదాలు దేశ రాజకీయాలను మరిన్ని చిక్కుల్లోకి నెట్టి ప్రమాదం కనిపిస్తోంది. నిన్నటి అరెస్ట్‌తర్వాత సర్వశక్తిమంతమైన పాక్ ఆర్మీ ఉన్నతాధికారుల కార్యాలయలపై ఇమ్రాన్ అనుచరులు, అభిమానులు చేసిన దాడులు పాక్ ప్రజలను భయకంపితులను చేస్తున్నాయి. అసలే ఆర్థిక, సామాజిక సమస్యలు తీవ్రమైన సమయంలో మాజీ ప్రధాని, మంచి జనాకర్షణ శక్తి ఉన్న ఇమ్రాన్ అరెస్ట్ పాకిస్థాన్‌ను అగ్నిగుండంలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని భారత రక్షణ, రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### 1947 నుంచి నాలుగు యుద్ధాలు చేసిన దాయాది దేశాలు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దాయాది దేశాలైన ఇండియా, పాకిస్థాన్ మధ్య నాలుగు (1947-48, 1965, 1971, 1999) యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాల వల్ల రెండు దేశాలకు ఆర్థికంగా నష్టమే జరిగింది. అయినా ఎప్పటికప్పుడు పాకిస్థాన్‌తో శాశ్వత శాంతి కోసమే భారత్ ప్రయత్నిస్తోంది. 1947 ఆగస్టు 14 వరకు ఒకే దేశంలో ఉన్న ఈ రెండు దక్షిణాసియా దేశాలు కశ్మీర్ కారణంగా 20వ శతాబ్దంలో పోరుకు తలపడడం దురదృష్టకర పరిణామం, మతం ఆధారంగా జరిగిన దేశ విభజన పర్యవసానాల వల్ల ఇప్పటికీ రెండు దేశాలు మానసికంగా బాధపడుతూనే ఉన్నాయి. 1947కు ముందు అంటే బ్రిటీష్ ఇండియాలోన అవిభక్త పంజాబ్‌లో జన్మించిన (ఈ ప్రాంతాలు ఇప్పుడు పాక్ పంజాబ్‌లో చేరి ఉన్నాయి) ముగ్గురు నేతలు గుల్జారీలాల్ నందా, ఇందర్ కుమార్ గుజ్రాల్, డ్చార్ మన్మోహన్ సింగ్ భారత ప్రధానులుగా పనిచేశారు. రెండు సర్వసత్తాక దేశాలుగా విడిపోయ 75 ఏళ్లు దాటినా గానీ భారత్, పాక్ దేశాల మధ్య దౌత్య సాంస్కృతిక ఇతర సంబంధాలు కొనసాగుతున్నాయి. వేలాది సంవత్సరాల అనుబంధం ఉన్న పాకిస్థాన్ ప్రశాంతంగా, సుభిక్షంగా ఉంటేనే దాటికి అనుకుని ఉన్న అతిపెద్ద సరిహద్దు దేశం ఇండియాకు కూడా మంచిదని భారత ప్రజలు భావిస్తున్నారు. భూభాగంలో, జనాభాలో పాకిస్థాన్ కన్నా చాలా పెద్దదైన భారతదేశం పెద్ద మనసుతో పాకిస్థాన్ ప్రస్తుత రాజకీయ సంక్షోభం నుంచి త్వరగా కోలుకుని బయటపడాలని ఆశిస్తోంది. 22 కోట్ల ప్రజలున్న పాక్‌లో శాంతి, సుస్థిరత 142 కోట్ల ప్రజలు నివసించే భారతదేశానికి కొండంత బలం, పొరుగు ఇంట మంటలు ఎప్పుడూ మన ఇంటికి క్షేమం కాదని నమ్మే భారత ప్రజల విశ్వాసం ఎంతో విలువైనది.

# ఇచ్ఛాపురం ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో నేనూ ఉన్నా

## ఏపి మారిటైం బోర్డు చైర్మన్

ఇచ్ఛాపురం, మే 10 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో తాను కూడా పోటీలో ఉన్నానని ఏపి మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ఆయన గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. తొలుత పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రోటరీహాలు వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడచిన 40ఏళ్లలో 35ఏళ్లు తెలుగుదేశంపార్టీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి చెందక వెనుకబడిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మిషన్ వైనాట్ 175 ప్రకారం ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. గత నాలుగేళ్లుగా పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షమ ఫలాలు, అభివృద్ధి పథకాలు పార్టీని గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గానికి 700 కోట్ల రూపాయలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ పథకం ద్వారా సంక్షేమం పథకాలు అందాయని అన్నారు. 1981 నుంచి నియోజకవర్గంతో తనకు పరిచయాలు ఉన్నాయని అన్నారు. వ్యాపారరీత్యా ఈ ప్రాంత పరిస్థితిపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరుతామని అన్నారు. తాను కూడా ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నానని అన్నారు. మారిటైంబోర్డు చైర్మన్‌గా నియోజకవర్గ తీర ప్రాంతంలో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తామని, బారువ బీచ్‌ను, తీరప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

# విశాఖకు సీఎం జగన్మోహన్‌రెడ్డి రాక నేడు

5వ పేజీ తరువాయి

కమిషనర్ బుధవారం ఆదేశించారు.

### షెడ్యూల్ ఇది..

గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 3.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి 3.50 గంటలకు పిఎం పాలెం వైఎస్ రాజశేఖరరెడ్డి స్టేడియంకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4.50 గంటలకు ఆరిలోవ అపోలో ఆస్పత్రికి చేరుకొని, అపోలో క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభిస్తారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం అక్కడి నుంచి బయలుదేరి 5.50 గంటలకు బీచ్ రోడ్డుకు చేరుకుంటారు. అక్కడ వీఎంఆర్డీఏ అభివృద్ధి చేసిన సీ హారియర్ యుద్ధ విమాన మ్యూజియంను ప్రారంభిస్తారు. దీంతో పాటు అక్కడి నుంచే రామ్‌నగర్‌లోని వీఎంఆర్డీఏ కాంప్లెక్స్, ఎంవీపీలోని ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను ప్రారంభించనున్నారు. అనంతరం ఎండాడలోని కాపు భవనం, భీమిలిలోని ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడి నుంచి 6.15 గంటలకు బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొంటారు. అనంతరం రాత్రి 7 గంటలకు తిరుగు ప్రయాణమై 8.20 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

# ముగిసిన 'పాలీసెట్'

## ఉత్సాహంగా పరీక్ష రాసిన విద్యార్థులు

విశాఖపట్నం, మే 10 ప్రభాతవార్త



నగరంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష (పాలీసెట ్) బుధవారం ముగిసింది. వేలాది విధ్యార్థులు పలు సెంటర్లలో ఉత్సాహంగా పరీక్ష రాశారు. టెన్త్ పరీక్షా ఫలితాలలోచే ్చయడంతో పాలీసెట్‌కు అర్హులైన వారంతా పరీక్షకు హాజరై తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సీబీఎస్‌ఈ లోనూ టెన్త్ రాసిన విద్యార్థులు ఆ ఫలితాలు ఇంకా విడుదల కానప్పటికీ వారు కూడా పాలీసెట్ రాశారు. పాలీసెట్‌లో అర్హత సాధించి, కోర్సు పూర్తి చేసిన వాళ్లు ఆ వెంటనే నేరుగా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలోకి సులువుగా ప్రవేశం పొందేందుకు వీలుండడంతో చాలామంది పాలీసెట్ ప్రవేశ పరీక్ష రాసినట్టు అధికారులు తెలిపారు.

# భద్రతపై దృష్టి సారించిన స్కోడా

ఆరిలోవ, మే 10, ప్రభాతవార్త

నిర్వహణ పరంగా తక్కువ ఖర్చులు, స్కోడా డైనమిక్ డ్రైవింగ్ లక్షణాలు, భద్రతపై జీరో రాజీని కొనసాగిస్తున్నాయని మీడియా ప్రతినిధి తెలిపారు. స్కోడా ఆటో ఫోక్స్ వ్యాగన్ ఇండియా, సేల్స్, మార్కెటింగ్, డిజిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రిస్టియన్ కాహ్న వాన్ సీలెన్ మాట్లాడుతూ .. ప్రవేశపెట్టిన ప్రతి కొత్త వాహనంతో భద్రతా ప్రమాణాల పరంగా ప్రమాణాలను పెంచడం మాకు గర్వకారణమని అన్ని ఉత్పత్తులను అనుసంధానించే సాధారణ థ్రెడ్ డైనమిక్ డ్రైవ్ పరంగా అసాధారణమైన ప్యాకేజింగ్, ముఖ్యమైన ఫీచర్లు, సౌకర్యవంతమైన రైడ్, మరీ ముఖ్యంగా, అసమానమైన భద్రత. దశాబ్దాల వారసత్వంలో కలిగినదని బ్రాండ్ యొక్క ఇండియా 2.0 కార్లు - స్లావియా, కుషాక్ అభివృద్ధి చేయబడ్డాయని, స్థానికీకరణపై అధిక దృష్టిని కలిగి ఉన్నాయని తమ కార్లు భారతదేశంలో అత్యంత సురక్షితమైనవిగా ఉండేలా సాంకేతికక, ఫీచర్లను కలిగి ఉన్నాయన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, SAKHUMALLA UDAYA KANTH S/o SVLNV Perumal, R/o 2-10-27, MIG-17, SEC:9, MVP Colony, Vizag changing my name from Sakhumalla Udaya Kanth to Sakhumalla Uday Kanth S/o SVLNV Perumal henceforth being called as SAKHUMALLA UDAY KANTH for all purposes.

(Ro.No.6159)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## వినోద్ రాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గంటా

ఎస్.రాయవరం, మే 10, ప్రభాతవార్త

మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు, తెదేపా సీనియర్ నాయకులు గంటా శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి వినోద్‌రాజు కుటుంబాన్ని పరామర్శించారు. బుధవారం పెదగుమ్ములూరు గ్రామంలో ఉన్న వినోద్ రాజు ఇంటికి వచ్చారు. ఈ నెల 5న వినోద్ రాజు తల్లి అరుణమ్మ మృతి చెందిన విషయం తెలిసినదే. ఈ మేరకు వినోద్ రాజు, సోదరుడు నవీన్ రాజులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంటా శ్రీని వాసరావుతో పాటు టిడిపి నాయకులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు, కొప్పిశెట్టి బుజ్జి, ఎన్.వెంకట్రాజు మీగడ సత్తిబాబు, గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, ఏళ్ల వరహాలు, కర్రీ వెంకట సత్య నారాయణ, అడ్డూరు లోవరాజు, కోసూరు శ్రీను, ప్రవీణ్ నల్ల దొరబాబుతో పాటు ఎస్.రాయవరంకు సంబంధించిన పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



యలమంచిలి, మే 10, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో దిమిలి రోడ్డులో తులసి కిరాణా షాపు వద్ద ప్రారంభించిన మజ్జిగ చలివేంద్రం గత 20 రోజులుగా ప్రజల సేవ తీర్చేందుకు తమవంతుగా ఏర్పాటు చేసిన ఈ మజ్జిగ చలివేంద్రంలో బుధవారం భీశెట్టి శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. 20 రోజుల క్రితం మున్సిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి ప్రారంభించిన ఈ చలివేంద్రాన్ని ఎల్లపు అయోధ్య నాగరాజు ఆధ్వర్యంలో నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా అయోధ్య నాగరాజు మాట్లాడుతూ ఒకరితోనే కాకుండా అందరూ కలిసి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తులసి కిరాణా షాప్ ప్రొప్రైటర్ పెనుగంటి బాబు ఎల్లపు రామ్నాథ్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా 100వ రోజు అన్న క్యాంటీన్

యలమంచిలి, మే 10, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ చేరుకుందని తెలుగుదేశం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం టిడిపి ఎన్నారై మహిళా విభాగం వారి ఆర్థిక సహాయంతో ప్రగడ నాగేశ్వరరావు కృషితో మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు సూచనలతో నిర్వహించడం జరుగుతుంది. ఐదు రూపాయలకే తిన్నంత భోజనం అందించడం చాలా ఆనందంగా ఉందని ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణబాబు, కోటార్ సాంబశివరావు ఆడారి ఆదిమూర్తి బొద్దపు శ్రీను టౌన్ ఐటి డిపి పెయ్యిల రామకృష్ణ బీ సెట్ చిన్నారావు కోన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్స్ చట్టం కింద వ్యక్తి అరెస్ట్



యలమంచిలి, మే 10, ప్రభాతవార్త

మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి లొంగ దీసుకున్న వ్యక్తిని ఫోక్స్ చట్టం కింద అదుపులోకి తీసుకున్నామని పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ తెలిపారు. యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి మున్సిపాలిటీలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 10న ఒక మైనర్ బాలిక కనిపించడం లేదంటూ రూరల్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. వెంటనే దీనిపై విచారణ చేపట్టగా కలిగట్ల భాస్కరరావు (35) సంవత్సరాలు గల వ్యక్తి ఈ మైనర్ బాలిక మాయ మాటలు చెప్పి తీసుకెళ్లిపోయాడని ఆ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లొంగదీసుకున్నాడని ఫిర్యాదు మేరకు అతనిని ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని డిఎస్పి సత్యనారాయణ తెలియజేశారు. ఇటువంటి కేసులో ప్రధానంగా ఆడపిల్లలు తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచన చేశారు. కంటికి రెప్పలాగా పెంచుకుంటున్న ఇలాంటి మాయమాటలు చెప్పిన వ్యక్తుల వల్లే ఇలాంటి విష సంస్కృతి వస్తుందని ఆయన అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సన్నీబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## 12 నుంచి లక్ష్మీ మహాయజ్ఞం

యలమంచిలి, మే 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి బొట్టు సత్యనారాయణ దంపతులిచే యజ్ఞదీక్షతో 12వ తారీకు నుండి 17వ తారీఖు వరకు అష్టోత్తర శత కొండాత్మక 108 చండీ రుద్ర శ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మి మహా యజ్ఞం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు నిర్వహిస్తున్నారని కావున యావన్మంది భర్త జనకోట విచ్చేసి తిలకించి తీర్థ ప్రసాదాలు సేకరించగలరని కార్యనిర్వాహణాధికారి లోకల్ ఫన్ సత్రం గ్రూపు దేవాదాయాలు ధర్మాదాయ శాఖ అధికారి సాంబశివరావు తెలియజేశారు.

## 11న నీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, మే 10, ప్రభాతవార్త

యలమంచిలి పురపాల సంఘం పరిధిలో ఎర్రవరం పెట్రోల్ బంక్ సమీపంలో పంపింగ్ మెయిన్ పైపులైను మరమ్మతులకు గురైన కారణంగా యలమంచిలి పురపాలక సంఘం నందు వార్డు నెంబరు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, 24, వార్డులు పాతవీధి తులసీ నగర్ ఓరుగంటి వారి వీధి రంగా వారి వీధి ఉలక్పేట ఎస్సీ కాలనీ కాకివాని వీధి కోర్టుపేట ఎన్టీఆర్ కాలనీలకు 11న గురువారం నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ అధికారులు తెలిపారు. పైన తెలిపిన వార్డులకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు.

## రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం(మాకవరపాలెం) మే10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. బుధవారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామం నుంచి శ్రీ కారం చుట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యొక్క ఆశయాలు, సిద్ధాంతాలను వివరించి - గ్లాస్ గుర్తుకు ఓటు వేసి పవన్ కళ్యాణ్ ను సీఎం చేయాలని కోరారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత ఖచ్చితంగా ప్రభుత్వం మారుతుందని ప్రజాసమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు. పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు కూడా పవన్ కళ్యాణ్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రాఘవులు శివ నారాయణరావు, గణేష్ మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్ కర్రి సురేష్, సేనాపతి శేషు, సప్పా నానాజీ, వాసం వెంకటేష్, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా కేసులపై సమీక్ష

పాడేరు, మే 10,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అల్లూరి జిల్లా పోలీస్ ఆఫీసర్లతో ఆయా స్టేషన్‌లలో కేసుల గురిం చి పూర్తి స్థాయి సమీక్ష సమా వేశం బుధవారం నిర్వహిం చారు. ఎస్పీ తుహిన్ ముఖ్యంగా పోక్సో కేసులు, రేప్ కేసులు, భూమి తగాదా కేసులు, మిస్సిం గ్ కేసులు, అనుమానస్పద కేసులు గురించి ఎస్పీ ఆరా తీశారు. ఈ సమీక్షలో పాడేరు ఎఎస్పీ ధీరజ్, డిఎస్‌పిలు, పాడేరు సిఐ సుధాకర్, జిల్లాలో ఉన్న సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం పద్మనాభం తహశీల్దార్‌కి కొవ్వాడ రైతులు రైతులు వినతిపత్రం



పద్మనాభం, మే 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కొవ్వాడ గ్రామపంచాయితీ రైతులు 70 మంది బుధవారం ల్యాండ్ పులింగ్లో జరిగిన అన్యాయంపై పద్మనాభం తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై తహశీల్దార్ స్పందించి తగు న్యాయం చేస్తామని రైతులకు తెలిపారు.

## పద్మనాభం మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం

పద్మనాభం, మే 10, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం వెలుగు కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై శిక్షణ సమావేశాన్ని బుధవారం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ పద్మ నాభ మండలంలో పాండ్రంగి పొట్నూరు కృష్ణా పురం బందేపురం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు కోసం పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. గోని సంచులు రవాణా సదు పాయాలు ప్రభుత్వ కల్పిస్తుందని తెలుపుతూ రెండు రోజుల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేస్తామని రైతులకు మద్దతు ధర కింటాకు రూ.1962 ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చలం వ్యవసాయశాఖ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వైద్యనిపుణులు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, మే 10, ప్రభాతవార్త

ఖాళీగా ఉన్న పిల్లల వైద్యనిపుణులు జనరల్ మెడిసిన్ నిపుణులు నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆరోగ్యశాకాధికారి కార్యాలయం అధికారి డా.పి.జగదీశ్వరరావు తెలిపారు. కేజీహెచ్‌లో మూడు, అనకాపల్లి జిల్లా ఆసుపత్రి 1, ఆర్‌బిఎస్‌కే విభాగంలో ఒకటి, పాడేరు జిల్లా ఆసుపత్రిలో ఒకటి, పీడియాట్రి పోస్టులు అంటే పిల్లల వైద్య నిపుణులు, అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జనరల్ మెడిసిన్ 1, ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులకు వాకింగ్ ఇంటర్వ్యూస్ నేరుగా మే 11వ తారీకు, 12వ తారీఖున ఉదయం 10 నుంచి సాయంకాలం 5 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం విశాఖపట్నం. వారిని సంప్రదించవలసిందిగా కోరుచున్నామని జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి తెలిపారు.

## ఘనంగా మోదకొండమ్మ అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమం



మాడుగుల, మే 10, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలం ఎ.కోడూరు గ్రామంలో బుధ వారం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి 10వ వార్షి కోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సందర్భంగా గ్రామ స్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్స వానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయ కులు పైలా ప్రసాద్ సోదరులు పైలా నాయుడు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, రాయవరపు మల్లేష్, సర్పం చ్ బొడ్డు అక్కునాయుడు, కైచర్ల ప్రసాద్, సింగన్న దోరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన మత్స్యకార యువకులు

ఎస్. రాయవరం ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి విశాఖ ఉత్తర ని యోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును నక్కపల్లి మండలా నికి సంబంధించిన కొంత మంది మత్స్యకార యువకులు బుధవారం కలిశారు. అన్నవరం నుంచి విశాఖ వెళుతుండగా అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఆయన కలిసి సత్కరించారు. టిడిపి సీనియర్ నాయకులు కల్లేపల్లి చిన అప్పలరాజు (బాబ్జి రాజు), కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్య నారాయణలా ఆధ్వర్యంలో కలిశారు. కలిసిన వారిలో మడత రాంబాబు, గోసల అశోక్, ఓసిపల్లి సత్యం, గోసల కిషోర్, పిక్కి కోదండ తదితరులు ఉన్నారు. పార్టీకోసం కష్టపడాలని వారికి సూచించారు.



## వరాహ నరసింహస్వామిని దర్శించుకున్న టిడిపి మహిళా రాష్ట్ర నేత అనిత

సింహాచలం, మే 10, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట మాజీ శాసన సభ్యురాలు వంగలపూడి అనిత బుధవారం సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పి అండ్ టి కాలనీ తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం 12న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ పి అండ్ టి కాలనీ, 11కేవీ ఎన్ఇ లేఔట్, 11కేవీ బిఎస్ లేఔట్, 11కేవీ ఏపీ ఎస్ఈబి, 11కేవీ వుడా కాంప్లెక్స్ ఫీడర్లు విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.వరకు విద్యుత్ సరఫరాకు పి అండ్ టి కాలనీ ఏరియా, తహశీల్దార్ ఆఫీస్ ఏరియా, ఎన్ఆర్ఐ హాస్పిటల్ వెనుక వైపు వున్న ఏరియా, బిఎస్ లేఔట్ విజయ రెసిడెన్సీ ఏరియా, టిపిటి కాలనీ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## నక్కపల్లి జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### ఆటోపైకి దూసుకొచ్చిన వ్యాన్ ... బైక్‌పై పడిన ఆటో... 12 మందికి గాయాలు ... ముగ్గురి పరిస్థితి విషమం.. ఆందోళనలో కుటుంబ సభ్యులు

నక్కపల్లి, మే 10, ప్రభాతవార్త



జాతీయ రహదారిపై ఉపమాక -నక్కపల్లి శివారు మధ్యలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. వీరందరికి నక్కపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి అనకాపల్లి, విశాఖ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. వివరాల్లోకి వెళ్తే పెదతీనార్ల, చినతీనార్ల గ్రామాలకు చెందిన సుమారు 8 మంది హైదరాబాద్ నుంచి జన్మభూమి ట్రైన్‌లో బుధవారం రాత్రి కాకినాడ జిల్లా తుని రైల్వే స్టేషన్‌లో దిగారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్లేందుకు తుని నుంచి ఆటో మాట్లాడుకుని స్వగ్రామాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. తుని ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ తహశీల్దార్ కార్యాలయం దాటిన తర్వాత రాంగ్‌రూట్లో సారిపల్లిపాలెం మీదుగా తీనార్ల తీసుకెళ్తున్నాడు. ఇంతలో విశాఖ నుంచి తుని వైపు వెళ్తున్న ఐషర్‌వ్యాన్ ఆటోను ఢీకొట్టింది. ఆటో వెనుక నక్కపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఆర్ఎంపి వైద్యులు కిరణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి చినతీనార్ల వెళ్లేందుకు మోటారు సైకిల్‌పై వస్తున్నాడు. ఇషర్ వ్యాన్ ఆటోను ఢీకొట్టడంతో ఆటో వెళ్లే వెనుక ఉన్న బైక్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న కిరణ్ కుటుంబీకులతోపాటు, ఆటోలో ఉన్నవారికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరికి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే స్థానికులు హుటాహుటిన సమీపంలో ఉన్న నక్కపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం వీరందరిని మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి, విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిలో పెదతీనార్ల, చినతీనార్ల గ్రామాలకు చెందిన మైలపల్లి కావ్య, గరికిన రాజమ్మ, మైలపల్లి అమ్మోరు, మైలపల్లి రమణ, బొంది చిట్టిబాబు, ఎన్.పెంటయ్యమ్మలతో పాటు, నక్కపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు పి.కిరణ్, పి.భారతి, వీరి పిల్లలు పి.సుధీర్ లాజర్, పి.శృతిలు తీవ్రగా గాయపడ్డారు. తేజ వయస్సు ఐదేళ్లుంటాయి. ఈ ప్రమాదంలో ఈ చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉంది. మరో ముగ్గురు పరిస్థితి కూడా విషమంగా ఉందని నక్కపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక వైద్యం అందించిన వైద్య సిబ్బంది తెలిపారు. ఆటో డ్రైవర్ పెంకే అప్పారావుకు కూడా తీవ్ర రక్తస్రావమయ్యింది. వీరందరిని హుటాహుటిన అనకాపల్లి విశాఖపట్నం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శిరీష తెలిపారు. ఆటో రాంగ్‌రూట్లో రావడం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నారు.

## నిబంధనలను అతిక్రమించకండి :ఎస్ఐ శిరీషా

నక్కపల్లి, మే 10, ప్రభాతవార్త



జాతీయ రహదారిపై వాహనాలు నడిపే వారు నిబంధనలు పాటించాలని ఎస్ఐ జి.శిరీషా హెచ్చరించారు. బుధవారం టోల్‌ప్లాజా వద్ద పలు వాహనాలను ఆమె తనిఖీ చేశారు. నిబంధనలు పాటించకుండా లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించిన వారిని గుర్తించిన ఆమె వారిపై కేసులు నమోదు చేశారు. వేగవంతమైన ప్రయాణం మంచిది కాదని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, త్రాగి వాహనాలు నడుపరాదని వారికి వివరించారు. ప్రతీ ఒక్కరూ లైసెన్స్ కలిగి హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతీ రోజు వాహనదారులకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఎస్ఐతో పాటు అదనపు ఎస్ఐలు సత్యనారాయణ, ఎఎస్ఐ సత్యనారాయణ, హెచ్‌సి శ్రీనివాసరావు, హొంగార్డులు లోవరాజు, ఈశ్వరరావు, హైవే సిబ్బంది ఉన్నారు.



## ఉపాధి పనులు పరిశీలన

నక్కపల్లి, మే 10, ప్రభాతవార్త

మండలంలోని ఎన్.నర్సాపురం వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎండివో దెందుకూరి సీతారామరాజు బుధవారం పరిశీలించారు. జాబ్ కార్డులున్న వారందరూ తప్పని సరిగా పనిలోకి రావాలని 5గంకే పనిలోకి రావాలని, రూ.272 వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఎపివో ఈశ్వరరావు, ఇసి విఆర్‌పీలు ఉన్నారు

## డయల్ యువర్ మేయర్ ఫిర్యాదుపై నగర మేయర్ నేరుగా ఆకస్మిక తనిఖీ

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త

నగర పరిధిలో ప్రజా సమస్యలను డయల్ యువర్ మేయర్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నేరుగా ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నారు. బుధవారం ఆమె సోమవారం డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు నేరుగా 3వ జోన్ పరిధిలోని డిఆర్‌డిఏ ఆఫీస్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్‌లో వచ్చిన ఫిర్యాదులను స్వయంగా ఆకస్మితక తనిఖీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ ప్రాంతంలో పారిశుద్ధ్యం నిర్వహణ, రోడ్ల అసంపూర్తి నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పారిశుద్ధ నిర్వహణ సరిగాలేదని పారిశుద్ధ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ని ఆదేశించారు. అలాగే అసంపూర్ణంగా వేసిన రోడ్లను పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజల నుండి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకునే విధంగా జగనన్నకి చెబుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అందులో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి ఏఎంఓహెచ్ సునీల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రజా ఆరోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12 నుండి విజయవాడలో శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం



విశాఖపట్నం, మే10, ప్రభాతవార్త

లోక కళ్యాణం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సుభిక్షం, సస్యశ్యామలం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలపై రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్య నారాయణ ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అష్టోత్తర శత కుండాత్మక(108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు దేవదాయ ధర్మాదాయ శాఖ విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ మరియు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూట్ ఆఫీసర్ కె.శిరీష తెలియజేశారు. బుధవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ మహాయజ్ఞంను సంకల్పించారని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు యజ్ఞ దీక్షను తీసుకుంటున్నట్లు చెప్పారు. 12వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి శ్రీ లక్ష్మీ మహా యజ్ఞమును ప్రారంభిస్తారని ఆ రోజు సాయంత్రం 7.30 నుండి 9గంటల వరకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం,13న ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం, 14న అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం, 15న శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి లీలా కళ్యాణ మహోత్సవం, 16న సింహాచల శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 17న ఉదయం 9 గంటల నుండి పారాయణాలు,108 కుడములతో హోమాలు, మహా పూర్ణాహుతి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మహా పూర్ణాహుతిలో పాల్గొంటారని విశాఖపట్నం శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతి స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 12గం.ల నుండి యజ్ఞ ప్రసాదంగా అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శిరీష తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త సుబ్రహ్మణ్యం ఏఈఓలు వెంపలి రాంబాబు, తిరుమలేశ్వరరావు, సహాయ ఇంజనీర్ కె.సూర్యనారాయణ మూర్తి, వేదపండితులు ఘనాపాటి, గణపతి పంచముఖి శర్మ, అర్చకులు బృందావనం శేషు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుని కలిసిన విశాఖ తెదేపా నాయకులు

విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త



ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి గణబాబు మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్య నారాయణ చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు జిల్లాలో 17,18,19 తేదీల్లో జరగబోయే ఇదేం ఖర్మ కార్యక్రమంపై సమీక్షించారు. జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలు సమస్యల పైన చర్చించారు, ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజా సమస్యల పైన కూడా పోరాడాలని ఈ సందర్భంగా వీరికి చెప్పడం జరిగిందని తెలిపారు.

## సంక్షేమ - అభివృద్ధి సిఎంకి రెండు కళ్ళు : అవంతి



భీమునిపట్నం, మే 10, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం-నర్సింహనగర్ 03 (సచివాలయం కోడ్ 21086253) బుధవారం రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొన్నారు. రెండవరోజు పర్యటనలో భాగంగా 376 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అవంతి వివరించారు. పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి ప్రజలు అడుగడుగునా సాదర స్వాగతం పలకడం జరిగింది. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి శాసనసభ్యులు అవంతి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందింస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కోలనీలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అవంతి అడగగా సత్యసాయి నగర్ - సింహగిరి కాలనీ 1లలో అవంతి శ్రీనివాసరావు దృష్టిలో మినీ వాటర్ ట్యాంక్ ఉంది శిథిలావస్థకు చేరుకుందని జనాభా పెరగడం వలన దానిని పెద్దదిగా నిర్మాణం చేపట్టాలని, సిసి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ గుంతలు పడ్డాయని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని సింహాచలం దేవస్థానం వారితో సంప్రదింపులు చేసి పాడైపోయిన గృహాలు మరమ్మతులు చేసుకునే అవకాశం కల్పించాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలు పరిష్కారంకి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వార్డు వైసిపి శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

11-05Pg5:Layout 1 5/11/23 12:39 AM Page 1



# పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బిజెపినేతపై ఎమ్మెల్యే దాడి!



**అమేథి,మే 10:** పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒక ఎమ్మెల్యే బిజెపి నేత భర్తపై భౌతిక దాడికి దిగిన సంఘటన సంచలనం కలిగించింది. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ బిజెపి నేత భర్త అయిన దీపక్‌సింగ్‌పైనే దాడికి దిగి తీవ్రంగా కొట్టిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. మున్సిపల్‌ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఉన్న రష్మిసింగ్‌భర్త దీపక్‌సింగ్‌లమధ్య పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు దూషణకు దిగారు. తదనంతరం ఒక్కసారిగా ఇరువురిమధ్య వైరం పెరిగిపోయింది. ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ వచ్చిరావడంతోనే దీపక్‌సింగ్ చొక్కా పట్టుకుని కొడుతూ లాగుతూ పీకుతూ కనిపించారు. ఆయన అనుచరులుసైతం దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. దఊనుకుపైగా పోలీసులు రాకేష్‌ప్రతాప్‌సింగ్‌ను, దీపక్‌సింగ్‌ను వేరువేరుచేయడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అతికష్టంమీద ఇద్దరిని వేరుచేసారు. ఈ సంఘటన అమేథి జిల్లాలోని గౌరిగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడి వివరాలప్రకారం దీపక్‌సింగ్ స్టేషన్‌కు వచ్చిరావడంతోనే తిట్లపురాణం అందుకున్నాడని, అప్పటికే స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలో ఉన్న రాకేష్‌ప్రతాప్‌సింగ్ దీపక్‌సింగ్ తిట్లతో ఆగ్రహావేశాలతో ఊగిపోయినట్లు తెలిపింది. దీపక్‌సింగ్, ఆతని మద్దతుదారులు తన మద్దతుదారుల్లో కొందరిపై దాడిచేసి గాయపరిచారని అందుకుగాను పోలీసులు ఎలాంటిచర్యలు తీసుకోలేదని నిరసన తెలుపుతూ స్టేషన్‌వద్దప్రదర్శనకు దిగారు. ఈ నిరసనమధ్యలోనే దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యేని, ఆతని మద్దతుదార్లని బహిరంగంగానే తిడుతూ కనిపించారు. దీనితో పరిస్థితిచేయిదాటిపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగా దాడికి దిగడంతో వెంటనే పోలీసులు అప్రమత్తం అయి ఇరువురినీ వేరుచేసి దీపక్‌సింగ్‌ను మరోవైపునుంచి బయటికి పంపించివేసారు. సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు దౌర్జన్యం చేసుకున్నారని, ప్రస్తుతానికి పరిస్థితిని చక్కదిద్దామని, చర్యలు తీసుకుంటామని, ఇరువైపులా కేసులునమోదుచేసినట్లు తెలిపారు.

# ఐదేళ్లుగా సమస్యల్లోనే సీఎం కుర్చీ

## ఏం ప్రభుత్వం ఇది, అంతర్గతపోరుతోనే కాలక్షేపం

## రాజస్థాన్‌ప్రభుత్వంపై ప్రధాని మోడీ చురకలు



**జైపూర్, మే 10:** రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుస్తోందని, ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోడానికే పోటీపడుతున్నారని, ఆ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ఏం పట్టించుకుంటారని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేల ముఖ్యమంత్రిని విశ్వసించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు అవమానించుకోడానికి పోటీపడుతున్నారని, ఐదేళ్లపాటుకూడా ముఖ్యమంత్రి కుర్చీ సమస్యలతో ఉంటే రాజస్థాన్ అభివృద్ధిని ఎవరు పట్టించుకుంటారని మోడీ ప్రశ్నించారు. రాజస్థాన్‌కాంగ్రెస్‌నేత మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలెట్ ముందురోజే విమర్శలుచేస్తూ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ నాయకులను బిజెపికి చెందిన వసుంధరరాజే సింధియా అని సోనియా గాంధీ కాదని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా తాను పార్టీ ఎంతమాత్రం వీడబోనని, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ఎంతమాత్రం దెబ్బతీయనని చెపుతూనే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై విమర్శలుఎక్కుపెట్టారు. అజ్మీర్‌నుంచి జైపూర్‌వరకూ జనసంఘర్షయాత్రను నిర్వహిస్తున్నట్లు కూడా ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా తన ప్రభుత్వానికి ఎంతోసాయం చేసారని, 2020లో కొందరు ఎమ్మెల్యేలతో సచిన్‌పైలెట్ తిరుగుబాటుసమయంలో వసుంధర ఎంతో సాయంచేసారని అశోక్‌గెహ్లోత్ వ్యాఖ్యలు చేసారని సచిన్ ఈసందర్భంగా గుర్తుచేసారు. అయితే ఈవ్యాఖ్యలనే సాకుగా తీసుకుని ఏం ప్రభుత్వం నడుస్తోంది రాజస్థాన్‌లో అంటూ మోడీ ఎద్దేవాచేయడంతో వేదికపైనే ఉన్న ముఖ్యమంత్రి గెహ్లోత్ రాజస్థాన్ ఇపుడు మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌ను అధిగమించిందని, అభివృద్ధిరంగాల గుజరాత్‌తో తమకు పోటీలేదని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల ప్రారంభం చేయడం వల్లనే మోడీకి స్వాగతం పలుకుతూ రాజస్థాన్‌లో అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. రాజస్థాన్‌లో 5500 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించాని, రాజస్థాన్‌ప్రజలను అభినందిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ఆధునిక మౌలికవసరుల కల్పనకు తమ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోచూసేవారికి ప్రతి అంశం ప్రతి కూలంగానే కనిపిస్తుందని మోడీ చెప్పారు. గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌లు కలిసి ప్రధానిమోడీకి ఎయిర్ పోర్టులో సాదరంగా ఆహ్వానం పలికారు.

ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు వెళుతున్న రాజస్థాన్‌లో ప్రధానిమోడీ ఇప్పటికే మూడుసార్లు పర్యటించారు.

# విపక్ష ఐక్యకూటమికోసం బీహార్ సిఎం కసరత్తులు

## ముంబయిలో పవార్, థాకరేలతో భేటీ

**ముంబయి, మే 10:** ప్రతిపక్షపార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు బీహార్ జెడియు అధ్యక్షుడు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కసరత్తులు ముమ్మరం చేసారు. ఇప్పటికే రాహుల్‌గాంధీని, ఒడిస్సా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌ను కలిసిన జనతాదళ్ చీఫ్ తాజాగా మంబయిలో మహారాష్ట్ర నేతలను కలిసి వారితో చర్చలుజరిపారు.



శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేతోకలిసి మాతోశ్రీలో విందుకు హాజరయ్యారు. అంతకుముందే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్‌నుకలిసి చర్చలు జరిపారు. దక్షిణముంబయిలోని సిల్వర్ ఓక్స్ నివాసంలో నితీష్ పవార్ ఇతర ఎన్‌సిపినేతలను కలిసి చర్చలు జరిపారు. భావసారూప్యతకలిగిన చిన్న పార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు నితీష్‌కుమార్ సారథ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ ఒకే వేదికపైకితెచ్చి బిజెపికి గట్టిపోటీ ఇవ్వాలని నిర్ణయించారు. విపక్షాలను ఐక్యంచేసే కార్యాచరణతోపాటు వివిధ పార్టీలతో తనకున్న వైరుధ్యాలను కూడా ఈచర్చలతో పరిష్కరించుకుంటున్నారు. జెడియు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌మాట్లాడుతూ బిజెపి వ్యతిరేకంగాపోరాడుతున్న తమ నాయకుడు నితీష్‌కుమార్‌కు విపక్ష పార్టీలనుంచి అనూహ్యరీతిన ఆదరణ లభిస్తోందని వారంతా మద్దతిస్తున్నారన్నారు. 1977లో అన్ని కాంగ్రెస్సేతర పార్టీలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక్కటయి పోటీ చేసారని, అత్యవసర పరిస్థితి నుంచి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఆనాడు ఏకం అయ్యాయని, అదే తరహాలో ఇపుడు విపక్ష పార్టీలన్నీ కూడా రాజ్యాంగ పరిరక్షణకోసం బిజెపికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నాయన్నారు. విశేష పాలనానుభవంతోపాటు రాజకీయ అనుభవం కూడా ఉన్న తమ నాయకుకి రాజకీయంగా ఎలాంటి మచ్చలేదన్నారు. బీహార్ సిఎం ఒక్కరు మాత్రమే ఏవ్వరినయినాసరే ఏకం చేయగలరని, కాంగ్రెస్ పార్టీకూడా తమకూటమిలోప్రధానంగా ఉంటుందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరో ఒకరు నాయకత్వం వహించి విపక్ష కూటమికి సారథిగా ఉంటే తాము మద్దతిస్తామని ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్ వెల్లడించారు. అంతకుముందే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ, రాహుల్, సమాజ్‌వాదిపార్టీ నేత అఖిలేష్‌యాదవ్‌లను కూడా కలిసిన నితీష్‌కుమార్ ఇపుడు ముంబయిలో శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరేలను కూడా కలిసి విపక్ష ఐక్యకూటమిపై చర్చలు జరిపారు.

# ప్రత్యేక న్యాయస్థానం ఎదుటకు ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, మే 10:** మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి కోరింది. బుధవారం ఇస్లామాబాద్ పోలీస్ లైన్స్‌లోని ప్రధాన కార్యాలయంలోని కొత్త అతిధి గృహాన్ని న్యాయస్థానంగా మార్చేశారు. ఇక్కడ ఖాన్‌పై నమోదైన రెండు కేసులను విచారించనున్నారు. యాంటీ అకౌంటబిలిటీ కోర్టు నెంబర్ 1 ఈ న్యాయస్థానంలో జడ్జిగా మహమ్మద్ బషీర్ వ్యవహరించారు. గతంలో నవాజ్ షరీఫ్ కుమార్తె మరియంపై నమోదైన అవినీతి కేసులను ఈ న్యాయమూర్తే విచారించారు. అప్పట్లో ఆమెకు శిక్షపడింది. అల్‌ఖాద్రీ ట్రస్ట్ భూములపై విచారణ సందర్భంగా ఖాన్‌ను 14 రోజులపాటు రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్‌ఎబి లాయర్లు కోరారు. దీనిని ఇమ్రాన్ తరఫున న్యాయవాద బృందం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాదు తక్షణమే ఇమ్రాన్‌ను విడుదల చేయాలని కోరింది. అనంతరం న్యాయమూర్తి విరామం తీసుకున్నారు. వాస్తవానికి నేడు ఇమ్రాన్‌ను కలిసేందుకు న్యాయసలహా బృందానికి తొలుత అనుమతులు లభించలేదు. కానీ కొద్దిసేపటి తర్వాత ఖాన్‌ను కలిసేందుకు వారిని అనుమతించారు. ఇమ్రాన్‌ఖాన్ మరో కేసులో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హుమాయూన్ దిలావర్ ఎదుట కూడా హాజరుకానున్నారు. ప్రభుత్వానికి చెందిన బహుమతులు విక్రయించిన విషయంలో ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై ఇక్కడ విచారించనున్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పిటిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచారణ కేంద్రం వద్ద గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతోపాటు మీడియా ప్రతినిధులు కూడా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. మరోవైపు పిటిఐ ఉపాధ్యక్షుడు షా మహమూద్ ఖురేషి, కార్యదర్శి అసద్ ఉమర్‌ను కూడా పోలీసులు అడ్డుకొన్నారు. దీంతో వీరు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ వేయడానికి యత్నించారు. కానీ అంతకు ముందే ఉగ్రవాద వ్యతిరేక బృందం పోలీసులు అసద్ ఉమర్‌ను అరెస్టు చేశారు. ఇక పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భారీ ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దాదాపు 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ జరిగిన అల్లర్లలో దాదాపు 130 మంది పోలీసులు అధికారులు గాయపడ్డారు. అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టులో విచారణకు హాజరైన ఆయనను కోర్టు బయట అదుపులోకి తీసుకున్నారు. ఐఎస్ఐ కనుసన్నల్లోని సైన్యం తనను చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన నేపథ్యంలో పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధినేత అయిన 70 ఏళ్ల ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఆయన అరెస్టుతో దేశవ్యాప్తంగా విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్మీ ప్రధాన కార్యాలయంపైనా ఇమ్రాన్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.

# సామూహిక బహిష్కరణ, ఒక్కరు ఓటు వేస్తే ఒట్టు

## నాయకులనే తరిమిన గ్రామస్తులు

**బెంగళూరు, చామరాజనగర మే 10:** కర్ణాటకలో 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైయింది. పలు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు వేస్తున్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు పదేపదే మనవి చేస్తూనే ఉన్నారు. అయితే కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నాం వరకు ఒక్కరు కూడా ఓటు వేయలేదు. మీరు రాత్రి వరకు ఇక్కడే ఉన్నా ఎవ్వరూ వచ్చి ఓటు వేయరని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులకు వెళ్లిన సిబ్బంది బిత్తరపోయారు. చామరాజనగర జిల్లాలోని గుండ్లుపేట తాలుకాలో చిక్క ఎలచెట్టి అనే గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది ఐదు మంది, సాయుధ పోలీసులతో పాటు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు కూర్చుని ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామస్తులు వచ్చి ఓటు వేస్తారని పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఎదురు చూశారు. బుధవారం మధ్యాహ్నాం 1.30 గంటల వరకు కూడా ఒక్కరు కూడా ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లలేదు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్నికల అధికారులు గ్రామంలోకి వెళ్లి ఓటు వేయడానికి రావాలని గ్రామస్తులకు మనవి చేశారు. మా గ్రామంలో ఇంతవరకు ఒక్క పని జరగలేదని, తాగడానికి మంచినీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, ఎన్నిసార్లు నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మా గ్రామం ఇక్కడి నాయకులకు గుర్తుకు వస్తుందని, తర్వాత ఐదు సంవత్సరాలు ఈ పక్కకు కూడా చూడరని, అందుకే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. మేము కచ్చితంగా ఓటు వేయమని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు షాక్ తిన్నారు. అటవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో సరైన వసతులు లేవని నాయకులు అందరికి తెలిసినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని చెప్పిన కొందరు నాయకులకు పోరారే పోరా అంటూ గ్రామస్తులు ఎదురుతిరగడంతో ఆ నాయకులు కాలికి పని చెప్పారని తెలిసింది.

# ఆసుపత్రిలో కస్టడీ నిందితుడి వీరంగం - చికిత్సచేస్తున్న యువ వైద్యురాలి హత్య

**కొల్లాం(కేరళ),మే 10:** కేరళలోని కొల్లాం జిల్లాలో 23 ఏళ్ల వైద్యురాలు కత్తిపోట్లకు గురై మరణించింది. జిల్లాలోని కొట్టారక్కర ప్రాంతంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న సమయంలోనే సస్పెండ్ అయిన ఒక స్కూలు టీచర్ నిర్వాకానికి వైద్యురాలు బలై పోయింది. కుటుంబసభ్యులతో జరిగిన ఘర్షణకు సంబంధించి అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఆతడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. కొట్టారక్కర పోలీసుల వివరాలప్రకారం సందీప్ అనే ఈ టీచర్‌కు కాలిపై గాయం అయింది. డాక్టర్ వందనాదాస్ ఆతడికి చికిత్సచేస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా ఉద్రేకంతో రెచ్చిపోయి అక్కడున్న అందరిపైకి లంఘించాడు. ఒక కత్తెరను చేతితో పట్టుకుని అందరినీ బెదిరించసాగాడు. ఆతడు చేసిన కత్తెర గాయాలతో వందనదాస్ చివరకు మృతిచెందింది. నిందితుడితో వచ్చిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి. చికిత్సచేసిన వైద్యురాలిని వెంటనే ఒకప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేక పోయింది. అక్కడే చికిత్సపొందుతూ మరణించింది. యువ వైద్యురాలి మృతిపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈసంఘటన విచారకరమని, ఎంతో బాధించిందని



ఆయన అన్నారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న హెల్త్‌వర్కర్లను హింసకు గురియేయడం ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విజయన్ తెలిపారు. ఊఎంఎ, కేరళ ప్రభుత్వ వైద్యుల సంఘం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఈసంఘటన పట్ల నిరసన ప్రకటించారు. కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని కొల్లాంజిల్లాఎస్‌పిని ఆదేశించింది. కేరళ వైద్యశాఖ మంత్రి వీణాజార్జి చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టాయి. అనుభవం తక్కువ కావడంతో నిందితుడికి చికిత్స అందించేసమయంలో ఆమె భయపడిందని మంత్రిచేసిన వ్యాఖ్యలు ధుమారంరేపాయి. మంత్రి వ్యాఖ్యలు అర్థరహితమని, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన ఒక నిందితుడు చేసిన దాడిని రక్షించుకోవడంలో అనుభవం ఉండాలా లేక వైద్యవృత్తిపరంగా అనుభవరాహిత్యమని మంత్రి చేసారా అని కేరళ పిసిసి చీఫ్ సుధాకరన్ ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విడి సతీషన్ మాట్లాడుతూ వైద్యురాలిమృతి మొత్తంకేరళ సమాజాన్నే వణికించిందని అన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిజెపికే కర్ణాటక ప్రజల తీర్పు

## • 130స్థానాలతో మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

## • మాజీ సిఎం యెడియూరప్ప

**శివమొగ్గ, మే 10:** కర్ణాటక ప్రజల ఆశీస్సులతో తనకుమారుడు బిజెపి అభ్యర్థి బివై విజయేంద్ర 40వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మాజీ సిఎం యెడియూరప్ప ప్రకటించారు. అంతేకాకుండా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈసారి తమ పార్టీకి 125నుంచి 130 స్థానాలు వస్తాయని పూర్తి స్థాయి మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కర్ణాటక ఎన్నికలపై ప్రత్యేకశ్రద్ధచూపించారని అందుకు వారికి ధన్య వాదాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. యెడి యూరప్ప కుమారుడు లోక్‌సభ ఎంపి బివై రాఘ వేంద్ర మాట్లాడుతూ శివమొగ్గ పార్లమెంటు నియో జకవర్గంలోని అన్ని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బిజెపి అభ్యర్థులే భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తన సోదరుడు విజయేంద్ర శికారిపురనుంచి పోటీలో ఉన్నారని, భారీ మెజా ర్టీతో గెలుస్తారని రాఘవేంద్ర చెప్పా రు. బిజెపి అభ్యర్థులు కేవలం ఒక్క శివమొగ్గలోనే కాకుండా అత్యధికస్థానాల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా



ప్రకటించారు. వర్షం వచ్చే సూచన లున్నందున ప్రజలు ముందుగానే పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేయాలని కోరారు.

తన తండ్రి ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లోక్రియాశీలకంగా ఉన్నారని, ఈ వయసులో కూడా ఆయన రోజుకు ఐదారు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి 123 నుంచి 127 స్థానాలు వస్తాయని అన్నారు.

# మణిపూర్‌లో క్రమేపీ మెరుగవుతున్న శాంతిభద్రతలు

## గత రెండు రోజులుగా నమోదుకాని కొత్త ఘటనలు

**ఇంఫాల్, మే 10:** హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడుతోంది. గత రెండురోజులుగా రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి హింసాత్మక ఘటనలు వెలుగులోకి రాలేదు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురాచంద్‌పూర్, జిరిబామ్ సహా 11 ప్రభావిత జిల్లాల్లో



ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూను సడలించినట్లు అధికారులు చెప్పారు. మే 9న ఈ జిల్లాల్లో 4 గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. మెజారిటీ మెయితీ కమ్యూనిటీ షెడ్యూల్డ్ తెగ హోదా కోసం పోరాడుతోంది. ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన హింసలో దాదాపు 60 మంది చనిపోయారు. సుమారు 231 మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అధికారులు వివరాల ప్రకారం చురాచంద్‌పూర్ నుంచి 2,500 మంది బాధితులు, సరిహద్దు పట్టణం మోరేలో చిక్కుకుపోయిన 500 మందిని ఇంఫాల్‌కు తీసుకువచ్చారు. హింసాత్మక ఘటనల్లో 60 మంది మృతి చెందినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. 30,000 మందికిపైగా నిరాశ్రయులయ్యారని చెప్పారు. వారిలో 26,000 మందిని వారి వారి జిల్లాల వెలుపల సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. 4,000 మంది ప్రజలు తమ ఇళ్లకు సమీపంలో సహాయక శిబిరాల్లో ఉన్నారని మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. మరో 26,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారని మంత్రి సపమ్ రంజన్‌సింగ్ వివరించారు. మొత్తం 128 కంపెనీల బలగాలు, అస్సాం రైఫిల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించాయి. 24 గంటలూ వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి హింసకు తావు లేకుండా పోయింది. పరిస్థితి మరింత మెరుగపడ్డాక ఆంక్షలను సడలించే అవకాశం ఉంది.

# ద్రవ్యోల్బణంపై ప్రశ్నించే హక్కు మీకు లేదు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, మే 10:** దేశంలో ధరల పెరుగుదల నియంత్రణకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించిన ఆమె, ధరల పెరుగుదలపై ప్రశ్నించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బెంగళూరులో ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో స్పష్టమైన మెజార్టీతో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నిర్మలా సీతారామన్



ఆశాభావం వ్యక్తంచేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న నిర్మాలా సీతారామన్, జయనగర్ అసెంబ్లీ సెగ్మెంటులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుంచి చర్యలు తీసుకుంటోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి బొమ్మై కూడా పెట్రోల్‌పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. ద్రవ్యోల్బణం విషయానికి వస్తే నేను ప్రజలతోనే ఉంటాను. అవి మరింత తగ్గాల్సి ఉంది. కానీ ఈ అంశంపై విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు మాత్రం లేదు. వాళ్లు గత యుపిఎ ప్రభుత్వాన్ని గుర్తుచేసుకోవాలి అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నప్పటికీ, ఎన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేందుకు తను నిరాకరించారు.

# విజయపుర నియోజకవర్గంలో దొంగ ఓటర్లు

## బిజెపి అభ్యర్థి కోసమేనని చెపుతున్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం జరుగుతున్న పోలింగ్‌లో బోగస్ ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకున్నారు. వీరంతా చిచోలినుంచి విజయపురాకు వచ్చి దొంగ ఓట్లు వేసేందుకుప్రయత్నించారని వారు ఆరోపించారు. విజయపుర బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ యత్నాల్ మద్దతుదారులు వీరందరినీ తీసుకొచ్చారని ఆరోపించారు. అనేకమంది తాము విజయపురకు చించోలినుంచి బస్సుల్లో వచ్చామని, ఓట్లువేసేందుకే వచ్చినట్లు చెప్పారు. ఈ విడియో క్లిప్‌లన్నింటినీ సోషల్‌మీడియాలో వైరల్‌చేసారు. ముందురోజు రాత్రే మమ్మల్ని విజయపుర నగరానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాత్రి మొత్తం తాము ఇక్కడే ఉన్నామమని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీరందరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించి వెంటనేకేసులునమోదుచేయాలని డిమాండ్‌చేసారు. ఎన్నికల సంఘానికిసైతం వారు ఫిర్యాదులుచేసి అభ్యర్థిపైనా పార్టీ నేతలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. కర్ణాటకలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు వేటికవే పోటాపోటీగా ప్రచారంచేసాయి. ఉదయం ఏడుగంటలనుంచి పోలింగ్‌ప్రారంభం అయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్‌ప్రశాంతంగానే సాగుతోందన్నారు.



# ప్రపంచదేశాల్లో 68.80 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.72 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 10:** ప్రపంచదేశాల్లో కరోనా పెరుగుతున్న కేసులు ఇప్పటికీ వెలుగులోకి వస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లోనే ఈ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. ఒమిక్రాన్, ఇతర ఉపవేరియంట్లు హల్‌చల్‌చేస్తుండటంతో ఆయా దేశాల్లోని పౌరులు మరింతగా గాభరా చెందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.72 లక్షలమందిచనిపోయారు. మరో 39,051 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6325 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.58 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.60కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,658 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,919 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్

## రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్, మే 10:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ రచయిత్రిని ఆయన లైంగికంగా వేధించాడని న్యూయార్క్ జ్యూరీ తేల్చింది. ఆమెకు పరిహారంగా 5 మిలియన్ డాలర్లు అంటే రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరో సారి పోటీ చేయాలనుకుంటన్న ట్రంప్‌కు పెద్ద షాక్ తగిలినట్లయింది. 1996లో మాన్‌హటన్ అవెన్యూలోని అగ్జరీ బర్జ్‌డార్ఫ్ గుడ్ మ్యాన్ స్టోర్‌లో ట్రంప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రముఖ రచయిత్రి ఇ.జీన్ కరెల్ ఆరోపించారు. ఆపై తనను లైంగికంగా వేధించాడని తెలిపారు. 2019లో ఓ సారి తన గురించి అసభ్యంగా మాట్లాడి ప్రతిష్టకు భంగం కలిగించారని పరువునష్టం పటిషన్ దాఖలు చేశారు. ట్రంప్‌పై భయంతోనే తాను 20 యేళ్లకుపైగా ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోయానన్నారు.

# ఝార్ఖండ్‌లో తెగబడిన దుండగులు

## మైనింగ్ కంపెనీకి చెందిన తెలంగాణ అధికారి మృతి

**రాంచీ, మే 10:** ఝార్ఖండ్‌లో ఓ అటవీ ప్రాంతంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన మైనింగ్ అధికారి వీరగంధం శరత్‌బాబు (60) మృతి చెందారు. ఎపి బిజెపి నేత, మాజీ ఎంపి సిఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ నిర్వహిస్తున్న బొగ్గు గనిలో శరత్‌బాబు పనిచేస్తున్నారు. నిజానికి ఆయన ప్రతిరోజు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ప్రయాణిస్తారు. సాధారణ వాహనంలో కార్యాలయానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెంబడించిన దుండగులు హజారీబాగ్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపారు. శరత్‌బాబు, ఆయన అంగరక్షకుడు రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా శరత్‌బాబు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# నందమూరి బాలకృష్ణ మూవీలో అర్జున్ రాంపాల్....



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మాస్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఎన్‌బికె 108లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించనున్నారు. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టును షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఇపుడు ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను తెరపైకి తీసుకొచ్చారు. అనౌన్స్ మెంట్ వీడియోలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ లెజెండ్ చిత్రంలోని ప్లూటు జింక ముందు ఊదు..సింహా ం ముందు కాదు. అనే పాపులర్ డైలాగ్ చెప్పారు.. ఇందులో అర్జున్ రాంపాల్ అనిల్‌రావిపూడి మధ్య సంభాషణ కూడ ఉంది.. అర్జున్ రాంపాల్ ఈసినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు.. హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లోసినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యా రు. బాలకృష్ణ, అర్జున్ రాంపాల్ లను కలిసి తెరపై చూడటం ఆసక్తికరంగా ఉండబోతోంది.. ఉగాది సందర్భంగా బాలకృష్ణ నురెండు డిఫరెంట్ లుక్‌లో ప్రజెంట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎన్‌బికె 108కి థమన్ సంగీతం అందిస్తున్నారు. విజయదశమి కానుకగా థియేట్రికల్ విడుదల కానుంది.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ'

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రంయూనివర్సిటీ.. ఈచిత్రంసెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 26న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్రాన్ని ప్రదర్శించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణగారు, శ్రీనివాస్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీఛైర్మన్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ . ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, తెలుగు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వారణాసి, తెలుగు ఫిలింజర్నలిస్టు అసోసియేషన జనరల్ సెక్రటరీ వైజె రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖ పత్రికా సంపాదకుడు శ్రీనివాస్ మాట్లాడుతూచరిత్రలో జరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నవి చాలా గుర్తుకువస్తాయని, విద్య, వైద్య రంగంలో ఉన్న సమస్యలను కళ్లకు కట్టినట్టు సినిమాగా తీశారన్నారు. మన వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయని, కానీ మనం వ్యతిరేకించలేకపోతున్నామని అన్నారు. నారాయణమూర్తిలాంటి వారు మాత్రమే ఇలాంటి సినిమాలు తీయగలరని అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధించాలని అన్నారు.. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, పేపర్ లీకేజ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు యావత్‌భారతదేశంలో చాలా దారుణంగా జరుగుతున్నాయని అన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోకూడజరిగాయని అన్నారు. మరి నిరుద్యోగులు ఏమైపోవాలన్నారు. విద్య, వైద్యం రెండు జాతీయం చేయాలని అనిచెప్పేది నా యూనివర్సిటీ సినిమా అన్నారు. లీకేజీల సమస్యలను జాతీయ సమస్యగా పరిగణించాలని రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తిచేస్తున్నామని అన్నారు. ఈనెల26న ఈచిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.



# తేజ దర్శకత్వంలో 'అహింస'

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై చాలా క్యూరి యాసిటీని పెంచాయి.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో అభిరామ్‌లుక్ ఆకట్టుకుంది.. ఈచిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు..



# 'అంతం కాదిది ఆరంభం'


క్రసెంట్ సినిమాస్ ,కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా కొత్త దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్ ,సిరాజ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.తాజాగా ఈచిత్రం మోషన్‌పోస్టర్‌ను దర్శకుడు దశరధ్‌ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. తమిళనాడులోని పొల్లాచ్చిలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా ఈసినిమా తెరకెక్కిందన్నారు.. అమ్మాయిలను ట్రాప్ చేసి, వాళ్ల నగ్న వీడియోలను వాట్సాప్ గ్రూపుల్లో షేర్‌చేసిన వ్యక్తిని బాధిత అమ్మాయిలు ఎలా పట్టుకున్నారు అనేది ఈచిత్రం కథ అన్నారు. ఇపుడు సమాజంలో జరుగుతునన కరెంట్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని తీశారని అన్నారు. సిరాజ్‌తో చాలా కాలం మంచి పరిచయం ఉందని,టైటిల్ బాగుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. నిర్మాతసిరాజ్ మాట్లాడుతూ, సూపర్‌స్టార్‌కృష్ణగారి మీద అభిమానంతో మా సినిమాకు ఈ టైటిల్ పెట్టామన్నారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీశామన్నారు.. మహిళపై అత్యాచారాలకి పాల్పడే వారికి ఈ చిత్రం ఓ మెసేజ్ ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నవాస్తవ సంఘటనల ఆధారంగా హీరో కం దర్శకుడు ఇషాన్ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తామ న్నారు. సంగీత దర్శకుడు వినోద్‌యాజమాన్య, లిరిక్ రైటర్ రాంబాబు, గోసాల, హీరోయిన్లు శక్తి మహేంద్రా, నిష్మా, షేర్‌స్టూడియో అధినేత దేవీప్రసాద్, గీతాసింగ్, ఖాదర్ గౌరీ, వైష్ణవి నాగమధు తదితరులు పాల్గొన్నారు.



# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' విశేషాలు



నేషనల్ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్‌భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'.. 1930-40 నేపథ్యంలోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. .ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ బ్యానర్‌పై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సందీప్‌కిషన్, ప్రియాంక అరుళ్ మోహన్, నివేదితా సతీష్ తదితరులు నటిస్తునానరు.. భారీ తారాగణం అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్న ఈచిత్రం ఇప్పటికే స్టన్నింగ్ మేకింగ్ విజువల్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది.. తాజాగా మేకర్స్ అప్‌డేట్‌తో వచ్చారు. ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ టైంను ప్రకటించారు.. ఫస్ట్‌లుక్ జూన్‌లో, టీజర్‌ను జూలైలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా విడుదలచేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్‌లోచేతిలో పెద్దగన్ పట్టుకుని యుద్ధభూమిలో నడుస్తూ వెళ్లటం టెర్రిఫిక్‌గా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.




# సుధీర్‌బాబు 'హరోం హర'

సుధీర్ బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి(శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిస్తున్నారు. కాగా సుధీర్‌బాబు పుట్టినరోజు జరుపుకోనున్నారు. అడ్వాన్స్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఫస్ట్ ట్రిగ్గర్ వీడియోను విడుదల చేశారు.. రేడియోలో వాతావరణం రిపోర్ట్‌తోవీడియో



ప్రారంభమవుతుంది.. కొంతమంది వ్యక్తులుతమ చేతుల్లో ఆయుధాలతో వస్తారు.. అతని ముఖరం కన్పించనప్పటికీ సుధీర్‌బాబు కుర్చీల కూర్చొని చేతిలోతుపాకీ పట్టుకుని కన్పిస్తారు. చివరగా అతని తుపాకీ నుంచి ఫస్ట్ ట్రిగ్గర్ విడుదల అవుతుంది. ఇందులోసుధీర్‌బాబు కుప్పం యాసలో అదరగొట్టారు.. మాండలికం, అతని వాయిస్ బేస్ పాత్రకు ఇంటెన్స్ తెస్తుంది.. సుధీర్‌బాబు సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఫస్ట్ ట్రిగ్గర్ యాక్షన్‌తో నిండిఉంది.. సినిమాపై ఆసక్తినిమరింత పెంచింది. హరోం హర.. కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది.. గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న క్రిస్మస్ సెలవుల సందర్భంగా హరోం హర ను విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ పాన్‌ఇండియా విడుదల కానుంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ...కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత శ్రీనివాస చిట్టూరి మీడియాతో మాట్లాడారు.**

**అందరూ మన దర్శకుల వైపు చూస్తుంటే మీరు బ్యాక్‌టు బ్యాక్ ఇద్దరుతమిళ దర్శకులను ఇక్కడకు తీసుకొచ్చారు?**

మన దర్శకులు కూడ బాగా బిజీగా ఉన్నారు కదా.. అందరికీ రెండు మూడు సినిమాలు ఉన్నాయి.. గ్యాంబ్లర్ సినిమా నుంచి వెంకట్ ప్రభుతో సినిమాచేయాలని ఆనుకున్నారు.. తన స్క్రీన్‌ప్లే ఆలోచించే విధానం నాకు చాలా ఇష్టం.. ఎంత పెద్ద సీరియస్ ఇష్యూని కూడ మంచి స్క్రీన్‌ప్లేలోఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్పగలరు.



# నాగార్జునగారికి 'శివ' ఎలాగో.. చైతుకు 'కస్టడీ' అలా..

**ఒక నిర్మాతగా ఇందులో మీకు ఆకర్షించిన అంశాలు ఏంటి?**

కథ, మంచి స్క్రీన్‌ప్లే ,తెలుగు ప్రేక్షకులకు నచ్చే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో సీరియస్‌కథ ఉంటుంది.. సీరియస్‌లో కూడ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. ఈ రెండింటినీ దర్శకుడు మిక్స్ చేసిన విధానం నాకు బాగా నచ్చింది.. తెలుగు ఎమోషన్స్‌తోఒక హాలీవుడ్ సినిమాచూసిన అనుభూతి కలుగుతుంది.

**తెలుగులోఎక్కువగా కమర్షియల్‌ని ఇష్టపడతారు. తమిళ్‌లో 'రా' సెన్సిబిలిటీ వేరుగా ఉంటుంది.. ఈ రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేశారు?**

మీరు చెబుతున్న రా, సెన్సిబుల్, కమర్షియల్ అన్నీ ఇందులో ఉంటాయి.

**రెండు భాషల్లో వేర్వేరు నటులు కన్పిస్తారా?**

తెలుగులో వెన్నెల కిశోర్‌గారు ఉన్నారు.. ఆ పాత్రని తమిళ్‌లోప్రేమ్‌జీ చేశారు. ఆ ఒక్కపాత్రలోమార్పు ఉంటుంది. మిగిలినవి యాజిటీజ్.

**కస్టడీ కథలోపోలీసు వ్యవస్థ గురించి ఉంటుందా?**

ఇది నిజాయితీ గల ఒక కానిస్టేబుల్ కథ. రూరల్ పోలీసుస్టేషన్‌లోని ఒక కానిస్టేబుల్ కథ. యాక్షన్‌తోపాటు ఫ్యామిలీఎమోషన్స్ ఉంటాయి

**ఇద్దరు మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టటానికి గల కారణం?**

ఇది 90లో జరిగే కథ.. ఇలాంటి సినిమాకు నేపథ్య సంగీతం ఇళయరాజాగారు ఉంటే బావుంటుందని ఆయన్ని తీసుకోవటం జరిగింది.. కథ వినగానే ఇళయరాజాగారు, యువన్‌మేం చేస్తామని ముందుకు రావటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీ సినిమాలకు ఇంగ్లీషు పేర్లు పెట్టటానికి గల కారణం?**

ప్రత్యేకంగా అలా ఏమీ లేదండి. .కథకు తగ్గట్టుగా కుదిరాయి.. ఈసారి మాత్రం చక్కని తెలుగు టైటిల్‌తోవస్తున్నాం.

**కస్టడీ ఎన్ని థియేటర్లలో విడుదల కానుది?**

తెలుగులో నాగచైతన్య గారి కెరీర్‌లోనే హయ్యస్ట్ థియేటర్లలోరిలీజ్ అవుతుంది. తమిళనాడులో 200 థియేటర స్లకు పైగా విడుదల కాబోతోంది.

**అవుట్ పుట్ చూశాక ఏ స్థాయి సినిమా అవుతుందని భావిస్తున్నారు?**

చైతన్యగారి కెరీర్‌లోనే హయ్యస్ట్ ఫిల్మ్అవుతుంది.. నాగార్జునగారి కెరీర్‌లో 'శివ' ఎలా గుర్తుండిపోయిందో నాగచైతన్య కెరీర్‌లోకస్టడీ అలా గుర్తుండిపోతుంది.. శివ సినిమానే కాదు అందులో పాత్రలుఎలా గుర్తుండిపోతాయో కస్టడీలోని అరవింద్‌స్వామి, శరత్‌కుమార్, ప్రియమణి పాత్రలు గుర్తుండిపోతాయి.. ప్రతి పాత్ర యూనిక్‌గా ఉంటుంది.

**కస్టడీ 2 ఉంటుందా?**

కచ్చితంగా ఉంటుంది.. సక్సెస్ అవుతుందనే నమ్మకంతో చెబుతున్నాను.

**రామ్-బోయపాటి సినిమా గురించి చెప్పండి?**

షూటింగ్ కంటిన్యూగా జరుగుతోంది.. రామ్‌గారి బర్త్‌డేకి టీజర్‌ను విడుదల చేస్తాం.

**నాగార్జున సినిమా సంగతులు?**

జూన్ నుంచి షూటింగ్ ఉంటుంది.. పూర్తివివరాలు త్వరలో చెబుతాం.. అలాగే నాగచైతన్యతో మరోసినిమా చేయాలి

# 'భువన విజయమ్' యూనిక్ కంటెంట్

సునీల్ శ్రీనివాస్‌రెడ్డి,వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్ విఎస్నే నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి... మే 12న ఈచిత్రం విడుదల కాబో



తోంది.. ఈనేపథ్యంలోచిత్ర యూనిట్‌ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు యలమంద చరణ్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రయాణంలో నాతోనడిచిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. రాయలవారు భువన విజయ చక్రవర్తి మా చిత్రానికి మాత్రం మా నిర్మాతే అసలైన చక్రవర్తి అన్నారు. ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. నా మొదటి చిత్రానికే గొప్ప నటీనటులతో కలిసి పనిచేసే అదృష్టం నాకు దక్కిందన్నారు. ఈవిషయంలోమా నిర్మాతకు కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం కోసం అద్భుతమైన సెట్ వేయటం జరిగిందన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషి గుర్తింపు కోరుకుంటాడని,ఆ గుర్తింపు గెలుపుతోనే వస్తుందన్నారు. ప్రతి మనిషి గెలుపు కోసమే పరిగెడతాడని, అయితే భువన విజయమ్ ఓడి గెలిచినవాడి కథఅన్నారు. గెలిచిన వాళ్లు ఓడిపోయిన వాళ్లని గెలిపించిన కథ అన్నారు. అదే ఈ భువన విజయమ్ అన్నారు.. ఇందులో కామెడీ, ఫాంటసీ, థ్రిల్స్ అన్నీ ఉంటాయన్నారు. అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలోధనరాజ్, పృథ్వీ, తదితరులుమాట్లాడారు.

# పంజా వైష్ణవ్‌తేజ్ మూవీలో అపర్ణాదాస్



స్టన్ ప్రకాశన్, మనోహరం, బీస్ట్‌వంటి సినిమాలతో మలయాళ, తమిళ సినీ పరిశ్రమల్లో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి అపర్ణా దాస్ పివిటి 04 చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోది.. ఎంతో ప్రతిభ గల ఈ నటిని తెలుగుప్రేక్షకులకు పరిచయం చేస్తుండ టం పట్ల యూనిట్‌ఉత్సా హంగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణ లో ఎస్. నాగవంశీ, ఎస్ సాయిసౌజనయ ఈచిత్రాన్ని నిర్మిస్తు పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల ,జోజుజార్జ్ ప్రధాన పాత్రలు పోషి స్తు న్నారు. ఈచిత్రంతో శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడి గా పరిచ యం అవుతున్నారు. పంజా వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లోనాలుగో చిత్రం గా రూపొందుతున్న పివిటి04లో అపర్ణా దాస్ వజ్రా కాళేశ్వరి దేవి పాత్రను పోషిస్తున్నారు.. సినిమాకు ఎంతో కీలక మైన పాత్రలో నటిస్తున్న అపర్ణ తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో పాత్రకు న్యాయం చేస్తుందని యూనిట్ విశ్వసిస్తోంది.. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా యూనిట్ పక్కా ప్రణాళికతో ఈచిత్రాన్ని రూపొందిస్తోంది.. అపర్ణ ఇటీవల తమిళంలో నటించిన దాదా ప్రేక్షకు లను మెప్పించ టంతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. త్వరలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది..

## బేతాళపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం

మందస, మే 10 ప్రభాతవార్త




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బేతాళపురం పంచాయతీ సర్పంచ్ మామిడి సింహాద్రి ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రికి గ్రామపెద్దలు, మహిళలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శ్రీఅభయాంజనేయస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బేతాళపురంలో నిర్మించిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కీ.శే. జుత్తు జగన్నాయకులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి సాంకేతిక కారణాలు వల్ల ఏదైనా సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి తక్షణమే అధికారుల సమక్షంలో పరిష్కారం కల్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రతికుటుంబానికి వచ్చే సంక్షేమ పథకాలు వివరాలు ప్రతి గడపకు వచ్చి వివరించి ప్రతిఅక్క చెల్లెమ్మను పలకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ని పరిశీలించి అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరితో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, పిఎసిఎస్ చైర్మన్ సొర్ర ఢిల్లేశ్వరరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిన లక్ష్మీనారాయణ, పంచాయతీ పార్టీ అధ్యక్షులు గుంటూ లింగరాజు, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు బల్ల లీలాకుమారి, మండల సచివాలయం కన్వీనర్ చింతాడ గణపతి, ఎంపీటీసీ వాసు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, సచివాలయం కన్వీనర్లు జుత్తు పాపారావు, అడతాల మనోజ్, అడతాల సింహాచలం, జుత్తు నారాయణ, తాడల దామోదర్, ఎస్.దూరవాసులు, జగ్గారావు, సింహాద్రి, కూర్మారావు, పితాంబరరావు, భగీరధి, మోహనరావు, మాధవరావు, కృష్ణారావు, చంద్రయ్య, గుంటుకపిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసహాయం చేసిన తాతారావు

మందస, మే 10 ప్రభాతవార్త



మందస మండలంలో బిడిమి పంచాయతీ రాంపురం గ్రామ నివాసి తామాడ వాసుదేవరావు గతనెలలో దక్షిణాఫ్రికాలో మరణించారు. విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజిక విద్యావేత్త, పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు జుత్తు తాతారావు మరియు జేటీఆర్ యువసేన సభ్యులు రాంపురం గ్రామానికి చేరుకుని వాసుదేవరావు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. గ్రామ పెద్దలు మరియు యువకులతో కలిసి వాసుదేవరావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తాతారావు మరియు సభ్యులు తెలియజేశారు. వాసుదేవరావు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. తాతారావుతో పాటు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఎవరు ఆపదలో ఉన్నా తాతారావు ఆదుకుంటున్నారని మత్స్యకార నాయకులు మరియు జేటీఆర్ యువసేన సభ్యులు తెలిపారు.

## దమ్ముంటే బహిరంగ చర్చకు తేదీలు ప్రకటించండి...చర్చకు మేము రెడీ!

### -వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆమదాలవలస, మే 10 ప్రభాతవార్త




మంగళవారం విలేకర్ల సమావేశంలో టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్, నేను ఆరోపించిన అక్రమాలు, అవినీతిపై బహిరంగ చర్చకు వస్తానని పత్రికల్లో తెలిపారని, దమ్ముంటే కూన రవికుమార్ బహిరంగ చర్చకు వచ్చే తేదీలు ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ సవాల్ చేశారు. ఈ మేరకు జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూన రవికుమార్ భూకబ్జాలు, అక్రమ మైనింగ్ గురించి కొన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని, కూన రవికుమార్‌కు దమ్ముంటే వీటిపై బహిరంగ చర్చకు వచ్చి తన సచ్ఛీలతను నిరూపించుకోవాలని, అలానే న్యాయనిర్ణేతలుగా కొందరు ప్రజాసంఘాల నేతలను, జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాదులను పిలిచి వారి ముందు బహిరంగ చర్చ జరుపుదామని, చర్చ అనంతరం వారు కూన రవికుమార్ సచ్ఛీలుడని ప్రకటిస్తే ఇంకా ఈ జీవితంలో కూన రవికుమార్ గురించి మాట్లాడనని చింతాడ రవికుమార్ సవాల్ చేశారు. ఈ మేరకు చర్చకు రాగల తేదీలను కూన రవికుమార్ పత్రికాముఖంగా ప్రకటించాలని చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు.

## కంచిలిలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయండి

ఇచ్ఛాపురం, మే 10 ప్రభాతవార్త



కంచిలిలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయాలని ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి వినోద్‌కుమార్‌ను సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో అత్యధిక మంది 10వ తరగతిలో చదువును కొనసాగించలేక విదేశాలకు వలస వెళ్తున్నారని, సరైన నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు ఆర్థిక శాఖామంత్రి బుగ్గాన రాజేంద్రనాథ్‌రెడ్డి భవన నిర్మాణానికి అంగీకారం తెలిపారని, వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు.

## బెల్లుపడ వరదగట్టును నిర్మించండి

ఇచ్ఛాపురం, మే 10 ప్రభాతవార్త



బెల్లుపడ వరదగట్టును నిర్మించాలని బిజెపి నాయకులు కోరారు. తిత్లీ తుపాన్ సమయంలో గట్టు కొట్టుకుపోవడం వల్ల వేలాది ఎకరాల్లో పంట నష్టం జరుగుతుందని అన్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడంతో కొళాయిల ద్వారా నీటిసరఫరా జరగడం లేదని అన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ తెరిచేదెప్పుడు?

### బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు

ఆమదాలవలస, మే 10 ప్రభాతవార్త



వేలాది మందిరైతులు జీవనోపాధిగా ఉన్న షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి ఎన్నికల సమయంలో తెరిపిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఈ విషయాన్ని విస్మరించడం సరైనది కాదు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం కళ్లు తెరిచి షుగర్ ఫ్యాక్టరీని తెరిచి రైతులకు న్యాయం చేయాలని బిజెపి రైతులు కోసం పోరాటం చేస్తుందని సూరపునాయుడు పేర్కొన్నారు. మున్సిపల్ అధ్యక్షుడు పైడి ఏకాంబేశ్వరరావు, మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు, రాము, ఇతర కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

సంతబొమ్మాళి, మే 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలపరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాలు బుధవారం కూడా వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించారు. నౌపడ గ్రంథాలయంలో పంచాయతీ కార్యదర్శి నీలాపు శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ వి.వెంకటనారాయణలు పాల్గొని మాట్లాడుతూ పుస్తకాలను ప్రతి విద్యార్థి చదివి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయ ఉద్యమకారులు వ్యవస్థాపకులు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్. రంగనాధన్ త్యాగాల ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వి.ఉమాపతి, బి.ఆనంద్, గ్రంథాలయాధికారిణి బి.రూపావతి తదితరులు పాల్గొన్నారు. అలాగే సంతబొమ్మాళి గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథలు చదివించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం కామరాజు, గ్రంథాలయాధికారి రామకృష్ణ, ఉపాధ్యాయులు రమణ, జానకిరామ్, ప్రసాద్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో నేనూ ఉన్నా

### -ఎపి మారిటైం బోర్డు చైర్మన్

ఇచ్ఛాపురం, మే 9 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో తాను కూడా పోటీలో ఉన్నానని ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. తొలుత పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రోటరీహాలు వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడచిన 40ఏళ్లలో 35ఏళ్లు తెలుగుదేశంపార్టీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి చెందక వెనుకబడిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మిషన్ వైనాట్ 175 ప్రకారం ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. గత నాలుగేళ్లగా పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షమ ఫలాలు, అభివృద్ధి పథకాలు పార్టీని గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గానికి 700 కోట్ల రూపాయలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకం ద్వారా సంక్షేమం పథకాలు అందాయని అన్నారు. 1981 నుంచి నియోజకవర్గంతో తనకు పరిచయాలు ఉన్నాయని అన్నారు. వ్యాపారరీత్యా ఈ ప్రాంత పరిస్థితిపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరుతామని అన్నారు. తాను కూడా ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నానని అన్నారు. మారిటైంబోర్డు చైర్మన్‌గా నియోజకవర్గ తీర ప్రాంతంలో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తామని, బారువ బీచ్‌ను, తీరప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

## కుమార్తె వివాహానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

కవిటి, మే10 ప్రభాతవార్త:



తన తోటి పూర్వ విద్యార్థి, స్నేహితుడు కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థులు చేదోడు వాదోడుగా నిలిచిన సంఘటన చోటుచేసుకుంది. మండలం దుగానపుట్టుగ గ్రామానికి చెందిన తట్ట మోహనరావు కుమార్తె వివాహం నేడు జరుగుతుంది. సమాచారం తెలుసుకున్న తోటి పూర్వ విద్యార్థులు మోహనరావు ఆర్థిక పరిస్థితిని గమనించి వివాహ ఖర్చుల నిమిత్తమై 50వేల రూపాయిలను స్థానిక సర్పంచ్ దుగాన భద్రాచలం చేతుల మీదుగా అందించి తమ స్నేహ బందాన్ని చాటారు. ఈ సందర్భముగా తోటి పూర్వ విద్యార్థులంతా బుధవారంనాడు దుగానపుట్టుగ గ్రామానికి వెళ్లి ఆర్థిక సహకారాన్ని సర్పంచ్ దుగాన భద్రాచలం, గ్రామపెద్దలు సమక్షంలో అందించి తమ ఉదారతను చాటారు.

## కవిటికి పేరు ప్రఖ్యాతులు తేవాలి

### ఎంఇఒ ధనుంజయ మజ్జి

కవిటి, మే10 ప్రభాతవార్త:



కవిటిగ్రామానికి మరింత పేరు ప్రఖ్యాతులు తేవాలంటూ కవిటి ఎంఇఒ ధనుంజయ మజ్జి పిలుపునిచ్చారు. ఈమేరకు ఇటీవల కాలంలో పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థిని విద్యార్థుల ఇళ్ళకు వెల్లి ప్రత్యేకంగా అభినందనల కార్యక్రమము చేపట్టారు. బుధవారంనాడు పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన గుడియా హేమలత ఇంటికి వెల్లి తల్లిదండ్రులును అభినందించి అనంతరం హేమలతకు మిఠాయి తినిపించి భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించి కవిటికి పాఠశాలకు ఉపాధ్యాయులకు పేరుప్రఖ్యాతులు తేవాలని ఆశ్వీరదించారు. అలానే ద్వితీయ స్థానం సంపాదించిన 554మార్కులు సాధించిన పిల్లి భార్గవికి, అలానే 537మార్కులు సాధించిన వజ్జ స్వప్నకు, 521మార్కులు సాధించిన దడ్డ దినేష్‌కు వారి తల్లిదండ్రులను అభినందిస్తూ కవిటికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. ఈ కార్యక్రమములో హెచ్‌ఎం బెందాళం మల్లేశ్వరరావులతోపాటు కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, కమిటీ చైర్మన్ ఎం క్రిష్ణారావులు అభినందనలు తెలిపారు.

## మెరుగైన సిస్టమ్ పనితీరుకు వెస్ట్రసన్ డిజిటల్ డబ్ల్యూటీ గ్రీన్ ఎస్ఎన్ 350

సరుబుజ్జిలి, మే 10 ప్రభాతవార్త:

మెరుగైన పనితీరు కోసం ప్రస్తుత అవసరాలకు సరిపోయేలా మీ పాత సిస్టమ్‌ను అప్‌గ్రేడ్ చేయాలని చూస్తున్నట్లయితే వెస్ట్రన్ డిజిటల్ డబ్ల్యూటీ గ్రీన్ టిఎం ఎస్ఎన్ 350 ఎన్వీఎంఈ ఎస్ఎస్టీ ఎంతో ఉపయుక్తమైంది. క్లాస్‌లో ఉన్నా, షాపింగ్ చేస్తున్నా, చాటింగ్ చేస్తున్నా లేదా సర్ఫింగ్ చేస్తున్నా ఈ డ్రైవ్ నాలుగురేట్లు వేగంగా పని చేస్తుంది. స్లిమ్ ఎం.2 2280 ఫారమ్ ఫ్యాక్టర్ ఎన్విఎంఈ స్లాట్ ఉన్న ఏ కంప్యూటర్‌కైనా అప్‌గ్రేడ్ చేయడానికి ఈజీగా ఉంటుంది. ఇది 240 జీబీ, 480 జీబి, 960 జీబీ, 1టీబీ, 2టీబీల్లో లభ్యమవుతుంది. అన్నింటికి మూడేళ్ల వారంటీ కలదు. 240 జీబీ రూ.1839 నుంచి ప్రారంభమవుతుంది. 2టీబీ రూ.12,069 వరకు ఉంటుంది. ఇది అల్ట్రా తక్కువ పవర్ డ్రాను అందిస్తుంది. కాబట్టి మీ ల్యాప్‌టాప్ ఎక్కువసేపు నడుస్తుంది.

## పలువురిని పరామర్శించిన గౌతు శివాజీ

మందస, మే 10 ప్రభాతవార్త



మండలంలోని పలాస నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ దున్నూరులో లబ్బ షన్ముఖరావును పెద్ద కేశపురంలో మడియా శ్రీరాములను అనారోగ్యంగా ఉండడంతో వారిని పరామర్శించారు. బాలిగాం, విజీపురం గ్రామాల్లో చనిపోయిన మహంతి రాజారావు, దుప్పల భోగేశ్వరరావు కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఆయనతో పాటు మండల నాయకులు భావన దుర్యోధన, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య, ముడుముంచి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## జూనియర్ మిస్ ఇండియా బెస్ట్ పర్సనాలిటీగా అవార్డు అందుకున్న మల్లా నైనిషా

పలాస, మే 10 ప్రభాతవార్త



ముంబైలోని నెస్కో సెంటర్‌లో ఈ నెల 22, 23 తేదీల్లో జరిగిన జూనియర్ మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని జూనియర్ మిస్ ఇండియా బెస్ట్ పర్సనాలిటీగా అవార్డు గెలుచుకున్న పలాసకుచెందిన శరత్‌బాబు, సంతోషి, రూపాదేవిల మొదటి సంతానమే నైనిషా. ఒక ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నైనిషా చదువుతూనే ఇతర క్రీడా నృత్య విభాగాలకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పెడుతుండేది. ఆ ఫోటోలే ఆమెను జూనియర్ మిస్ ఇండియా వరకు తీసుకెళ్లడం నిజం గొప్ప విషయం. అవార్డు గెలుచుకున్న తర్వాత పలాస వచ్చిన నైనిషాకు ప్రగతిభవన్‌లో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మరియు సతీమణి శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవార్డులు సొంతం చేసుకుని మన ప్రాంతం పేరును మరింత పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు.

## ఇచ్ఛాపురం, సోంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లను అభివృద్ధి చేయండి

ఇచ్ఛాపురం, మే10 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం మరియు సోంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లను ఆధునీకరించి వసతి కల్పించి అభివృద్ధి చేయాలని సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎపిఎస్ ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావును విజయవాడలో కలిసి వినతిపత్రం అందజేశారు. కంచిలి బస్టాండ్ మీదుగా ఆర్టీసీ బస్సులు వెళ్లాలని, కవిటి బస్టాండ్ వద్ద మౌళిక వసతులు కల్పించాలని చెప్పారు. ఇచ్ఛాపురం, సోంపేట కాంప్లెక్స్‌లను ఆధునీకరించి కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

శ్రీకాకుళం వార్త 25

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, మే 10 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ఎంత మేర లబ్ధి చేకూరింది అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. ఏ సమస్య ఉన్నా నేరుగా నాదృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వంలో అమలవుతున్న పలు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు బాదాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ మండల కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు, అప్పలస్వామి, అక్కురాడ సురేష్, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్‌రాజుభాయ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్ష అకడమిక్ మానటరింగ్ అధికారి

మెళియాపుట్టి, మే 10 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో గల మండల జెవికెస్టాప్ పాయింట్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను సమగ్ర శిక్ష అకడమిక్ మానటరింగ్ అధికారి సిహెచ్.సుధాకరరావు, ఎపిఓ కె.నలినీకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో గల ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్‌పిలు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లతో సమావేశం నిర్వహించారు. సమగ్ర శిక్ష అధికారులు మాట్లాడుతూ జెవికె కిట్లు అన్ని మండలాలకు సరఫరా అవుతున్నాయని, ఎప్పుడు వచ్చినా రిసీవ్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే కిట్లు వచ్చేటప్పుడు క్వాలిటీ బృందం సభ్యులు అయిన ఎపిఎం మరియు మండల ఇంజనీర్ వారు పరిశీలించిన తర్వాత మాత్రమే మండల విద్యాశాఖ అధికారి బయోమెట్రిక్ ఆథెంటికేషన్ పూర్తి చేయాలని తెలిపారు. నాణ్యత పరిశీలన కోసం జీవీకే శాంపిల్ కిట్‌ను ప్రభుత్వం నిర్దేశించిన స్పెషిఫికేషన్స్ ప్రాప్తికి ఉన్నాయో లేదో పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కిట్లు సరఫరా లేకపోతే క్వాలిటీ బృందం పరీక్షించి వాటిని తిరిగిపంపేయాలని తెలిపారు. బుధవారం ప్రదర్శించిన శాంపిల్ కిట్లును డిస్‌ప్లే బోర్డులో కనిపించే విధంగా ప్రదర్శించాలని సూచించారు. పాఠశాల వారీగా సంబంధిత కిట్‌లను ప్రభుత్వం నేరుగా పాఠశాలలకే అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే సంబంధిత వివరాలను జీవికె యాప్ నందు పొందుపర్చవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.దేవేంద్రరావుతో పాటు ఎపిఎం ఎ.లలిత మండల విద్యాశాఖ సిబ్బంది వై.లింగరాజు, ఎస్.వంశీకృష్ణ, ఎం.రవీంద్ర, సిఆర్‌పిలు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## కామిరెడ్డిపేటలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

ఆమదాలవలస,
మే 10 ప్రభాతవార్త



హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా కామిరెడ్డిపేట గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి ఐదవ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడునని ఆలయ ధర్మకర్త కామిరెడ్డి నర్సింగరావు బుధవారం తెలిపారు. 12వ తేదీ నుంచి 14 వరకు పలు సంస్కృత కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. అలాగే వంజంగి గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అభయ ప్రసన్నాంజనేయస్వామి వారి వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడునని జెడ్పీటిసి బెండి గోవిందరావు తెలిపారు. 14వతేదీ ఆదివారం అన్న ప్రసాద వితరణ భారీ ఎత్తున నిర్వహించబడునని తెలిపారు.



## అవయవదాన విద్యార్థి పేరుతో పదో తరగతి స్కాలర్‌షిప్‌లు

ఇచ్ఛాపురం, మే 10 ప్రభాతవార్త

సోంపేటకు చెందిన కిరణ్ పదో తరగతి పరీక్ష రాస్తూ బ్రెయిన్‌డెడ్ కావడంతో అవయవాలను దానం చేశారు. కిరణ్ పేరున పదో తరగతి మెరిట్ విద్యార్థులకు నియోజకవర్గస్థాయిలో స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు సాడిశ్యాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలతో ఈ నెల 15లోగా 8790638785 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## ఐదేళ్ల చిన్నారికి ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం,
మే 9 ప్రభాతవార్త

ఒడిశా జాగుపురంనకు చెందిన ఐదేళ్ల చిన్నారి దున్న లోహిత్ రక్త సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడు. తేలుకుంచికి చెందిన యువభారత్ సేవా ఫౌండేషన్ పది వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసింది.

11-5Pg10:Layout 1 5/11/23 12:35 AM Page 1





# డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైనప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేడు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోషించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్‌కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహేడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



## అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది. ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థా న్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాదించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఓమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.

# కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హాక్!

## సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లి, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నోజట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం వదిలేలాలేదు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియనన్స గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హక్ మరోపోస్టుపెట్టాడు. రౌండ్‌నబర్‌టీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.



# రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!

**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్‌కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బైలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాప్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్‌లేదు. బెంగలూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ప్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.

ఆట



# ఆస్కార్ విజేతలతో ధోనీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు. డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెల్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను దోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా ధోనీ జెర్సీనెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్‌యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కే తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.

# ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డాలర్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు అందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

# సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచిపెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.




అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది. మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

# గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం

**ముంబై, మే 10:** ప్రముఖ విమాన యాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఆదేశం చింది.




ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

# టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!

**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్ఎఫ్, సియట్ వంటి



ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చిపెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా

**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన




కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

# చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది. టెర్రీ డాలీ నియామకంపై




వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డొప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.